ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
ఆదివారం 28 జూన్ 2026 | సంపుటి: 1 సంచిక: 11 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

సీషెల్స్ పర్యటనలో

## వృద్ధ తాబేలును చూడనున్న మోడీ

**న్యూఢిల్లీ,జూన్27 (సింగిడి):**
హిందూ మహాసముద్ర ద్వీపం సీషెల్స్‌లో వచ్చే వారం ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ పర్యటన వేళ ఆయన అక్కడ నేషనల్ బోటానికల్ గార్డెన్స్‌ను సందర్శించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన అక్కడ ఓ వృక్షాన్ని నాటనున్నారు. భారత్, సీషెల్స్ మధ్య 50 ఏళ్ల దౌత్య బంధానికి ప్రతీకగా ప్రధాని మోదీ ఈ పర్యటన చేపట్టనున్నారు





2



వచ్చే ఏడాది

## భారత్‌కు ట్రంప్

ధృవీకరించిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో

భారత్-యూఎస్ బంధం బలోపేతం అంటూ కితాబు

2

ప్రభుత్వం ఇవ్వదు...

# అడుకోనివ్వదు

## త్రిశంకు స్వర్గంలో ఇంజనీరింగ్ కళాశాలలు

**పాలకులపై గంపెడాశలో విద్యార్థులు... 30కి వాయిదా వేసిన హైకోర్టు... తుది తీర్పుకు లోబడే ఫీజు ఖరారు**

*'అమ్మ పెట్టదు.. అడుక్కోనివ్వదు' అనే సామెత చందాన ప్రస్తుతం తెలంగాణలో ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. అటు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం ఇటు విద్యార్థుల నుండి ఫీజు తీసుకొని ఇవ్వకపోవడం మే ఎందుకు కారణం. తరగతుల సమయం ముంచుకొస్తుండడంతో అడ్మిషన్స్ తీసుకోవాలని కళాశాలలు ఆలోచిస్తుండగా.., విద్యార్థులు మాత్రం ప్రభుత్వంపై, పాలకులపై గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.*



**స్టేట్ బ్యూరో,జూన్ 27(సింగిడి):**
ఈ విద్యా సంవత్సరం ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ మొదలైనా ఫీజుల వివాదం ఇంకా కొలిక్కి రాని పరిస్థితి. ఓ వైపు ప్రభుత్వం..., మరోవైపు యాజమన్యాలు.. మధ్యలో విద్యార్థులు.. అన్న చందంగా మారింది. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల ఫీజులకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ పలు ప్రైవేట్ యాజమాన్యాలు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈమేరకు కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అనంతరం జీవోలోని నాలుగు అంశాలను ఈనెల 30 వరకు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు 23 కళాశాలల ఫీజు పెంపు అంశం తుది తీర్పునకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది.

**ఈనెల 30కి వాయిదా**

ఏళ్లుగా ఫీజు రీయింబర్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోపాటు, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఫీజు వసూలుకు సంబంధించి ప్రభుత్వ జీవోలను సవాలు చేస్తూ పలు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానం తలుపు తట్టాయి. ఈ క్రమంలో జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్. రాహుల్ రెడ్డి వాదనలు వినిపించారు. వీటిపై అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించనున్న దృష్ట్యా కౌంటర్ దాఖలుకు మరికొంత గడువు కావాలని ఆయన కోరారు. ఈ దశలో పిటిషనర్ల తరపు న్యాయవాదులు ....మిగతా 2 లో



ఇందిరమ్మ ఇళ్ల

## స్లాబ్ సైజుపై పరిమితులు

ముందుకు 3 అడుగులు..చుట్టూ ఒక అడుగే

ఇళ్ల స్లాబు 500 నుంచి 750 చదరపు అడుగులు మాత్రమే ఉండాలని జీవో

ఉత్తర్వులు జారీ చేసిన గృహనిర్మాణ శాఖ కార్యదర్శి

2

*తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వ్యయం లబ్ధిదారులకు భారంగా మారకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇళ్ల స్లాబ్ పరిమాణంపై పరిమితులు విధిస్తూ శనివారం నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. పేద లబ్ధిదారులు అనవసరపు ఖర్చులతో అప్పుల పాలు కాకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.*

*–హైదరాబాద్, జూన్ 27 (సింగిడి)*



## ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న తెలంగాణ రైజింగ్

నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు

ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, జూన్ 27 (సింగిడి):**
తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన నియామకాల్లో ష్నైడర్ ఎలక్ట్రిక సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది విద్యార్థులు ఎంపిక య్యారని చెపరెకొచ్చారు. అలాగే ఫాక్సకాన్ సంస్థకు చెందిన ఆపిల్ ఐఫోన్ విభాగంలో 14 మంది మహిళా విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు.

2

ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో


## ఏ ఒప్పందాలు జరిగాయి?



చంద్రబాబు, రేవంత్, డీకే శివకుమార్ భేటీపై హరీష్ స్పందన

తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చారిత్రక ఒప్పందం అని రేవంత్ అంటున్నారని విమర్శ

2



### తిరుపతి మినహా అన్ని విమానాశ్రయాల్లో బార్లు

బార్ లైసెన్స్‌లకు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు

2

**అమరావతి,జూన్ 27 (సింగిడి):**
తిరుపతి మినహా మిగిలిన అన్ని విమానాశ్రయాల్లో బార్‌లు ఏర్పాటు చేయాలని ఎపి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విమానాశ్రయాల్లో బార్ లైసెన్స్‌లు మంజూరు చేయాలని ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక విమానాశ్రయ బార్ లైసెన్స్ కింద గరిష్ఠంగా 3 సర్వీసింగ్ పాయింట్లకు అనుమతించింది. 24 గంటల పాటు బార్‌లు తెరుచుకునేందుకు అవకాశం కల్పించింది.



### ఆదానీ లంచం కేసు

ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

కేసు ఉపసంహరణకు నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం

2

అర్హుల ఓట్లు తొలగించకుండా

## చూసుకోవాలి

సర్ కార్యక్రమాన్ని సీరియస్‌గానే తీసుకోవాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రంగారెడ్డి,జూన్ 27 (సింగిడి):**
కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం,ఎస్ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు.

2



చంద్రబాబూ.. ప్రభుత్వామా లేక

## గూండాల రాజ్యమా

అమరావతిలో వైకాపా నేతలపై దాడులు దారుణం

చంద్రబాబు తీరుపై ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు

**అమరావతి,జూన్ 27 (సింగిడి):**
రాజధాని ప్రాంతంలో వైసీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలపై జరిగిన దాడి ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స' వేదికగా సీఎం చంద్రబాబు నాయుడుపై నిపరేలు చెరిగారు. చంద్రబాబు గారు.. మీరు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా లేక గూండాల రాజ్యం నడుపుతున్నారా'అంటూ ఘాటుగా ప్రశ్నించారు.

2





తమిళ చిత్ర పరిశ్రమలో

## మరో విషాదం

నటుడు, దర్శకుడు భాగ్యరాజ్ హఠాన్మరణం

2

**చెన్నై, జూన్ 27 (సింగిడి):**
తమిళ చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, దర్శకుడు కె.భాగ్యరాజ్ (73) కన్నుమూశారు. గుండెపోటుతో శనివారం ఉదయం చెన్నైలో తుదిశ్వాస విడిచారు. తమిళ, తెలుగు భాషల్లో 75కు పైగా చిత్రాల్లో ఆయన నటించారు. 25 సినిమాలకు దర్శకత్వం వహించారు.

## నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ

**భూములు ఇచ్చిన రైతులు త్యాగం మరువలేనిది**

**తొలివిడతలో నిర్వాసితులకు 300 కోట్ల పరిహారం**

**కృష్ణాజలాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు**

**గత ప్రభుత్వ పూర్తిచేయకుండానే ప్రారంభోత్సవం**

**వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు**

**నిర్వాసిత రైతులతో సిఎం చంద్రబాబు భేటీ**

**మార్కాపురం,జూన్ 27(సింగిడి):**
నాలుగు జిల్లాల తలరాతలు మార్చే ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు వృథా కావని చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించిన అనంతరం నిర్వాసితులు, లబ్దిదారులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శనివారం దోర్నాల మండలం గంటావానిపల్లిలో వెలిగొండ ప్రాజెక్ట నిర్వాసితులు, రైతులతో సీఎం సమావేశమయ్యారు.



2

సంక్షేమంతో పాటు...

## అభివృద్ధి కూడా ముఖ్యమే

కేవలం సంక్షేమంతో అభివృద్ధిని సాధించలేం

రోడ్లు, ఆస్పత్రులు, స్కూళ్లను అభివృద్ధి చేయాలి

కులాల పేరుతో హాస్టళ్ల ఏర్పాటు సరికాదు

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే చేస్తున్నాం

జనసేన నిర్మాణ సారధుల కార్యాచరణ సమావేశంలో పవన్

2

హైదరాబాద్‌లో

## డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ

భారత్‌కు కృతజ్ఞతలు అంటూ ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

2

# ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై పరిమితులు



గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఇకపై ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్‌ను 500 నుంచి 750 చదరపు అడుగుల మధ్యలోనే నిర్మించుకోవాలి. స్లాబ్ ప్రొజెక్షన్ (ఓవర్‌హ్యాంగ్) ముందువైపు మూడు అడుగులు, మిగతా మూడు వైపులా ఒక్క అడుగుకు మించరాదని స్పష్టం చేశారు. కొత్తగా చేపట్టే నిర్మాణాలతో పాటు, ప్రస్తుతం బేస్‌మెంట్ లేదా రూఫ్ లెవల్‌లో ఉన్న ఇళ్లకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. చాలామంది లబ్ధిదారులు అవసరానికి మించి పెద్ద సైజులో స్లాబులు వేస్తుండటంతో నిర్మాణ వ్యయం అమాంతం పెరుగుతోందని గృహ నిర్మాణ సంస్థ గుర్తించింది. గోడల నుంచి ఎనిమిది అడుగుల వరకు కూడా స్లాబులను పొడిగిస్తున్న సందర్భాలు ఉన్నాయని, దీనివల్ల పేద లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోతోందని అధికారులు తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం ఈ పరిమితులు విధించింది. ఎండ, వానల నుంచి రక్షణ కోసం భారీ ఆర్‌సీసీ స్లాబులకు బదులుగా కిటికీలు, తలుపులపై సన్‌షేడ్లు, టైల్ రూఫ్‌లు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇందిరమ్మ పథకం కింద అర్హులైన పేదలకు సొంత ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సాయం దుర్వినియోగం కాకుండా, లబ్ధిదారులకు భారం కలగకుండా గృహ నిర్మాణం పూర్తి కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కొత్త నిబంధనలపై లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రభుత్వం ఆదేశించింది.

## ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న తెలంగాణ రైజింగ్

బ్లూ కాలర్ ఉద్యోగాల రంగంలో తెలంగాణను దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తూ, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షిస్తున్నాయని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్

**వాషింగ్టన్,జూన్27 (సింగిడి):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించారు. ట్రంప్ భారత్ పర్యటన కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షిస్తానని తెలిపారు. భారత్–అమెరికా మధ్య సంబంధాలు అద్భుతమంటూ కొనియాడారు. అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ఖరారు చేయడానికి ఈ ఏడాది ముగిసేలోపే తాను భారత్‌కు వెళ్తానని పేర్కొన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రంప్ మొదటి భారత పర్యటన ఇదే కానుంది. అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అని.. ప్రధాని నరేంద్ర మోదీ– ట్రంప్ మధ్య మంచి అనుబంధం ఉందని మార్కో రుబియో తెలిపారు. దౌత్యపరంగా వారి బంధం చాలా ఉపయోగకరమన్నారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో వాణిజ్య ఒప్పందం గురించి మోదీ–ట్రంప్ చర్చించారని రుబియో వెల్లడించారు. ఇరుదేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఇంధన సరఫరాను పెంచడానికి భారత్–అమెరికా కలిసికట్టుగా పనిచేస్తున్నాయన్నారు. చమురు శుద్ధి చేయగల సామర్థ్యం ఉన్న కొన్ని దేశాలలో భారత్ కూడా ఒకటని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై రుబియో ప్రశంసలు కురిపించారు. తాను ఆయనకు అభిమానినని తెలిపారు. ప్రపంచ వేదికపై భారతదేశ స్థాయిని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మోదీ భారత్‌ను ఒక ప్రపంచ శక్తిగా మార్చారని కొనియాడారు. భారత్–అమెరికా బంధం ప్రస్తుతం ఎంతో బలంగా ఉందని మార్కో రుబియో పేర్కొన్నారు. వైట్ హౌస్‌లో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రుబియో మాట్లాడారు. 'వచ్చే ఏడాది ప్రారంభంలో అధ్యక్షుడు ట్రంప్, భారత్ పర్యటనకు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. అదే మా లక్ష్యం' అని చెప్పారు. అలాగే, అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక బంధాలను మరింత బలోపేతం చేస్తోందని వ్యాఖ్యానించారు. లాగే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని కూడా రుబియో తెలిపారు . ఈ ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల భారత్–అమెరికా ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే క్వాడ్ దేశాల నేతల సమావేశం కూడా త్వరలో నిర్వహించాలని అమెరికా ఎదురుచూస్తోందని చెప్పారు.

## సీషెల్స్ పర్యటనలో వృద్ధ తాబేలును చూడనున్న మోడీ

సీషెల్స్ జాతీయ దినోత్సవ సంబరాల్లో మోదీ గౌరవ అతిథిగా పాల్గొంటారు. ఇక ప్రపంచంలో ప్రాణాలతో ఉన్న అతి వృద్ధ జంతువును కూడా ప్రధాని మోదీ దర్శించుకోనున్నారు. 1832లో పుట్టిన తాబేలును ఆయన వీక్షించనున్నారు. ఆ తాబేలు పేరు జోనాథన్. ఇప్పుడు అది సుమారు 194 ఏళ్లు ఉంటుందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అంచనా వేసింది. సుమారు రెండు శతాబ్దాలకు చేరుకున్న ఆ జంతువు ఎన్నో చరిత్రాత్మక సందర్భాలకు సాక్షీగా నిలిచింది. వయసు మీరినా ఆ తాబేలు మాత్రం ఆరోగ్యకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వెటర్నీ డాక్టర్లు దాని ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు. అయితే వయసు రీత్యా ఆ తాబేలుకు కంటి చూపు మందగించింది. వాసన గుర్తుపట్టే గుణాన్ని కూడా కొంత కోల్పోయినట్లు తెలుస్తోంది.

## తిరుపతి మినహా అన్ని విమానాశ్రయాల్లో బార్లు

అయితే, విమానాశ్రయ కార్యాచరణ అవసరాలకు లోబడి బార్‌లు తెరవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. భద్రతా ఆదేశాలు, శాంతిభద్రతల అవసరాలకు లోబడి పని చేయాల్సి ఉంటుందని తెలిపింది. విమానాశ్రయాల్లో బార్ లైసెన్స్‌ల నిర్వహణపై మంత్రుల బృందం అధ్యయనం చేసింది. ఢిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అవలంబిస్తున్న విధానాలను పరిశీలించింది. మంత్రుల బృందం సూచనలతో లైసెన్స్ రుసుము, పని వేళలు, మద్యం అందించే కేంద్రాల కౌంటర్లపై తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## చంద్రబాబూ.. ప్రభుత్వామా లేక గూండాల రాజ్యమా



రాజధాని ప్రాంత రైతుల ఆహ్వానం మేరకు సీఆర్డీయే పరిరక్షణ కమిటీతో కలిసి వెళ్తున్న వైసీపీ నేతలపై పట్టపగలే దాడులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ధ్వజమెత్తారు. అమరావతి పేరుతో ప్రభుత్వం చేస్తున్న అవినీతి, దోపిడీ, రైతులపై సాగిస్తున్న దౌర్జన్యాలు ఎక్కడ బయటకు వస్తాయోననే భయంతోనే చంద్రబాబు స్వయంగా ఈ దాడులను ఉసిగొల్పారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసుల తీరును కూడా ఆయన తప్పుపట్టారు. పోలీసులు ఉన్నది ప్రజలకు భద్రత కల్పించడానికా లేక అధికార పార్టీ అరాచకాలకు కాపలా కాయడానికా అని ప్రశ్నించారు. ఒకటి రెండు చోట్ల పోలీస్ అధికారులే దగ్గరుండి ఈ దాడులను కో–ఆర్డినేట్ చేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇవ్వని రైతులను భూసేకరణ నోటీసులతో వేధించడం, వారి పొలాలకు వెళ్లే దారులను ధ్వంసం చేయడం, అక్రమంగా మట్టి తవ్వి దోపిడీ చేయడం లాంటి దారుణాలు అమరావతిలో సాగుతున్నాయని జగన్ పేర్కొన్నారు. కొండవీటి వాగు నీటిని బలవంతంగా రైతుల భూముల్లోకి మళ్లించి, వారికి గత్యంతరం లేని పరిస్థితులు కల్పిస్తున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. రైతుల అనుమతి లేకుండానే వారి పొలాలను రిటర్నబుల్ కింద బలవంతంగా రిజిస్ట్రేషన్లు చేయిస్తూ నరకయాతన పెడుతున్నారని మండిపడ్డారు. బాధితుల గోడు వింటూ, వారికి భరోసా ఇచ్చేందుకు వైసీపీ నేతలు వెళ్తే రౌడీయిజం చేయిస్తారా అని నిలదీశారు. అమరావతి పేరుతో ఇప్పటికే వేలాది ఎకరాలు తీసుకున్నారని.. ఇంకా ఎవరి కోసం, ఎందుకు భూములు కావాలని, మీ బినామీలకు, పచ్చ ముఠా నాయకులకు భూములు పంచడానికే రైతులను నాశనం చేస్తున్నారా అని రైతులు అడుగుతున్న ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు తన అవినీతి, దోపిడీ కోసం రాష్ట్రంలో 'జంగిల్ రాజ్యాన్ని' స్థాపించారని వైఎస్ జగన్ దుయ్యబట్టారు. పోలీసులను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగంతో పచ్చముఠాలతో స్వైరవిహారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా గొంతుకలను అణచివేసేలా సాగుతున్న ఈ దుష్ట సంప్రదాయానికి రేపు రెట్టింపు స్పందన ఉంటుందని, ప్రజలు ఈ దుర్మార్గాలను క్షమించరని హెచ్చరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వాన్ని ప్రజలు కూకటివేళ్లతో పెకలించడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం చేసే దాడులకు వైయస్సార్‌సీపీ ఎట్టిపరిస్థితుల్లోనూ తలవంచదని.. అమరావతి పేరుతో జరుగుతున్న అవినీతిని, దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని స్పష్టం చేశారు. బాధితులు, రైతులు ఎప్పుడూ ఒంటరివాళ్లు కారని, వైసీపీ ఎల్లప్పుడూ వారికి తోడుగా నిలబడుతుందని వైఎస్ జగన్ పునరుద్ఘాటించారు.

# ప్రభుత్వం ఇవ్వదు.. అడుకోనివ్వదు

**మొదటి పేజీ తరువాయి**

జోక్యం చేసుకున్నారు. విచారణ ముగిసేదాకా గత ఉత్తర్వులకు విరుద్ధంగా ప్రస్తుత జీవోలో ఉన్న అంశాలను నిలిపివే యాలని కోరారు. ఇందులో ప్రధానంగా నాలుగు నిబంధనలపై అభ్యంతరాలున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ వైపు బకాయిలు విడుదల చేయరు.. మరోవైపు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోనివ్వరు.. ఇలాగైతే కళాశాలలు ఎలా నడుస్తాయి.. ఎప్పటి వరకు చెల్లిస్తారో స్పష్టం చేయాలని పేర్కొంది . ఈ నెల 30న ప్రభుత్వ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని, కౌంటర్ దాఖలుకు మరికొంత గడువు కావాలని కోరారు. ఈ క్రమంలో న్యాయమూర్తి తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేశారు. అప్పటి వరకు జీవోలో పేర్కొన్న ఉత్తర్వులు జారీ కావని స్పష్టం చేశారు.

**విద్యార్థులు సైతం ఇంప్లీడ్.....**

ఈ వ్యవహారంలో విద్యార్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఇప్పటికే ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కాగా ఇంకా ఫీజుల వ్యవహారం కొలిక్కి రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు ఈ కేసులోనే ఇంప్లీడ్ అయ్యారు. యాజమాన్యాలు, ప్రభుత్వం మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని వారి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురావడం గమనార్హం. మంగళవారం అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు విన్నవించడంతో అప్పటి వరకు వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

**ఆప్షన్స్ మొదలైన వేళ.. పెరిగిన ఫీజులు ..**

ఫీజుల ఖరారు విషయంలో టీఏఎఫ్ ఆర్‌సీ తమకు అన్యాయం చేసిందని పేర్కొంటూ పలు కళాశాలలు హైకోర్టును ఆశ్రయించాయి. ఓ వైపు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో 23 కాలేజీలకు సంబంధించి కోర్టు ఆర్డర్స్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి. అయితే తుది తీర్పు ఆధారంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని, విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తెలిసేలా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని విద్యాశాఖను న్యాయస్థానం ఆదేశం చింది. ఈ మేరకు ఆ శాఖ అధికారులు వివరాలను టీజీఈఏపీసీఈటీ వెబ్‌సైట్‌లో ఫీ హానరబుల్ హై కోర్టు ఆర్డర్స్‌గా పొందుపరిచారు. ఈ నేపథ్యంలో కోర్టు తదుపరి విచారణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**కోర్టును ఆశ్రయించిన కళాశాలలు ఇవే..**

అనురాగ్ యూనివర్సిటీ (ANUG) , విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (VJIT) , నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ (NREC) , ఎంఎల్‌ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ( MLID), మర్రి లక్ష్మారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MLRS), సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల (MRTN), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ కాలేజ్(IARE), స్టాన్లీ కాలేజ్‌ఆ ఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీస్ ఉమెన్(STLW), మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (METH), జయప్రకాశ్ నారాయణ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (JPNE), గురునానక్ ఇన్‌స్టూట్ ఆఫ్ టెక్నాలజీ(GNIT), మహావీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ( MHVR), ఏఏఆర్ మహావీర్ ఇంజినీరింగ్ కాలేజ్(AARM), గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్ (GURU), మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (MRCE), మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్(MRCW), మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (MLRD), సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ (CMRN), సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (CMRM), సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ (CMRG), సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (CMRK), హోలీ మేరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్‌సైన్స్ (HOLY), హోలీ మేరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్ అండ్ సైన్స్(HMIP).

## ఆదానీ లంచం కేసు

### ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

### కేసు ఉపసహంరణకు నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం

**న్యూయార్క్,జూన్27 (సింగిడి):**

బిలియనీర్ గౌతమ్ అదానీ పై నమోదైన హై–ప్రొఫైల్ లంచం కేసులో అమెరికా ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అదానీతోపాటు ఇతర నిందితులపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను తక్షణమే కొట్టివేసేందుకు ఫెడరల్ జడ్జి నిరాకరించారు. ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో తెలుపుతూ మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాలని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్‌ను కోర్టు ఆదేశించింది. బ్రూక్లిన్ లోని యూఎస్ డిస్ట్రిక్ట జడ్జి నికోలస్ గరాఫిస్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కేసును ఉపసంహరించుకోవాలంటూ మే 18న జస్టిస్ డిపార్ట్‌మెంట్ దాఖలు చేసిన పిటిషన్ చాలా క్లుప్తంగా, ఎలాంటి బలమైన కారణాలు లేకుండా ఉందంటూ ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కేసును ఎందుకు డ్రాప్ చేయాలనుకుంటున్నారో సరైన ఆధారాలు, కారణాలతో కూడిన నివేదికను జూలై 13 లోగా కోర్టుకు సమర్పించాలని ప్రాసిక్యూటర్లను ఆదేశించారు. భారత్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఆమోదం కోసం ప్రభుత్వ అధికారులకు వందల మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించారని, అలాగే అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారని గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై 2024లో అమెరికాలో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ కేసుపై మరింత సమయం, వనరులను కేటాయించలేమని పేర్కొంటూ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్ భావించింది. జూన్ 24న అదానీ తరపు న్యాయవాదులు కూడా ఈ కేసు అమెరికా అధికార పరిధిలోకి రాదని, లంచం ఇచ్చినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును అధికారికంగా కొట్టివేయాలని కోర్టును కోరారు. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం నుంచి పూర్తి వివరణ కావాలని న్యాయమూర్తి స్పష్టంచేశారు. ఈ క్రిమినల్ కేసు ప్రక్రియ ఇలా ఉండగా.. దీనికి సమాంతరంగా నడుస్తున్న సివిల్ వివాదాల పరిష్కారానికి అదానీ గ్రూప్ అంగీకరించింది. ఇందులో భాగంగా గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్ల మేర సివిల్ సెటిల్‌మెంట్ కింద చెల్లించే ప్రతిపాదనలు కోర్టు అనుమతి కోసం వేచి ఉన్నాయి. ఇవి కాకుండా ఇరాన్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ దిగుమతులకు సంబంధించి అమెరికా ఆంక్షలను ఉల్లంఘించారనే ఆరోపణల పరిష్కారానికిగాను అదానీ ఎంటర్‌ప్రైజెస్ అమెరికా ట్రెజరీకి 275 మిలియన్ డాలర్లు చెల్లించడానికి ఒప్పుకుంది.

## సంక్షేమంతో పాటు... అభివృద్ధి కూడా ముఖ్యమే

**అమరావతి,జూన్27 (సింగిడి):**

ఒక్క సంక్షేమ పథకాలే కాదు..అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విధానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల విషయంలో జనసేన పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. నిజంగా నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం, ఉచిత పథకాలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. అయితే సంక్షేమం పేరుతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపడం సాధ్యం కాదని, ప్రజలు అభివృద్ధిని కూడా కోరుకుంటారని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్ల అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని అన్నారు. దీనిపై గ్రామస్థాయిలోనే చర్చ సాగాలని పార్టీ నేతలకు పవన్ సూచించారు. కేవలం బటన్ నొక్కి నగదు బదిలీలు చేస్తే ప్రజలు ఎప్పటికీ ఓట్లు వేస్తారనే భావన సరికాదని అన్నారు... అలాంటి రాజకీయాలకు నిలువెత్తు ఉదాహరణ గత ప్రభుత్వం అని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా సమానంగా ఉండాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పవన్ విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంతసేపు బటన్ నొక్కి డబ్బులు పంపించామని చెప్పడం కంటే, ప్రజలు ప్రయాణించే రోడ్లు ఎవరు వేశారు దశాబ్దాలుగా నిర్మించని రహదారులు ఇప్పుడు ఎలా నిర్మితమయ్యాయి అనే విషయాలను కూడా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, నాణ్యమైన రహదారులు, ఆసుపత్రులు, ఇతర మౌలిక వసతులు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు తమ బాధ్యతగా అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే, ఎన్ని ఉచిత పథకాలు అమలు చేసినా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందరని పేర్కొన్నారు. వైకాపా నేతలు ఎప్పుడూ విధానాలపై మాట్లాడరని.. తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత, అన్నారు. గతంలో కాకినాడకు చెందిన వైకాపా నేత ఎంత దారుణంగా దూషించారో అంతా చూశారన్నారు. 11 సీట్లు వచ్చిన తర్వాత కూడా వైకాపా నేతలు ఏమాత్రం తగ్గకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జనసేన నేత పంతం నానాజీ మాట్లాడిన మాటలు తాను విన్నానన్న పవన్.. అలాంటి వాటిని ప్రోత్సహించ నని చెప్పారు.

## అవసరమైతే సుప్రీంకు వెళ్తాం

భాగస్వామ్యం తెలంగాణపై వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపే ప్రమాదం ఉందని, ఈ అంశాన్ని రాష్ట్ర న్యాయశాఖ క్షుణ్ణంగా పరిశీలిస్తోందన్నారు. పనితీరు బాగున్న రాష్ట్రాలను శిక్షిస్తూ, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించేలా కేంద్రం రూపొందించిన నిధుల కేటాయింపు విధానం అన్యాయమని మంత్రి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సమగ్ర సూచనలు పంపినప్పటికీ, వాటిని పూర్తిగా విస్మరించడం బాధాకరమని అన్నారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శి దానకిశోర్, పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ

అనంతరం మాట్లాడుతూ.. నీళ్లు లేక చాలా మంది ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి వస్తాయని ఎవరూ ఆలోచన చేసి ఉండరని తెలిపారు. రాయలసీమ, మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావాలని ఎన్టీఆర్ ఆలోచన చేశారని గుర్తుచేశారు.1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించామని.. రూ.900 కోట్లు పునరావాసం కోసం కేటాయించామని అన్నారు. రూ.300 కోట్లు మొదటి విడతలో నిర్వాసితులకు ఇస్తున్నామని చెప్పారు. ఏపీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని సీఎం అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. సుంకేశుల గ్యాప్ పనులను 1998లోనే ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కూడా మాలాగే చేసుంటే పరిస్థితి మరోలా ఉండేది. మార్కాపురం జిల్లాలో పండ్ల తోటలు బాగా రావాలన్నారు. భూములు ఇచ్చిన రైతుల త్యాగం గొప్పది. మీరు ఇచ్చిన భూముల వల్ల నాలుగైదు జిల్లాలు బాగుపడతాయి. వెలిగొండ నీళ్లు వచ్చాక చుట్టుపక్కల భూముల విలువ పెరుగుతుంది. మాది ప్రజా ప్రభుత్వం.. అందరికీ లబ్ధి చేకూరుస్తాం. కరవు జిల్లా పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని సీఎం తెలిపారు .మోసాలు చేయడంలో గొడ్డలి పార్టీ నేతలు దిట్ట. వైకాపా నేతలు కళ్లు ఆర్పకుండానే అబద్ధాలు చెబుతున్నారు. ఆ పార్టీ నేతలు ఇప్పుడు వితండ వాదం చేస్తున్నారు. వెలిగొండ పేరుతో వైకాపా ప్రభుత్వం అనేక మోసాలు చేసింది. టన్నెల్–2లో బోరు ఇరుక్కు పోయినా ప్రాజెక్టును ప్రారంభించేశారని మండిపడ్డారు. నక్సలిజంపై పోరాటం చేశానని.. క్లైమోర్ బాంబులు పెడితే వేంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు.

## ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయి?

**హైదరాబాద్, జూన్ 27 (సింగిడి):**

కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు (చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్) జరిపిన రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో సీఎంలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురు మాత్రమే కూర్చుని ఏం చర్చించారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఆంధ్రప్రదేశ్‌లో గుండ్రేవుల ప్రాజెక్టులు ముందుకు వెళుతుంటే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'చారిత్రక ఒప్పందం' అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని... కానీ ఇప్పుడు ఏపీ సీఎం తన 'శిష్యుడు' రేవంత్ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును తీసుకురావడం జరుగుతోందని ఆరోపించారు. ఆర్డీఎస్‌కు స్పష్టమైన నీటి కేటాయింపులు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించిన హరీష్ రావు... రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ సగటున 4 టీఎంసీలు మాత్రమే తెచ్చుకుంటే, బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున అనుమతులు తెచ్చుకున్నామని గుర్తుచేశారు."మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నాం. ఇంకా 138 టీఎంసీలు రావాలి. రేవంత్ రెడ్డి తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావద్దు" అని వ్యాఖ్యానించారు.

## తమిళ చిత్ర పరిశ్రమలో మరో విషాదం

అంతేకాదు.. సంగీత దర్శకుడిగా సింగర్‌గా కూడా ఆయన అలరించారు. చివరిగా ఆయన '35 చిన్న కథ కాదు', శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' చిత్రంలో సాధు పాత్రలో కనిపించారు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా వెల్లాంకోయిల్‌లో ఆయన జన్మించారు. 1981లో నటి ప్రవీణను వివాహం చేసుకున్నారు. కామెర్ల వ్యాధితో ఆమె 1983లో మరణించారు. ఆ తర్వాత 1984లో పూర్ణిమ జయరామ్‌ను పెళ్లాడారు. వీరిద్దరికీ ఇద్దరు సంతానం. కొడుకు శంతను భాగ్యరాజ్ హీరోగా చేస్తున్నారు. కూతురు శరణ్య 'పారిజాతం' వంటి కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద '16 వయదినిలే' (తెలుగులో పదహారేళ్ల వయసు) చిత్రానికి సహాయ దర్శకుడిగా కెరీర్ ప్రారంభించారు భాగ్యరాజ్. ఆ సినిమాలో ఒక చిన్న పాత్రలోనూ మెరిశారు. 1979లో 'సువరిల్లాద చిత్రంగళ్' సినిమాతో దర్శకుడిగా మారారు. ఆ తర్వాత హీరోగా, దర్శకుడిగా ఆయన చేసిన ప్రయోగాలన్నీ సక్సెస్ అయ్యాయి. 'అన్గా 7 నాట్కళ్' (రాధా కళ్యాణం), 'ముంధానై ముడిచ్చు' (మూడు ముళ్లు), 'దూరల్ నిన్ను పోచ్చు' వంటి చిత్రాలు బ్లాకబేస్టర్స్‌గా నిలిచాయి. తమిళంలో ఆయన రూపొందించిన ఎన్నో కథలు తెలుగు, హిందీ భాషల్లోకి రీమేక అయ్యాయి. అమితాబ్ బచ్చన్ నటించిన 'ఆఖరి రాస్తా' చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే భాగ్యరాజ్ అందించడం విశేషం. భాగ్యరాజ్ కేవలం సినీ రంగానికే పరిమితం కాలేదు. ఆయన 'భాగ్యవారపత్రిక'కు సంపాదకుడిగా వ్యవహరించడమే కాకుండా పలు నవలలు కూడా రచించారు.

## హైదరాబాద్‌లో డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ

**వాషింగ్టన్,జూన్27 (సింగిడి):**

భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కనున్న రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' అని పేరు పెట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'ఈ విధంగా గౌరవం పొందిన అమెరికా తొలి అధ్యక్షుడిని నేను. ధన్యవాదాలు భారత్' అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో పోస్టు చేశారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేశారు. ఆ ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆవిష్కరించారు.మెరికాకు చెందిన కీలక టెక కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు దగ్గర్లోనే ఉన్నాయి. ఈ పేరు మార్పును తెలంగాణ ప్రభుత్వం భారత్–అమెరికా సంబంధాలకు గుర్తింపుగా, అలాగే హైదరాబాద్ అంతర్జాతీయ సాంకేతిక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో తీసుకున్న ప్రతీకాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ధన్యవాదాలు తెలియజేశారు.

## అర్హుల ఓట్లు తొలగించకుండా చూసుకోవాలి

అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయండిప్రతి కార్యకర్తకు పార్టీ తరపున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు. మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా . బ్రహ్మండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోంది. అదే కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలే. రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయింది.. కరెంటు కోతల కాలం వచ్చింది.రైతుబంధు పోయింది.. రాహుల్ బంధు వచ్చింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్ తలుచుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు.

ప్రభాతనవ
సింగిడి
తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం
28 జూన్ 2026

## ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న
# తెలంగాణ రైజింగ్

బ్లూ కాలర్ ఉద్యోగాల రంగంలో తెలంగాణను దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తూ, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షిస్తున్నాయని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్

**వాషింగ్టన్,జూన్27 (సింగిడి):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించారు. ట్రంప్ భారత్ పర్యటన కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షిస్తానని తెలిపారు. భారత్–అమెరికా మధ్య సంబంధాలు అద్భుతమంటూ కొనియాడారు. అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ఖరారు చేయడానికి ఈ ఏడాది ముగిసేలోపే తాను భారత్‌కు వెళ్తానని పేర్కొన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రంప్ మొదటి భారత పర్యటన ఇదే కానుంది. అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అని.. ప్రధాని నరేంద్ర మోదీ– ట్రంప్ మధ్య మంచి అనుబంధం ఉందని మార్కో రూబియో తెలిపారు. దౌత్యపరంగా వారి బంధం చాలా ఉపయోగకరమన్నారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో వాణిజ్య ఒప్పందం గురించి మోదీ–ట్రంప్ చర్చించారని రూబియో వెల్లడించారు. ఇరుదేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఇంధన సరఫరాను పెంచడానికి భారత్–అమెరికా కలిసికట్టుగా పనిచేస్తున్నాయన్నారు. చమురు శుద్ధి చేయగల సామర్థ్యం ఉన్న కొన్ని దేశాలలో భారత్ కూడా ఒకటని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై రూబియో ప్రశంసలు కురిపించారు. తాను ఆయనకు అభిమానినని తెలిపారు. ప్రపంచ వేదికపై భారతదేశ స్థాయిని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మోదీ భారత్‌ను ఒక ప్రపంచ శక్తిగా మార్చారని కొనియాడారు. భారత్–అమెరికా బంధం ప్రస్తుతం ఎంతో బలంగా ఉందని మార్కో రుబియో పేర్కొన్నారు. వైట్ హౌస్‌లో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రుబియో మాట్లాడారు. 'వచ్చే ఏడాది ప్రారంభంలో అధ్యక్షుడు ట్రంప్, భారత్ పర్యటనకు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. అదే మా లక్ష్యం' అని చెప్పారు. అలాగే, అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక బంధాలను మరింత బలోపేతం చేస్తోందని వ్యాఖ్యానించారు. లాగే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని కూడా రుబియో తెలిపారు . ఈ ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల భారత్–అమెరికా ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే క్వాడ్ దేశాల నేతల సమావేశం కూడా త్వరలో నిర్వహించాలని అమెరికా ఎదురుచూస్తోందని చెప్పారు.

## సీషెల్స్ పర్యటనలో
# వృద్ధ తాబేలును చూడనున్న మోడీ

సీషెల్స్ జాతీయ దినోత్సవ సంబరాల్లో మోదీ గౌరవ అతిథిగా పాల్గొంటారు. ఇక ప్రపంచంలో ప్రాణాలతో ఉన్న అతి వృద్ధ జంతువును కూడా ప్రధాని మోదీ దర్శించుకోనున్నారు. 1832లో పుట్టిన తాబేలును ఆయన వీక్షించనున్నారు. ఆ తాబేలు పేరు జోనాథన్. ఇప్పుడు అది సుమారు 194 ఏళ్లు ఉంటుందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అంచనా వేసింది. సుమారు రెండు శతాబ్దాలకు చేరుకున్న ఆ జంతువు ఎన్నో చరిత్రాత్మక సందర్భాలకు సాక్షీగా నిలిచింది. వయసు మీరినా ఆ తాబేలు మాత్రం ఆరోగ్యకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వెటరర్నీ డాక్టర్లు దాని ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు. అయితే వయసు రీత్యా ఆ తాబేలుకు కంటి చూపు మందగించింది. వాసన గుర్తుపట్టే గుణాన్ని కూడా కొంత కోల్పోయినట్లు తెలుస్తోంది.

## తిరుపతి మినహా అన్ని
# విమానాశ్రయాల్లో బార్లు

అయితే, విమానాశ్రయ కార్యాచరణ అవసరాలకు లోబడి బార్‌లు తెరవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. భద్రతా ఆదేశాలు, శాంతిభద్రతల అవసరాలకు లోబడి పని చేయాల్సి ఉంటుందని తెలిపింది. విమానాశ్రయాల్లో బార్ లైసెన్స్‌ల నిర్వహణపై మంత్రుల బృందం అధ్యయనం చేసింది. దిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అవలంబిస్తున్న విధానాలను పరిశీలించింది. మంత్రుల బృందం సూచనలతో లైసెన్స్ రుసుము, పని వేళలు, మద్యం అందించే కేంద్రాల కౌంటర్లపై తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## చంద్రబాబూ.. ప్రభుత్వామా లేక
# గూండాల రాజ్యమా



రాజధాని ప్రాంత రైతుల ఆహ్వానం మేరకు సీఆర్డీయే పరిరక్షణ కమిటీతో కలిసి వెళ్తున్న వైసీపీ నేతలపై పట్టపగలే దాడులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ధ్వజమెత్తారు. అమరావతి పేరుతో ప్రభుత్వం చేస్తున్న అవినీతి, దోపిడీ, రైతులపై సాగిస్తున్న దౌర్జన్యాలు ఎక్కడ బయటకు వస్తాయోననే భయంతోనే చంద్రబాబు స్వయంగా ఈ దాడులను ఉసిగొల్పారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసుల తీరును కూడా ఆయన తపరిపట్టారు. పోలీసులు ఉన్నది ప్రజలకు భద్రత కల్పించడానికా లేక అధికార పార్టీ అరాచకాలకు కాపలా కాయడానికా అని ప్రశ్నించారు. ఒకటి రెండు చోట్ల పోలీస్ అధికారులే దగ్గరుండి ఈ దాడులను కో–ఆర్డినేట్ చేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇవ్వని రైతులను భూసేకరణ నోటీసులతో వేధించడం, వారి పొలాలకు వెళ్లే దారులను ధ్వంసం చేయడం, అక్రమంగా మట్టి తవ్వి దోపిడీ చేయడం లాంటి దారుణాలు అమరావతిలో సాగుతున్నాయని జగన్ పేర్కొన్నారు. కొండవీటి వాగు నీటిని బలవంతంగా రైతుల భూముల్లోకి మళ్లించి, వారికి గత్యంతరం లేని పరిస్థితులు కల్పిస్తున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. రైతుల అనుమతి లేకుండానే వారి పొలాలను రిటర్నబుల్ కింద బలవంతంగా రిజిస్ట్రేషన్లు చేయిస్తూ నరకయాతన పెడుతున్నారని మండిపడ్డారు. బాధితుల గోడు వింటూ, వారికి భరోసా ఇచ్చేందుకు వైసీపీ నేతలు వెళ్తే రౌడీయిజం చేయిస్తారా అని నిలదీశారు. అమరావతి పేరుతో ఇప్పటికే వేలాది ఎకరాలు తీసుకున్నారని.. ఇంకా ఎవరి కోసం, ఎందుకు భూములు కావాలని, మీ బినామీలకు, పచ్చ ముఠా నాయకులకు భూములు పంచడానికే రైతులను నాశనం చేస్తున్నారా అని రైతులు అడుగుతున్న ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు తన అవినీతి, దోపిడీ కోసం రాష్ట్రంలో 'జంగిల్ రాజ్యాన్ని' స్థాపించారని వైఎస్ జగన్ దుయ్యబట్టారు. పోలీసులను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగంతో పచ్చముఠాలతో స్వైరవిహారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా గొంతుకలను అణచివేసేలా సాగుతున్న ఈ దుష్ట సంప్రదాయానికి రేపు రెట్టింపు స్పందన ఉంటుందని, ప్రజలు ఈ దుర్మార్గాలను క్షమించరని హెచ్చరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వాన్ని ప్రజలు కూకటివేళ్లతో పెకలించడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం చేసే దాడులకు వైయస్సార్‌సీపీ ఎట్టిపరిస్థితుల్లోనూ తలవంచదని.. అమరావతి పేరుతో జరుగుతున్న అవినీతిని, దౌర్జన్యాలను ఎప్పటికపరిడు ఎండగడతామని స్పష్టం చేశారు. బాధితులు, రైతులు ఎపరిడూ ఒంటరివాళ్లు కారని, వైసీపీ ఎల్లపరిడూ వారికి తోడుగా నిలబడుతుందని వైఎస్ జగన్ పునరుద్ఘాటించారు.

# ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై పరిమితులు



గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఇకపై ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్‌ను 500 నుంచి 750 చదరపు అడుగుల మధ్యలోనే నిర్మించుకోవాలి. స్లాబ్ ప్రొజెక్షన్ (ఓవర్‌హ్యాంగ్) ముందువైపు మూడు అడుగులు, మిగతా మూడు వైపులా ఒక్క అడుగుకు మించరాదని స్పష్టం చేశారు. కొత్తగా చేపట్టే నిర్మాణాలతో పాటు, ప్రస్తుతం బేస్‌మెంట్ లేదా రూఫ్ లెవల్‌లో ఉన్న ఇళ్లకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. చాలామంది లబ్ధిదారులు అవసరానికి మించి పెద్ద సైజులో స్లాబులు వేస్తుండటంతో నిర్మాణ వ్యయం అమాంతం పెరుగుతోందని గృహ నిర్మాణ సంస్థ గుర్తించింది. గోడల నుంచి ఎనిమిది అడుగుల వరకు కూడా స్లాబులను పొడిగిస్తున్న సందర్భాలు ఉన్నాయని, దీనివల్ల పేద లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోతోందని అధికారులు తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం ఈ పరిమితులు విధించింది. ఎండ, వానల నుంచి రక్షణ కోసం భారీ ఆర్‌సీసీ స్లాబులకు బదులుగా కిటికీలు, తలుపులపై సన్‌షేడ్లు, టైల్డ్ రూఫ్‌లు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇందిరమ్మ పథకం కింద అర్హులైన పేదలకు సొంత ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సాయం దుర్వినియోగం కాకుండా, లబ్ధిదారులకు భారం కలగకుండా గృహ నిర్మాణం పూర్తి కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కొత్త నిబంధనలపై లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రభుత్వం ఆదేశించింది.

# ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయి?

### చంద్రబాబు, రేవంత్, డీకే శివకుమార్ భేటీపై హరీష్ స్పందన

### తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చారిత్రక ఒప్పందం అని రేవంత్ అంటున్నారని విమర్శ

### శిష్యుడు సీఎం అయ్యాడని చంద్రబాబు గుండ్రేవులను తీసుకొస్తున్నారని ఆరోపణ





**హైదరాబాద్, జూన్ 27 (సింగిడి):**
కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు (చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్) జరిపిన రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో సీఎంలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురు మాత్రమే కూర్చుని ఏం చర్చించారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవలి, ఆంధ్రప్రదేశ్‌లో గుండ్రేవుల ప్రాజెక్టులు ముందుకు వెళుతుంటే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'చారిత్రక ఒప్పందం' అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని... కానీ ఇప్పుడు ఏపీ సీఎం తన 'శిష్యుడు' రేవంత్ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును తీసుకురావడం జరుగుతోందని ఆరోపించారు. ఆర్డీఎస్‌కు స్పష్టమైన నీటి కేటాయింపులు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించిన హరీష్ రావు... రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ సగటున 4 టీఎంసీలు మాత్రమే తెచ్చుకుంటే, బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున అనుమతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు."మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నాం. ఇంకా 138 టీఎంసీలు రావాలి. రేవంత్ రెడ్డి తెలం

# ఆదానీ లంచం కేసు

### ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం
### కేసు ఉపసహంరణకు నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం

**న్యూయార్క్,జూన్27 (సింగిడి):**
బిలియనీర్ గౌతమ్ అదానీ పై నమోదైన హై–ప్రొఫైల్ లంచం కేసులో అమెరికా ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అదానీతోపాటు ఇతర నిందితులపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను తక్షణమే కొట్టివేసేందుకు ఫెడరల్ జడ్జి నిరాకరించారు. ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో తెలుపుతూ మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాలని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్‌ను కోర్టు ఆదేశించింది. బ్రూక్లిన్ లోని యూఎస్ డిస్ట్రిక్ట జడ్జి నికోలస్ గరాఫిస్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కేసును ఉపసంహరించుకోవాలంటూ మే 18న జస్టిస్ డిపార్ట్‌మెంట్ దాఖలు చేసిన పిటిషన్ చాలా క్లుప్తంగా, ఎలాంటి బలమైన కారణాలు లేకుండా ఉందంటూ ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కేసును ఎందుకు డ్రాప్ చేయాలనుకుంటున్నారో సరైన ఆధారాలు, కారణాలతో కూడిన నివేదికను జూలై 13 లోగా కోర్టుకు సమర్పించాలని ప్రాసిక్యూటర్లను ఆదేశించారు. భారత్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఆమోదం కోసం ప్రభుత్వ అధికారులకు వందల మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించారని, అలాగే అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారని గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై 2024లో అమెరికాలో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ కేసుపై మరింత సమయం, వనరులను కేటాయించలేమని పేర్కొంటూ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్ భావించింది. జూన్ 24న అదానీ తరపు న్యాయవాదులు కూడా ఈ కేసు అమెరికా అధికార పరిధిలోకి రాదని, లంచం ఇచ్చినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును అధికారికంగా కొట్టివేయాలని కోర్టును కోరారు. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం నుంచి పూర్తి వివరణ కావాలని న్యాయమూర్తి స్పష్టంచేశారు. ఈ క్రిమినల్ కేసు పక్రియ ఇలా ఉండగా.. దీనికి సమాంతరంగా నడుస్తున్న సివిల్ వివాదాల పరిష్కారానికి అదానీ గ్రూప్ అంగీకరించింది. ఇందులో భాగంగా గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్ల మేర సివిల్ సెటిల్‌మెంట్ కింద చెల్లించే ప్రతిపాదనలు కోర్టు అనుమతి కోసం వేచి ఉన్నాయి. ఇవి కాకుండా ఇరాన్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ దిగుమతులకు సంబంధించి అమెరికా ఆంక్షలను ఉల్లంఘించారనే ఆరోపణల పరిష్కారానికిగాను అదానీ ఎంటర్‌ప్రైజెస్ అమెరికా ట్రెజరీకి 275 మిలియన్ డాలర్లు చెల్లించడానికి ఒప్పుకుంది.

# సంక్షేమంతో పాటు... అభివృద్ధి కూడా ముఖ్యమే

**అమరావతి,జూన్27 (సింగిడి):**
ఒక్క సంక్షేమ పథకాలే కాదు..అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విధానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల విషయంలో జనసేన పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. నిజంగా నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం, ఉచిత పథకాలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. అయితే సంక్షేమం పేరుతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపడం సాధ్యం కాదని, ప్రజలు అభివృద్ధిని కూడా కోరుకుంటారని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్ల అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని అన్నారు. దీనిపై గ్రామస్థాయిలోనే చర్చ సాగాలని పార్టీ నేతలకు పవన్ సూచించారు. కేవలం బటన్ నొక్కి నగదు బదిలీలు చేస్తే ప్రజలు ఎప్పటికీ ఓట్లు వేస్తారనే భావన సరికాదని అన్నారు... అలాంటి రాజకీయాలకు నిలువెత్తు ఉదాహరణ గత ప్రభుత్వం అని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా సమానంగా ఉండాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పవన్ విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంతసేపు బటన్ నొక్కి డబ్బులు పంపించామని చెప్పడం కంటే, ప్రజలు ప్రయాణించే రోడ్లు ఎవరు వేశారు దశాబ్దాలుగా నిర్మించని రహదారులు ఇపరిడు ఎలా నిర్మితమయ్యాయి అనే విషయాలను కూడా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, నాణ్యమైన రహదారులు, ఆసుపత్రులు, ఇతర మౌలిక వసతులు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు తమ బాధ్యతగా అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే, ఎన్ని ఉచిత పథకాలు అమలు చేసినా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందరని పేర్కొన్నారు. వైకాపా నేతలు ఎపరిడూ విధానాలపై మాట్లాడరని.. తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత, అన్నారు. గతంలో కాకినాడకు చెందిన వైకాపా నేత ఎంత దారుణంగా దూషించారో అంతా చూశారన్నారు. 11 సీట్లు వచ్చిన తర్వాత కూడా వైకాపా నేతలు ఏమాత్రం తగ్గకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జనసేన నేత పంతం నానాజీ మాట్లాడిన మాటలు తాను విన్నానన్న పవన్.. అలాంటి వాటిని ప్రోత్సహించ నని చెప్పారు.

# అవసరమైతే సుప్రీంకు వెళ్తాం

భాగస్వామ్యం తెలంగాణపై వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపే ప్రమాదం ఉందని, ఈ అంశాన్ని రాష్ట్ర న్యాయశాఖ క్షుణ్ణంగా పరిశీలిస్తోందన్నారు. పనితీరు బాగున్న రాష్ట్రాలను శిక్షిస్తూ, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించేలా కేంద్రం రూపొందించిన నిధుల కేటాయింపు విధానం అన్యాయమని మంత్రి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సమగ్ర సూచనలు పంపినప్పటికీ, వాటిని పూర్తిగా విస్మరించడం బాధాకరమని అన్నారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శి దానకిశోర్, పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు జిల్లాల
# తలరాత మార్చే వెలిగొండ

అనంతరం మాట్లాడుతూ.. నీళ్లు లేక చాలా మంది ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి వస్తాయని ఎవరూ ఆలోచన చేసి ఉండరని తెలిపారు. రాయలసీమ, మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావాలని ఎన్టీఆర్ ఆలోచన చేశారని గుర్తుచేశారు.1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించామని.. రూ.900 కోట్లు పునరావాసం కోసం కేటాయించామని అన్నారు. రూ.300 కోట్లు మొదటి విడతలో నిర్వాసితులకు ఇస్తున్నామని చెప్పారు. ఏపీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని సీఎం అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. సుంకేశుల గ్యాప్ పనులను 1998లోనే ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కూడా మాలాగే చేసుంటే పరిస్థితి మరోలా ఉండేది. మార్కాపురం జిల్లాలో పండ్ల తోటలు బాగా రావాలన్నారు. భూములు ఇచ్చిన రైతుల త్యాగం గొప్పది. మీరు ఇచ్చిన భూముల వల్ల నాలుగైదు జిల్లాలు బాగుపడతాయి. వెలిగొండ నీళ్లు వచ్చాక చుట్టుపక్కల భూముల విలువ పెరుగుతుంది. మాది ప్రజా ప్రభుత్వం.. అందరికీ లబ్ది చేకూరుస్తాం. కరవు జిల్లా పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని సీఎం తెలిపారు.మోసాలు చేయడంలో గొడ్డలి పార్టీ నేతలు దిట్ట. వైకాపా నేతలు కళ్లు ఆర్పకుండానే అబద్ధాలు చెబుతున్నారు. ఆ పార్టీ నేతలు ఇపరిడు వితండవాదం చేస్తున్నారు. వెలిగొండ పేరుతో వైకాపా ప్రభుత్వం అనేక మోసాలు చేసింది. టన్నెల్–2లో బోరు ఇరుక్కు పోయినా ప్రాజెక్టును ప్రారంభించేశారని మండిపడ్డారు. నక్సలిజంపై పోరాటం చేశానని.. క్లైమోర్ బాంబులు పెడితే వేంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. గత పాలకులు రూ.10 లక్షల కోట్లు అపరిలు పెట్టిపోయారని విమర్శించారు. 3,351 వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు రూ.300 కోట్లు జమ చేశామన్నారు. నిర్వాసితుల త్యాగం వృథా కాదని.. అందరికంటే మెరుగైన జీవితం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుపై ఈ టర్మ్‌లో రూ.3,900 కోట్ల వ్యయం అవుతోందన్నారు. 2027 నాటికి మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫేజ్–1, ఫేజ్–2 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇడుపూరు, గోగులదిన్నే, తోకపల్లి తదితర పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేశామన్నారు. మార్కాపురానికి ప్రత్యేక జిల్లా ఇచ్చామని.. కలెక్టరేట్ కూడా పునరావాస కాలనీ పక్కనే వస్తుందని తెలిపారు. పునరావాస కాలనీ భవిష్యత్తులో ఆదర్శ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతుందని అన్నారు.4.47 లక్షల ఎకరాలకు సాగునీరు.. 23 లక్షల మందికి తాగునీరు అందేలా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని సీఎం తెలిపారు. 43.5 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. సుంకేసుల, గొట్టిపడియ డ్యామ్‌లకు రూ.120 కోట్ల పరిపాలనా అనుమతి ఇచ్చామని.. రూ.98 కోట్లతో సుంకేసుల పనులను ప్రారంభించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ఆలస్యమైందని విమర్శించారు. పదేళ్ల ముందే ప్రాజెక్టు పూర్తయి ఉంటే రైతుల జీవితాలు మారిపోయేవన్నారు. గొడ్డలి పార్టీ మోసాలు డిజిటల్ మోసాలుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు డ్రామాలు, మోసాలతో ప్రజలను తపరిదోవ పట్టించారని మండిపడ్డారు. డిజిటల్ అరెస్ట్ మోసాల తరహాలో వైసీపీ మోసాలు అంటూ దుయ్యబట్టారు. 2024లో కేటాయించిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదన్నారు. టన్నెల్–2లో యంత్రం చిక్కుకుపోయినా తొలగించకుండా ప్రారంభోత్సవం చేశారని విమర్శించారు. నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టం జరగనివ్వమని.. బాధిత రైతులందరికీ న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో నాలుగు జిల్లాల అభివృద్ధి, భూముల విలువ పెరుగుతుందని చెప్పారు.

## తమిళ చిత్ర పరిశ్రమలో
# మరో విషాదం

అంతేకాదు.. సంగీత దర్శకుడిగా సింగర్‌గా కూడా ఆయన అలరించారు. చివరిగా ఆయన '35 చిన్న కథ కాదు', శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' చిత్రంలో సాధు పాత్రలో కనిపించారు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా వెల్లాం కోయిల్‌లో ఆయన జన్మించారు. 1981లో నటి ప్రవీణను వివాహం చేసుకున్నారు. కామెర్ల వ్యాధితో ఆమె 1983లో మరణించారు. ఆ తర్వాత 1984లో పూర్ణిమ జయరామ్‌ను పెళ్లాడారు. వీరిద్దరికీ ఇద్దరు సంతానం. కొడుకు శంతను భాగ్యరాజ్ హీరోగా చేస్తున్నారు. కూతురు శరణ్య 'పారిజాతం' వంటి కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద '16 వయదినిలే' (తెలుగులో పదహారేళ్ల వయసు) చిత్రానికి సహాయ దర్శకుడిగా కెరీర్ ప్రారంభించారు భాగ్యరాజ్. ఆ సినిమాలో ఒక చిన్న పాత్రలోనూ మెరిశారు. 1979లో 'సువరిల్లాద చిత్రంగళ్' సినిమాతో దర్శకుడిగా మారారు. ఆ తర్వాత హీరోగా, దర్శకుడిగా ఆయన చేసిన ప్రయోగాలన్నీ సక్సెస్ అయ్యాయి. 'అన్దా 7 నాట్కళ్' (రాధా కళ్యాణం), 'ముంధానై ముడిచ్చు' (మూడు ముళ్లు), 'దూరల్ నిన్ను పోచ్చు' వంటి చిత్రాలు బ్లాకబెస్టర్స్‌గా నిలిచాయి. తమిళంలో ఆయన రూపొందించిన ఎన్నో కథలు తెలుగు, హిందీ భాషల్లోకి రీమేక అయ్యాయి. అమితాబ్ బచ్చన్ నటించిన 'ఆఖరి రాస్తా' చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే భాగ్యరాజ్ అందించడం విశేషం. భాగ్యరాజ్ కేవలం సినీ రంగానికే పరిమితం కాలేదు. ఆయన 'భాగ్యవారపత్రిక'కు సంపాదకుడిగా వ్యవహరించడమే కాకుండా పలు నవలలు కూడా రచించారు.

# హైదరాబాద్‌లో డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ

**వాషింగ్టన్,జూన్27 (సింగిడి):**
భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కనున్న రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' అని పేరు పెట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'ఈ విధంగా గౌరవం పొందిన అమెరికా తొలి అధ్యక్షుడిని నేను. ధన్యవాదాలు భారత్' అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో పోస్టు చేశారు. అమెరికా 250వ స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేశారు. ఆ ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆవిష్కరించారు.మెరికాకు చెందిన కీలక టెక కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు దగ్గర్లోనే ఉన్నాయి. ఈ పేరు మార్పును తెలంగాణ ప్రభుత్వం భారత్–అమెరికా సంబంధాలకు గుర్తింపుగా, అలాగే హైదరాబాద్ అంతర్జాతీయ సాంకేతిక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో తీసుకున్న ప్రతీకాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ధన్యవాదాలు తెలియజేశారు.

## అర్హుల ఓట్లు తొలగించకుండా
# చూసుకోవాలి

అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయండిప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు. మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికలు ఎపరిడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా . బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోంది. అదే కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలే. రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయింది.. కరెంటు కోతల కాలం వచ్చింది.రైతుబంధు పోయింది.. రాహుల్ బంధు వచ్చింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్ తలుచుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు.

# ఆర్టీసీ సమ్మె సంపూర్ణం

## సమ్మెలో 98 శాతం మా ఉద్యోగులు

**నల్లగొండ ఏప్రిల్ 22(నినాదం):** జేఏసీ ఆర్టీసీ ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం చేపట్టిన సమ్మె మొదటి రోజు సక్సెస్ అయ్యింది. ఉద్యోగులంతా ఏకతాటిపై వచ్చి సమ్మె కు జై కొట్టారు. అధికారులు ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేసిన లొంగకుండా సమ్మెలో పాల్గొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ సమ్మెలో 708 బస్సులకు గాను 234 బస్సులు మాత్రమే రోడ్డుపై తిరిగాయి. ఈ బస్సులు పూర్తిగా అదే బస్సులు మాత్రమే.. ఇవీ కండక్టర్ లేకుండా డ్రైవర్ తో నడిచే బస్సులు మాత్రమే. మొత్తం బస్సులలో 35% మాత్రమే రోడ్డెక్కినట్లు తెలుస్తుంది. ప్రభుత్వంలో ఉన్న ఆర్టీసీ బస్సులు కేవలం మూడు మాత్రమే నడిపారు. 98 శాతం మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొని ప్రభుత్వంపై తమ నిరసనను స్పష్టం చేశారు. సమ్మె కారణంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు ఒక్కరోజే సుమారు కోటి రూపాయలకు పైగా నష్టం జరిగిందంటూ ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు.



**ప్రయాణికుల అవస్థలు**
ఆర్టీసీ సమ్మె కారణంగా ప్రధాన నగరాల్లో మాత్రమే బస్సులు నడిచాయి . గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం పూర్తిగా బంద్ అయింది. పెళ్లిళ్ల సీజన్ కావడం, దానికి తోడు ఎండ తీవ్రత తీవ్రంగా ఉండడంతో ప్రజలంతా రవాణా సౌకర్యం సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సుల బంద్ కారణంగా ప్రయాణికులు ప్రైవేటు వాహనాలు ప్రయాణించేందుకు ప్రయత్నించగా అధిక చార్జీల వసూలు చేయడంతో ఇబ్బందులు పడ్డారు. కనీసం ఆటో సౌకర్యం లేని గ్రామాలకు వెళ్లాల్సిన వాళ్లు రోజంతా బస్టాండ్లలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**భారీ బందోబస్తు**
ఆర్టీసీ కార్మికుల సమ్మె కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొన్ని డిపోలలో అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ ఆర్టీసీ ఉద్యోగులు విధులకు హాజరు కాకుండా ఇబ్బంది పెడుతున్నారని విమర్శలు కూడా వినిపించాయి. అయితే అలాంటి ఇబ్బందులకు ఎవరు గురిచేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ పోలీసులు బహిరంగంగానే ప్రకటించారు. ఉదయం నాలుగు గంటల నుంచి పోలీసులంతా ఆయా బస్టాండ్లను పాగా వేశారు.

**చావో రేవో తేల్చుకుంటాం...**
**యార చంద్రయ్య.. ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకుడు.**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పే స్కేలు, ఏరియర్స్ చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. ఆ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉంది. అందుకే ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. గత ఏడాది మే నెలలో సమ్మె చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, మాయ మాటలు చెప్పి సమ్మెను నిలిపివేసింది. కానీ ఇప్పుడు ప్రభుత్వంతో చావు తేల్చుకుంటాం . ఎప్పుడు మా సమస్యలు పరిష్కారం కాకపోతే మళ్లీ ఎప్పుడు సాధ్యం కాదు

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య... మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

**సుల్తానాబాద్, ఏప్రిల్ 22(నినాదం):** ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుం దని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య స్ప ష్టం చేశారు. సుల్తానాబాద్ మండలం గ్రామంలోని చిన్న బొంకూర్ యుపిఎస్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా మండల విద్యాధికారి హాజరై మాట్లా డుతూ, నిష్ణాతులైన అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు అంకితభావంతో పనిచేస్తున్నారని వీరిని ఆదరించి ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకోవా. లని కోరారు. అనంతరం మరో ముఖ్య అతిథి గ్రా మ సర్పంచ్ అబ్బోజు సునీత బ్రహ్మాచారి హాజరై మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి కోసం అన్నివి ధాల సహకరిస్తా మని,పాఠశాలలో అంకిత భావం తో పనిచేస్తున్న కిషన్ సేవలను కొని ఆడారు.పా ఠశాల వార్షికోత్సవంలో గ్రామంలోని చెరుకు రామ్ రెడ్డి, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయు రాలు సుచేత మేడం, ఇదే పాఠశాలలో పనిచేస్తున్న స్తున్న ఉపాధ్యాయుడు సుధాకర్ పేరెంట్ శ్రీ అబ్బోజు సతీష్ పాఠశాలలకు విరాళా లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో. పాఠశాల ఉపాధ్యాయులు ఆకుల కిషన్ ,శ్రీధర్ కుమార్ ,స్వప్న కుమారి, పరమేష్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు..

## భూ రక్షణ అందరి బాధ్యత: కేజీబీవీ స్పె షల్ ఆఫీసర్






**సుల్తానాబాద్, ఏప్రిల్ 22(నినాదం);**ఏప్రిల్ 22 న 56వ ప్రపంచ ధరిత్రి దినోత్సవంను పురస్క రించుకొని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అవర్ పవర్ అవర్ ప్లాంట్ 2026 థీమ్ తో ఘనంగా విద్యార్థులకు రకరకాల కార్యక్రమాలు, వివిధ పోటీలను నిర్వహించారు .ఇందులో భాగంగా విద్యార్థులకు రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యము వలన గ్లోబల్ వార్మింగ్ పెరిగి భూమి వేడెక్కుతుందని, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ వలన వాతావ రణ మార్పులకు కారణమవుతుం దని,భూ కాలుష్యం వలన మానవ జాతికి ము న్ముందు ముప్పు పెరుగుతుందని అన్నారు. వీట న్నిం టినీ నివారించడానికి పునరుద్ధరించబడే వ నరులను ఎక్కువగా వినియోగించాలని, చెట్లను పెంచాలని, భూ కాలుష్యా నికి కారణ మయ్యే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. ధరిత్రీ దినో త్సవం గురించి విద్యార్థినులకు అవగాహన కలిగించుటకు సేవ్ ఎర్త్, సేవ్ ఎనర్జీ అంశం పైన వ్యాస రచన పోటీలు, చిత్రలేఖన పోటీలు, నినా దాల పోటీలు, పదజాల పోటీలు, పద్య రచన, నాటిక ప్రదర్శన, పాటల పోటీలు, నృత్య ప్రదర్శ నలు, విత్తన బంతుల తయారీ, బట్ట సంచుల పంపిణీ,మాన వహారం ,చెట్లు నాటడం, ర్యాలీ, ప్రకృతి ప్రతిజ్ఞ వంటి వినూత్న పోటీలు, కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. భూ రక్షణ అందరి బాధ్యత చిన్న తనం నుండి ప్రకృతి పట్ల ప్రేమను కలిగి ఉన్నచో మున్ముందు భూమిని కాపాడుకోగలుగుతారని కేజీబీవీ స్పె షల్ ఆఫీసర్ మోతే స్వప్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎకో ఫ్రెండ్లీ టీచర్ కె.లక్ష్మీ ఉపాధ్యా య బృందం పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమ్మెపై

# మంత్రి జోక్యం చేసుకోవాలి

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్



**మంథని టౌన్ ఏప్రిల్ 22 (నినాదం):** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఆర్టీసీ కార్మికులు రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో భాగంగా మంథని ఆర్టీసీ డిపో కార్మికులు విధులు బహిష్కరించి గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఆర్టీసీ కార్మికుల ఇతర సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టి మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమ్మె విషయంలో జోక్యం చేసుకొని ఆర్టీసీ సంఘాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే ఆర్టీసీ యాజమాన్యం సమ్మెను విచ్చిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తుందని శిక్షణలేని డ్రైవర్లతో బస్సులు నడిపించడం వల్ల బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయ న్నారు.
రాష్ట్రంలో ఏ బస్సు ప్రమాదానికి గురైన ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ పెద్ద సంక్షేమ రంగమని గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణాలు చేస్తున్నారని ఇలాంటి సేవా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పైన ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీని ప్రభు త్వంలో విలీనం చేసి కార్మికుల న్యాయపం మైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసి ఆర్టీసీని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సినీ వినీలాకాశంలో

# ధృవ తార సత్యజిత్ రాయ్

సత్యజిత్ రాయ్... సినిమాల గురించి ఏ కొంచెం అవగాహన ఉన్నా, ఈ పేరు సుపరిచితమే. ప్రపంచం లోని సినీ దర్శకులలో అగ్రశ్రేణికి చెందిన ప్రతిభాశాలి సత్యజిత్ రాయ్. దర్శకత్వం మటుకే కాక, కథారచన, స్క్రీన్ ప్లే, ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, సంగీత దర్శకత్వం, కళా దర్శకత్వం ఇలా సినిమాలకు సంబంధించిన శాఖలలోనే కాకుండా చిత్రకళ లోనూ, సాహిత్యం లోనూ సాటి లేని మేటిగా తనదైన ప్రత్యేకత చాటుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి.



సత్యజిత్ రాయ్ (మే 2 1921--ఏప్రిల్ 23 1992) భారత దేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. అయన ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించారు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో జన్మించి ప్రెసిడెన్సీ కాలేజ్‌లో ఎకనామిక్స్ చదువుకున్న సత్యజిత్ 1940-41లో తమ కుటుంబానికి మిత్రుడైన రవీంద్ర నాథ ఠాకూర్ బతికుండగానే శాంతినికేతన్ వెళ్ళి చిత్రకళ అభ్యసించారు. సినిమాలూ, గ్రామఫోన్ రికార్డ్ల మోజుతో 1942లో కలకత్తాకు తిరిగి వచ్చారు. 1943 నుంచి సుమారు పన్నెండేళ్ళపాటు ఒక బ్రిటిష్ అడ్వర్టైజింగ్ కంపెనీలో పని చేశాక సినీ రంగంలో కాలు మోపారు. 1955లో పథేర్ పాంచాలీ సినిమాకు దర్శకత్వం వహించిన తరవాత దర్శకుడుగా దేశవిదేశాల్లో పేరు సంపాదించు కున్నారు. అంతకు ముందే కలకత్తా ఫిల్మ్ సొసైటీని స్థాపించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. 1949లో కలకత్తాకు వచ్చిన ప్రసిద్ధ ఫ్రెంచ్ దర్శకుడు ఝ్యా రెన్వార్ వెంట తిరిగి సమకాలీన సినిమా గురించి అవగాహన చేసుకున్నారు.

సంవత్సరానికి ఒక సినిమా చొప్పున అతను దర్శకత్వం వహించిన సినిమాలన్నీ ప్రపంచ ప్రసిద్ధిని పొందాయి. కొన్ని బెంగాలీ సాహిత్యం నుంచి తీసుకున్న కథలైతే కొన్ని స్వయంగా రాసుకున్నవి. సీరియస్ కళాఖండాలే కాక పిల్లల కోసం సాహసాలూ, హాస్యంతో కూడిన సినిమాలూ తీశారు. సున్నితమైన హాస్యం, వ్యంగ్యం, వాస్తవిక జీవిత చిత్రణ, అపూర్వం అనిపించే సినీ పరిభాష, కళా నైపుణ్యం అడుగడుగునా ఆయన సినిమాల్లో కనిపిస్తాయి. ప్రపంచంలోని ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లన్నీ ప్రత్యేకంగా అధ్యయనం చేసే దర్శకుల్లో రాయ్ ఒకరు. రవీంద్రుడి 'చారులతా' మొదలుకొని పిల్లల సినిమా 'గోపీ గాయేన్' వంటి జానపద చిత్రాలూ, హిందీలో ప్రేంచంద్ కథ ఆధారంగా 'శత్‌రంజ్ కే ఖిలాడీ', రవీంద్రనాథ ఠాకూర్ మీద అద్భుతమైన డాక్యుమెంటరీ ఒకటీ ఇలా ప్రతీ ఒక్కటీ కళాఖండం అనిపించేట్టుగా నిర్మించారు. ఆయనకు దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉండేది. తమ సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే, కేస్టింగ్, సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము - వంటివి కూడా ఆయనే చూసుకునేవారు.

రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్ఫై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలనచిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది.

కంప్యూటర్ ఫాంట్‌లు వ్యాప్తిలోకి రాకముందే రాయ్ బెంగాలీ అక్షరమాలలో కొత్త శైలులని ప్రవేశపెట్టారు. బెంగాలీలో అనేక కథలూ, వ్యాసాలూ, నవలలూ కూడా రాశారు. సైన్స్ ఫిక్షన్, డిటెక్టివ్ సాహిత్యం మొదలైన ప్రత్యేక విషయాల గురించి కథలు రాసి, ఫేలూ దా మొదలైన పాత్రలతో జైసల్మేర్ కోట నేపథ్యంతో 'షోనార్ కెల్లా' వగైరా సినిమాలు కూడా తీశారు.

బెంగాలీ సంస్కారాన్నీ, భారతీయతనూ ఒంట పట్టించుకుని ప్రపంచ స్థాయికి ఎదిగిన సత్యజిత్ రాయ్ ఏ ప్రక్రియను చేపట్టినా ప్రతిభా వంతంగా నిర్వహించ గలిగారు. తన చిన్నతనంలోనే ఆర్థర్ కోనన్ డాయిల్ డిటెక్టివ్ కథలనూ, ఎచ్.జి.వెల్స్ తదితరుల సైన్స్ ఫిక్షన్ సాహిత్యాన్నీ అభిమానించే వారు.

సత్యజిత్ రాయ్ పిల్లల కోసం "ఫెలూదా" అన్న డిటెక్టివ్ ని సృష్టించారు. 1965 మొదలుకుని 1994 దాకా 35 ఫెలూదా నవలలు రాసారు. ఇందులో – ఫెలూదా, అతని కజిన్ తపేష్, జటాయు అని పిలువబడు లాల్ మోహన్ గంగూలీ ప్రధాన పాత్రలు. వీరు ముగ్గురు కలిసి పరిష్కరించే సమస్యల సంకలనమే ఫెలూదా కథలు. ఇది కాక సత్యజిత్ రాయ్ ప్రొఫెసర్ శొంకు అన్న మరో పాత్రని కూడా సృష్టించి నవలలు రాసారు. బెంగాలీ పిల్లల సాహిత్యంలో ఈ రెండు పాత్రలకి ఓ విశిష్ట స్థానం ఉంది.

సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక "సందేశ్"ను చాలా ఏళ్ళు నిర్వహించాడు. అనేక అవార్డులు పుచ్చుకున్న రాయ్ 1992 లో ఆస్కార్ కూడా అందుకున్నారు.

40 ఏళ్ళు సినీరంగంలో ఓ వెలుగు వెలిగి, మరణించేందుకు 23 రోజుల ముందు ఆ పురస్కారాన్ని స్వీకరించి, ఆస్కార్ పురస్కాన్ని అందుకున్న తొలి భారతీయునిగా, ఆపైన భారతరత్న పురస్కారం పొందిన తొలి చలనచిత్ర రంగ ప్రముఖునిగా నిలిచారు. సత్యజిత్ రాయ్ మరణానంతరం భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆయన పై ఓ స్టాంపును విడుదల చేసింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# అంకెల గారడీలో ఆదివాసీ అస్తిత్వం!

## నాయక పోడుల ఉనికిపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక వర్గం అభివృద్ధి చెందాలన్నా, వారికి రాజ్యాంగ ఫలాలు అందాలన్నా ప్రాథమిక ప్రాతిపదిక 'జనాభా గణాంకాలు'. కానీ, తెలంగాణలో రెండో అతిపెద్ద గిరిజన తెగగా ఉన్న 'నాయక పోడు'ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు ఆ జాతి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. క్షేత్రస్థాయిలో సుమారు 7 లక్షలకు పైగా ఉన్న నాయక పోడు జనాభాను కేవలం 3,81,276 కి పరిమితం చేయడం అంటే, దాదాపు సగానికి పైగా జనాభాను అధికారిక రికార్డుల్లో అదృశ్యం చేయడమే. ఇది కేవలం ఒక సాంకేతిక పొరపాటో, గణాంకాల గందరగోళమో కాదు... ఒక ప్రాచీన ఆదివాసీ జాతికి జరుగుతున్న చారిత్రక అన్యాయం.**

తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల సామాజిక, ఆర్థిక వికాసానికి జనాభా లెక్కలే వెన్నెముక. ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, సీరియల్ నెంబర్ 6 కింద ఉన్న గోండు, నాయక పోడు, కోయతుర్, రాజ్ గోండు వంటి నాలుగు ప్రధాన తెగలు కలిపి మొత్తం 3,81,276 జనాభాతో (10.29 శాతం) ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే, ఈ గణాంకాల్లోని అంతర్గత విభజనను లోతుగా పరిశీలిస్తే నాయక పోడులకు జరుగుతున్న అన్యాయం స్పష్టమవుతోంది. వివిధ సామాజిక సర్వేలు మరియు ఆదివాసీ సంఘాల లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఈ తెగ జనాభా ఒక్కటే 7 లక్షల మార్కును దాటినప్పటికీ, నాలుగు తెగలను కలిపి కూడా కేవలం 3.81 లక్షలుగానే చూపడం వెనుక ఉన్న మతలబు ఏమిటో ప్రభుత్వమే



సమాధానం చెప్పాలి.

జిల్లాల వారీగా గల్లంతైన జనాభా
ప్రభుత్వ గణాంకాలు కేవలం ఐదు జిల్లాలకే పరిమితమై ఉండటం గమనార్హం. ఆదిలాబాద్ (1,41,598), ఆసిఫాబాద్ (75,312), నిర్మల్ (35,938), నిజామాబాద్ (18,885) మరియు భూపాలపల్లి (14,774) జిల్లాల్లో మాత్రమే నాయక పోడుల ఉనికిని ప్రభుత్వం గుర్తించింది. ఈ ఐదు జిల్లాలను మినహాయిస్తే రాష్ట్రంలోని మిగిలిన 28 జిల్లాల్లో అసలు నాయక పోడులు లేరా? అనే సందేహం కలుగుతోంది. ములుగు, వరంగల్, ఖమ్మం, భద్రాచలం, జగిత్యాల, కరీంనగర్, మహబూబాబాద్ వంటి జిల్లాల్లో వేల సంఖ్యలో నాయక పోడు కుటుంబాలు నివసిస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా కొండపోడు వ్యవసాయం చేస్తూ, తమదైన సంస్కృతిని కాపాడుకుంటున్న ఈ తెగ జనాభాను ఏ ప్రాతిపదికన విస్మరించారో అర్థం కాని పరిస్థితి. ఇక్కడ వారిని ఏ తెగ కింద లెక్కించారు? లేక వారిని ఇతర తెగలలో కలిపి చూపిస్తున్నారా? అన్న అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి.

ఇతర తెగలలో విలీనం -- అస్తిత్వ ముప్పు
నాయక పోడుల జనాభాను ఇతర ఆదివాసీ తెగల్లో కలిపి చూపడం వల్ల వారి ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపు ప్రమాదంలో పడుతోంది. ప్రతి ఆదివాసీ తెగకు ఒక ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలు, దైవారాధన, సామాజిక కట్టుబాట్లు ఉంటాయి. నాయక పోడుల జనాభాను ఇతర తెగల్లో విలీనం చేయడం ద్వారా వారి స్వయంప్రతిపత్తి కలిగిన అస్తిత్వాన్ని ప్రభుత్వం చెరిపివేస్తోంది. ఇది కేవలం జనాభా లెక్కల తగ్గింపు మాత్రమే కాదు, ఒక తెగ యొక్క ఉనికిని కాలరాయడమే. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో తమ జనాభా ఎక్కువగా ఉందని డామినేట్ చేస్తున్న వర్గాల వల్ల నాయక పోడులు సామాజికంగా ఒంటరి అవుతున్నారు. తప్పుడు గణాంకాలు ఈ ఆధిపత్య పోరాటాలను మరింత పెంచి, నాయక పోడుల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.

**రిజర్వేషన్లు మరియు రోస్టర్ విధానంపై ప్రభావం**

జనాభా లెక్కల్లో జరిగే ఈ తప్పులు నేరుగా నిరుద్యోగ యువత మరియు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయి.
లి?విద్యా, ఉద్యోగ అవకాశాలు:లి రాజ్యాంగం ప్రకారం జనాభా నిష్పత్తిలోనే రిజర్వేషన్లు దక్కాలి. 7 లక్షల జనాభా ఉన్న చోట 3 లక్షల పైచిలుకే చూపిస్తే, వారికి దక్కాల్సిన అవకాశాల్లో సగానికి పైగా కోత పడుతుంది.
లి?రోస్టర్ విధానం:లి ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో, పదోన్నతుల్లో రోస్టర్ పాయింట్లు జనాభా నిష్పత్తిపై ఆధారపడి ఉంటాయి. తప్పుడు లెక్కల వల్ల నాయక పోడు అభ్యర్థులు తమకు రావాల్సిన సీట్లను, ఉద్యోగాలను శాశ్వతంగా కోల్పోయే ముప్పు పొంచి ఉంది.

సంక్షేమ పథకాలు:లి ఎస్టీ ఉప ప్రణాళిక (ట్రైబ్‌) కింద కేటాయించే నిధులు మరియు జిల్లా స్థాయి సంక్షేమ పథకాలు అన్నీ అంకెల ఆధారంగానే మంజూరవుతాయి. జిల్లాల వారీగా జనాభాను గుర్తించకపోతే ఆయా ప్రాంతాల్లోని నాయక పోడులకు ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయం అందదు.

ప్రభుత్వ బాధ్యత - తక్షణ చర్యలు
ఇప్పటికే నాయక పోడు ప్రతినిధులు అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వేలు శాస్త్రీయంగా లేవని, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలను అధికారులు విస్మరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎస్టీ కమిషన్‌ను కలిసి తమ నిరాశన వ్యక్తం చేస్తామని నాయక పోడు ప్రతినిధులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి వాస్తవాలను గ్రహించాలి.

పారదర్శక సర్వే:లి వివాదాస్పదంగా మారిన జిల్లాలలో తక్షణమే పారదర్శకమైన మరియు శాస్త్రీయమైన 'రీ-సర్వే' నిర్వహించాలి.

ఉప తెగల గుర్తింపు:లి సీరియల్ నెంబర్ 6 లోని ఇతర తెగలతో కలపకుండా నాయక పోడు జనాభాపై స్పష్టమైన గణాంకాలు వెల్లడించాలి.

ఎస్టీ కమిషన్ జోక్యం:లి రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఈ వ్యవహారాన్ని గంభీరంగా పరిగణించి, ఆదివాసీ తెగలకు జరగబోయే అన్యాయాన్ని అడ్డుకోవాలి.
ఒక తెగ యొక్క జనాభాను తక్కువగా చూపడం అంటే ఆ తెగ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే. తెలంగాణలో రెండో అతిపెద్ద ఎస్టీ తెగకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని సరిదిద్దకపోతే, అది సామాజిక న్యాయానికే మాయని మచ్చగా మిగిలిపోతుంది. నాయక పోడులు అడుగుతున్నది కేవలం వారి ఉనికిని గుర్తించమని మాత్రమే. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వాస్తవ జనాభాను రికార్డుల్లో నమోదు చేయాలి. లేనిపక్షంలో, అస్తిత్వం కోసం వారు చేసే పోరాటం ఉధృతమయ్యే అవకాశం ఉంది. ప్రజాస్వామ్యంలో ఏ ఒక్కరి హక్కు కూడా గణాంకాల గారడీ వల్ల గల్లంతు కాకూడదని పాలకులు గుర్తించాలి

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**



# నిమ్మ తొక్కతో ఇంట్లో..
# ఈ పనులు చేసి డబ్బు ఆదా చేయొచ్చు..!

*వంట పాత్రలపై పేరుకుపోయిన మొండి జిడ్డును వదిలించడానికి నిమ్మ తొక్క బేకింగ్ సోడా మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది. బేకింగ్ సోడాపై కొన్ని చుక్కల నిమ్మరసం పిండి, ఆ మిశ్రమాన్ని పాత్రలపై రాసి 10 నిమిషాల తర్వాత అదే తొక్కతో రుద్దితే జిడ్డు మాయమవుతుంది. అలాగే, నల్లగా మారిన ఇత్తడి విగ్రహాలు లేదా రాగి పాత్రలను మెరిపించడానికి నిమ్మ తొక్కపై కొద్దిగా ఉప్పు చల్లి రుద్దండి. ఖరీదైన పాలిష్‌లు లేకుండానే అవి కొత్తవాటిలా మెరిసిపోవడం మీరు గమనిస్తారు. చివరగా గోరువెచ్చని నీటితో కడిగితే చాలు.*





**కుక్కర్ మరకలు తొలగించే 'సోకింగ్' పద్ధతి**

ప్రెషర్ కుక్కర్ లోపల లేదా టీపాట్‌ల అడుగున ఏర్పడే తెల్లటి మరకలను రుద్ది వదిలించడం కష్టమైన పని. అటువంటి సందర్భాలలో మురికి పాత్రలో నీరు పోసి, అందులో 2-3 నిమ్మ తొక్కలను వేసి 5-10 నిమిషాల పాటు మరిగించాలి. నిమ్మరసం నీటిలో కరిగి లోపలి మురికిని మెత్తబరుస్తుంది. ఆ తర్వాత పాత్రను తేలికగా రుద్దితే లోపలి భాగం తళతళలాడుతుంది. ఈ పద్ధతి వల్ల మీ శ్రమ తగ్గడమే కాకుండా పాత్రలు కూడా సురక్షితంగా ఉంటాయి.

**సహజసిద్ధమైన మల్టీ-పర్పస్ క్లీనర్ స్ప్రే**

నిమ్మ తొక్కలను వెనిగర్‌తో



కలిపి ఒక శక్తివంతమైన నేచురల్ క్లీనర్‌ను తయారు చేసుకోవచ్చు. ఒక స్ప్రే బాటిల్‌లో సమాన పరిమాణంలో వెనిగర్ నీటిని తీసుకుని, అందులో నిమ్మ తొక్కలను వేసి 2-3 రోజులు పక్కన పెట్టాలి. ఈ ద్రవాన్ని కిచెన్ కౌంటర్‌టాప్‌లు, సింక్ డ్రెయిన్‌లు టైల్స్‌పై స్ప్రే చేసి తుడుచుకోవచ్చు. ఇది కేవలం శుభ్రపరచడమే కాకుండా, రసాయనాల వాసన లేకుండా మీ వంటగదిని నిమ్మకాయ సువాసనతో తాజాగా ఉంచుతుంది. నిమ్మ తొక్కలను పారేయకుండా ఇలా ఉపయోగించడం వల్ల డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, మీ ఇల్లు రసాయన రహితంగా మారుతుంది. పర్యావరణానికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది

## ఈ నెల చివరి వరకు ఇంటిపన్నులో 5 శాతం రిబేట్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..
### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, (సింగిడి):** ఇంటి పన్ను వసూళ్లలో రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిబేట్ ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లలో 5 శాతము రిబేట్ ఏర్పాటు చేయగా, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజల సహాయ సహకారాలతో ఇప్పటి వరకు స్థానిక మున్సిపాలిటీలో కోటి 42లక్షల రూపాయలు చెల్లించారని, రిబేట్ 5 శాతం సద్వినియోగం చేసుకోని, వారు ఈ నెల చివరి వరకు ఇంటి పన్ను చెల్లించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణీ, వార్డ్ ఆఫీసర్స్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ కట్టుబాటు కొనసాగుతుంది



### నగర బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చల్ల హరిశంకర్

**కరీంనగర్, (సింగిడి):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చింతకుంటలో పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ గులాబీ జెండాను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు.
తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం స్థాపించబడిన టిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ పదేళ్ల పాటు అభివృద్ధిని ముందంజలో నడిపించారని, ప్రజలు మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా చూడాలని ఆశిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారికి అండగా నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ఈ పార్టీని తమ ఇంటి పార్టీగా భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుగ్గిళ్ళ జయశ్రీ, నలువాల పుష్పలత-రవీందర్, అలీ, గడ్డి ప్రదీప్, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, గంగాధర చందు, మీర్ సౌకత్ అలీ, బొంకూరి మోహన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం త్యాగరాయ శెట్టి

### నేడు పిట్టి త్యాగరాయ శెట్టి వర్ధంతి

**మద్రాసులోని టి.నగర్ పేరు తెలియని వారుండ రేమో. భారత స్వాతంత్ర్యం సాధించడానికి మ్నుందు , మద్రాస్ ప్రెసిడెన్సీగా, 1947 ఆగస్టు 15 న మద్రాస్ ప్రావిన్స్ గా, 1950 జనవరి 26 న భారత ప్రభుత్వం దీనిని మద్రాస్ రాష్ట్రంగా ఏర్పాటు చేయబడింది.**

1950 లో రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో, ప్రస్తుత తమిళనాడు మొత్తం, కోస్తా ఆంధ్ర, రాయలసీమ, ఉత్తర కేరళలోని మలబార్ ప్రాంతం, దక్షిణ కేరళ లోని బళ్లారి ఇందులో భాగంగా ఉండేవి. 1857నాటికి మద్రాసు, కలకత్తా, బొంబాయిలో విశ్వవిద్యాలయాలను ఇంగ్లీషు వారు స్థాపించారు. పాలనా వ్యవహారాలు, రాజకీయ కార్యకలాపాలకు మదరాసు కేంద్రంగా ఉండడం తెలుగు ప్రాంతం అధికంగా మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగం కావడం, సాహిత్యం, సినిమా తదితర రంగాలకు మదరాసు ప్రాంతంతో విడదీయరాని సంబంధం ఉండేది. అందుకేనేమో నాటి అపరాధ పరిశోధన రచనలలో (డిటెక్టివ్ నవలలు) మదరాసు, టి.నగర్ ఎక్కువగా చోటు చేసుకునేది. సినీ పరిశ్రమ కేంద్ర స్థానమైన మదరాసులో దక్షిణాది సినీ తారల సినీ తారల చిరునామాలకు సుపరిచిత మైన పేరు టి. నగర్. ఆ పేరు ఎలా వచ్చిందో నేటితరం చాలా మందికి తెలియదు. టి.నగర్ అంటే త్యాగరాయ నగర్. జస్టిస్ పార్టీ తొలి అధ్యక్షులు, మద్రాసు మాజీ మేయర్ సర్ పిట్టి త్యాగరాయ శెట్టి పేరు మీద వెలసినదే టి. నగర్.



త్యాగరాయ శెట్టి మద్రాస్ నగరంలో ఎగత్తూర్ లో 27-4-1852 ఎప్రిల్ 27న న తెలుగు సంపన్న దేవాంగ కుటుంబంలో జన్మించిన చేనేత ముద్దు బిడ్డ. స్వాతంత్ర్యానికి పూర్వమే మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని నైతిక విలువలకు కట్టుబడి తిరస్కరించిన వీరిది మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. త్యాగాలతో నైతిక విలువలతో జీవితమంతా ప్రజా సేవలోనే గడిపిన త్యాగశీలి. త్యాగరాయ శెట్టి గారు ప్రసిద్ధ న్యాయవాది, ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప రాజకీయ వేత్త , మూడు రంగాలను చక్కగా సమన్వయం చేసుకుంటూ ప్రజాసేవలో పునీతులు అయ్యారు.
మద్రాస్ నగరంలోనే ప్రాథమిక మరియు ఉన్నత విద్యనభ్యసించి 1873 లో న్యాయ శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

1882 నుండి1922 వరకు 40 సంవత్సరాల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కార్పోరేషన్ మెంబర్ గాను చివర మూడు సవంత్సరాలు మేయర్ గాను అత్యంత సమర్థవంతంగా, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేశారు.

విద్య అభివృద్ధి కొరకు 1897 లో నార్త్ మద్రాస్ హిందూ హైస్కూల్ స్థాపించారు. అంచెలంచెలుగా అభివృద్ధి చెంది1950 నాటికి త్యాగరాయ కళాశాలగా రూపు దిద్దుకుంది. సౌత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపకుల్లో ఒకరు. 1910 నుండి 1921 వరకు ప్రెసిడెంట్ గా పని చేశారు. 1919 లో దివాన్ బిరుదుతో పాటు 1921లో సర్ బిరుదు వరించింది.

త్యాగరాయ శెట్టి మొదట కాంగ్రెస్ వాది. క్రియాశీలక నాయకులు. తరువాత జస్టిస్ పార్టీ కి మొదటి అధ్యక్షులు. మరణించే వరకు జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. పెరియార్ రామస్వామి నాయకర్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడయ్యాక జస్టిస్ పార్టీని పేరు మార్చి "ద్రవిడ కజగం"గా మార్చారు. అందులోంచే డియంకె, అన్నా డియంకె పుట్టాయి. జస్టిస్ పార్టీ ఆశయాలకు , ద్రవిడ కజగం, డియంకె, అన్నా డియంకె లకు స్ఫూర్తిదాత త్యాగరాయ శెట్టి.

బడుగు బలహీన, అట్టడుగు వర్గాల శ్రేయస్సు లక్ష్యంగా, పెత్తందారీ ఆధిపత్యాన్ని నిరసిస్తూ సి.నటేషన్ మొదలియార్, డాక్టరు టి.ఎం. నాయర్ మరి 30 మంది, ప్రముఖులతో కలిసి జస్టిస్ పార్టీని స్థాపించారు.

1920 లో అయన నాయకత్వం లోనే జస్టిస్ పార్టీ 98 సీట్లకు గాను 63 సీట్లు గెలిచి, అఖండ విజయం విజయం సాధించింది. మద్రాస్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా త్యాగరాయ శెట్టిని నాటి మద్రాస్ ప్రెసిడెన్సి గవర్నర్ వెల్లింగ్టన్ ఆహ్వానించారు. అయితే త్యాగరాయ శెట్టి నైతిక విలువలకు కట్టుబడి రాజకీయ పార్టీ అధిపతి క్యాబినెట్ లోను కూడా పదవిలో ఉండకూడదన్న "నైతిక కారణంగా" నిరాకరించారు.


దక్షిణాది ప్రజలు ఆదరించి అభిమానించే ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు. జీవితమంతా చేనేత ఉద్యమాలకు చేనేత సంఘాలకు చేనేత విద్యార్థులకు విరివిగా విరాళాలు ఇచ్చి సహాయం చేసి, చేనేతను ప్రోత్సహించారు.
సర్ పిట్టి త్యాగరాయ శెట్టి ఏప్రిల్ 28,1925 న తుది శ్వాస విడిచారు. 40 సంవత్సరాల వీరి నిస్వార్థ సేవకు గుర్తింపుగా కార్పొరేషన్ కార్యాలయం ముందు త్యాగరాయ శెట్టి విగ్రహం ప్రతిష్ఠించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# హల్వాతో బోర్ కొట్టిందా? ఇలా ట్రై చేయండి..

కావలసిన పదార్థాలు:

1 కప్పు బొంబాయి రవ్వ
2 కప్పుల పాలు
1 కప్పు పంచదార
1 కప్పు దేశీ నెయ్యి
1/2 టీస్పూన్ యాలకుల పొడి
జీడిపప్పు, బాదం, పిస్తా (తరిగినవి)



తయారీ విధానం..
మొదటగా ఒక గిన్నెలో బొంబాయి రవ్వను తీసుకుని, పాలు పోసి బాగా కలపాలి. దీనిని కనీసం ఒకటి నుండి రెండు గంటల పాటు నాననివ్వాలి. ఇలా చేయడం వల్ల రవ్వ పాలను పీల్చుకుని ఉబ్బుతుంది. ఆ తర్వాత మందపాటి అడుగు ఉన్న బాణలిలో నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో పంచదార వేసి తక్కువ మంట మీద కలుపుతూ ఉండాలి. పంచదార పూర్తిగా కరిగి, లేత గోధుమ రంగులోకి (ఝుతీఝుఎవశ్రీఅఓవ) మారిన వెంటనే, ముందుగా పాలలో నానబెట్టుకున్న రవ్వ మిశ్రమాన్ని ఇందులో కలపాలి.

రవ్వను కలిపినప్పుడు మిశ్రమం మొదట గట్టిగా అనిపించినా, కలుపుతూ ఉంటే నెయ్యిలో కలిసి మెత్తబడుతుంది. మధ్యస్థ మంట మీద నిరంతరం కలుపుతూ ఉంటే, అంచుల నుండి నెయ్యి వేరుపడి హల్వా గరుకుగా మారుతుంది. చివరిగా యాలకుల పొడి, డ్రై ఫ్రూట్స్ వేసి రెండు నిమిషాలు ఉంచి స్టవ్ ఆపివేయాలి. పంచదారను మరీ ఎక్కువగా మరిగిస్తే చేదు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి రంగు మారగానే రవ్వ కలపడం ముఖ్యం. నెయ్యిని ఉదారంగా వాడటం వల్ల హల్వాయి స్టైల్ రుచి వస్తుంది. సాధారణ హల్వా కంటే భిన్నమైన ఆకృతి, క్యారమెల్ సువాసన మఖండీ హల్వాను ప్రత్యేకంగా చేస్తాయి. ఈ కొత్త రెసిపీతో మీ ఇంటిల్లిపాదికీ తీపి గుర్తులను అందించండి.



# ఎస్‌బీఐలో కేవలం రూ.1 లక్ష డిపాజిట్ చాలు

### రూ.42,524 వడ్డీ.. అద్భుతమైన స్కీమ్

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశపు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అతిపెద్ద కస్టమర్ బేస్‌ను కలిగి ఉండటమే కాకుండా, దేశవ్యాప్తంగా అత్యంత విస్తృతమైన శాఖల నెట్‌వర్క్‌ను కూడా కలిగి ఉంది.**




దేశంలోని ఈ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీణ) పథకాల ద్వారా తన కస్టమర్లకు ఆకట్టుకునే రాబడులను అందిస్తోంది. ఈ ప్రభుత్వ రంగ బ్యాంకు ప్రస్తుతం తన కస్టమర్ల ఎఫ్‌డీ ఖాతాలపై 3.05% నుండి 7.15% వరకు బంపర్ వడ్డీ రేట్లను అందిస్తోంది. ఇక్కడ కేవలం రూ.1 లక్ష డిపాజిట్‌పై రూ.42,524 వరకు స్థిర వడ్డీ రాబడిని అందించగల ఒక నిర్దిష్ట ఎస్‌బిఐ ఎఫ్‌డీ పథకాన్ని పరిశీలిద్దాం.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కనీసం 7 రోజుల నుండి గరిష్టంగా 10 సంవత్సరాల కాలపరిమితితో ఎఫ్‌డీ ఖాతాను తెరవవచ్చు. ౣదీ× 7-రోజుల ఖీణ పథకాలపై 3.05% నుండి 3.65% వరకు; 46 నుండి 179 రోజుల కాలపరిమితి గల పథకాలపై 4.90% నుండి 5.50% వరకు; అలాగే 180 నుండి 210 రోజుల కాలపరిమితి గల పథకాలపై 5.65% నుండి 6.25% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. అంతేకాకుండా, ఈ ప్రభుత్వ రంగ బ్యాంకు 5 నుండి 10 సంవత్సరాల కాలపరిమితి గల ఎఫ్‌డీ ఖాతాలపై 6.05% నుండి గరిష్టంగా 7.15% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది.

ఒక సాధారణ పౌరుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో వారికి మొత్తం రూ.1,35,018 లభిస్తుంది. ఇందులో రూ.35,018 వడ్డీ భాగం ఉంటుంది. మీరు సీనియర్ సిటిజన్ అయి ఉండి, ౣదీ× 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ.1,41,826 లభిస్తుంది. ఇందులో రూ.41,826 వడ్డీ ఉంటుంది. అదేవిధంగా మీరు సూపర్ సీనియర్ సిటిజన్ అయి ఉండి ఎస్‌బీఐ 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ.1,42,524 లభిస్తుంది. ఇందులో రూ.42,524 వడ్డీ ఉంటుంది.

## 8 శాతం పతనమై కోలుకున్న పేటీఎం షేర్లు!




పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు నేడు భారీగా పతనమయ్యాయి. పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రద్దు చేసిన నేపథ్యంలో ఆ ప్రభావం సంస్థ షేర్లపై కనిపించింది. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ స్టాక్ ఓ దశలో 8 శాతానికి పైగా పతనమై తర్వాత కోలుకుంది.

మార్కెట్ ప్రారంభమైన కాసేపటికే




పేటీఎం షేరు విలువ ఎన్ఎస్ఈ సూచీలో దాదాపు 8.38 శాతానికి పైగా పడిపోయి రూ.1,051.10కి చేరింది. సెన్సెక్స్‌లో సైతం 8.37 శాతం మేర క్షీణించి రూ.1,051కు చేరుకొని ఆపై కోలుకుంది. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఒక శాతం నష్టంతో రూ.1,127.85 వద్ద కదలాడుతోంది. అయితే, ఆర్‌బీఐ పేమెంట్స్ బ్యాంకింగ్ లైసెన్స్ రద్దు చేసినప్పటికీ ఆర్థికంగా తమ కంపెనీపై అది ఏలాంటి ప్రభావం చూపబోదని వన్97 కమ్యూనికేషన్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది.

## చమురు షాక్ తప్పదు.. గోల్డ్‌మన్ శాక్స్



ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్ కూడా చమురు ధరలు నాలుగో త్రైమాసికానికి పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. బ్రెంట్ 90 డాలర్ల వద్ద, డబ్ల్యూటీఐ 83 డాలర్ల వద్ద ఉండొచ్చని పేర్కొంది. పశ్చిమాసియాలో చమురు ఉత్పత్తి తగ్గొచ్చని తెలిపింది. దీనికితోడు శుద్ధి చేసిన చమురు ఉత్పత్తుల ధరలు భారీగా ఉండటం కూడా అధిక ధరకు ఓ కారణమని పేర్కొంది. పశ్చిమాసియా సంక్షోభానికి షాకులు తోడవుతాయని వెల్లడించింది.

**పెరిగిన ధరలు:** ముడి చమురు ధరలు మళ్లీ పెరిగాయి. నేడు బ్రెంట్ క్రూడ్ ధర 2 శాతం ఎగబాకి 107.49 డాలర్లకు చేరింది. ఏప్రిల్ తర్వాత ఇదే అత్యధిక ధర. ఇక అమెరికాకు చెందిన వెస్ట్ టెక్సస్ ఇంటర్మీడియట్ కూడా 1.77 డాలర్లు ధర పెరిగి 96.17 డాలర్ల వద్దకు చేరింది.

**లాభాల్లో దేశీయ మార్కెట్ సూచీలు**
దేశీయ మార్కెట్ సూచీలు ఈ వారం లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఉదయం 9.19 గంటల సమయంలో సెన్సెక్స్ 392 పాయింట్లు పెరిగి 77,056 వద్ద, నిఫ్టీ 126 పాయింట్లు పెరిగి 24,024 వద్ద ట్రేడవుతున్నాయి. ఇక డాలర్‌తో రూపాయి మారకం విలువ 11 పైసలు పడిపోయి రూ. 94.27 వద్ద ట్రేడవుతోంది.

## లాభాల్లో ముగిసిన సూచీలు.. 24 వేల ఎగువకు నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అమెరికా-ఇరాన్ మలి విడత చర్చలపై మళ్లీ ఆశలు చిగురించడంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు పరుగులు తీశాయి. హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు అమెరికా ముందు ఇరాన్ కొన్ని ప్రతిపాదనలు ఉంచిందన్న వార్తలతో సెంటిమెంట్ బలపడింది. ముఖ్యంగా ఫార్మా, రియల్టీ, ఐటీ స్టాక్స్ రాణించడం కలిసొచ్చింది. దీంతో నిఫ్టీ మళ్లీ 24 వేల ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 76,856.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,664.21) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 77,420.04 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 639.42 పాయింట్ల లాభంతో 77,303.63 వద్ద ముగిసింది. నిఫ్టీ 194.75 పాయింట్ల లాభంతో 24,092.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.18గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, రిలయన్స్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా స్టాక్స్ లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4702 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## అంత్యక్రియల పథకం ఆలస్యంపై ఆందోళన

మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

కార్యాలయంలో ఫర్నీచర్ ధ్వంసం



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రూపాయికే అంత్యక్రియలు" పథకం అమలులో ఆలస్యం జరుగుతుందని ఆరోపిస్తూ మేయర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. నగరంలోని 35వ డివిజన్‌కు చెందిన కొండబీద వెంకటేశం అనారోగ్యంతో మృతిచెందగా, పేద కుటుంబానికి చెందిన ఆయనకు పథకం ద్వారా దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఉదయం 5 గంటలకే సమాచారం ఇచ్చినా అధికారులు స్పందించలేదు. దీంతో మాజీ ఉపమేయర్ గుగ్గిళ్లపు రమేష్ ఆర్థిక సహాయం అందించగా, స్థానికులు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. తమ వినతిని పట్టించుకోకపోవడంపై ఆగ్రహంతో కొందరు పౌరసేవల కార్యాలయంలోకి వెళ్లి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో మాజీ ఉపమేయర్ పాల్గొనడం వివాదాస్పదమైంది. ఘటనపై స్పందించిన మేయర్, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకుని సంబంధిత ఉద్యోగిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై విద్యార్థుల ఆందోళన

జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం.. బకాయిలు విడుదల వరకు పోరాటం కొనసాగింపు

బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్



**కరీంనగర్, (సింగిడి):** రాష్ట్రంలో సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, విద్యా శాఖలో సమీక్షలు జరగడం లేదని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ విషయం ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్వీ ఉద్యమం, ఫీజు బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ధ్యాన మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్, సీనియర్ నాయకులు అరె రవి గౌడ్, గంగాధర చందు, వడ్లకొండ పరుశరాములు, శ్రీకాంత్, విక్రమ్, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి వారం గడువు

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం



**కరీంనగర్, (సింగిడి):** జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల నుండి 226 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అందిన ప్రతి దరఖాస్తును వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా పెండింగ్‌లో ఉన్న శాఖలను గుర్తించి, వాటిని త్వరితగతిన క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సంబంధిత శాఖలకు పంపడంలో ఆలస్యం జరిగినా, ఆన్లైన్‌లో పరిశీలించి వేగంగా పరిష్కారం చూపాలని చెప్పారు. ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యల గురించి దరఖాస్తుదారులకు తప్పనిసరిగా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు..

కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు 10 మంది విద్యార్థుల అర్హత.. విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలకు చెందిన 10 మంది విద్యార్థులు కేంద్రీయ విశ్వవిద్యాలయా లలో పీజీ అడ్మిషన్లు పొందేందుకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ బి.రమేష్ తెలిపారు. ఇటీవల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన కేంద్రీయ విశ్వవిద్యాలయాల పీజీ ఉమ్మడి అర్హత పరీక్షకు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో కేరీర్ గైడెన్స్ సెల్ విభాగం ఆధ్వర్యంలో బి ఏ, బీఎస్సీ తృతీయ సంవత్సర విద్యార్థులు హాజర య్యారు. వారిలో పీజీ వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం, అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగాలలో పీజీ అడ్మిషన్లు పొందేందుకు అర్హత సాధించారు. కాగా ఉమ్మడి ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన పి. కావేరి బి ఏ, ఎస్.కె జరీనా బి జెడ్ సి, సిహెచ్. శైలజ (బి జెడ్ సి), పి. రమ్యశ్రీ బి జెడ్ సి), ఎం చందన (డైరీ సైన్స్ ), ఎం చిత్ర (డైరీసైన్స్ ), ఆర్ స్రవంతి (బిజెడ్‌సి), కె దీపిక బిజెడ్‌సి ), సిహెచ్ చందన (బి జెడ్ సి), పి వంశీ (ఎంపీసీ ఎస్) లను ప్రిన్సిపాల్, అధ్యాపకులు పుష్పగుచ్ఛం, మెమెంటోలతో అభినందించారు. ఈసందర్భంగా కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళా శాల నుంచి పది మంది విద్యార్థులు కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో పీజీ అడ్మిషన్లకు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేరీర్ గైడెన్స్ సెల్ సమన్వ య కర్త అసోసియట్ ప్రొఫెసర్ డాక్టర్ శామల, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డా.కె. గణేష్, అధ్యాపకులు డా.కె. మాధవి, ఉమాకిరణ్, డా.సి. రాజకుమార్, డా. ఎంబాడి రవి, పి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్ మమత, డా.పి.సుష్మ , డా.పి. రవి ప్రకాశ్ రావు, డా. ఎన్. శ్రీనివాస్, ప్రశాంత్, సాయికుమార్, అనూష, అరుణ్ రాజ్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జికి సన్మానం




**మెట్ పల్లి (సింగిడి)::** మెట్‌పల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో గత మూడు సంవత్సరాలుగా జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించిన నరం అరుణ్ కుమార్ బదిలీపై ఆమనగల్ మండలం, రంగారెడ్డి జిల్లాకు వెళ్తుండగా మెట్‌పల్లి బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మిరెడ్డి లింగారెడ్డి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. తన పదవీకాలంలో నరం అరుణ్ కుమార్ కేసుల వేగవంతమైన పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పి.ఎల్.సీ, లోక్ అదాలత్‌ల ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం అందేలా సేవలందించారని కొనియాడారు. రాజీ మార్గాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కాలేజీ దొంగతనం
# కేసు ఛేదించిన పోలీస్‌లు

పాత నేరస్తుడు అరెస్ట్

రూ. 5 లక్షల నగదు 10 గ్రాముల బంగారం స్వాధీనం

టూ టౌన్ పోలీసుల వేగవంతమైన చర్య




**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ టూ టౌన్ పోలీసులు శ్రీ చైతన్య కాలేజీలో జరిగిన దొంగతనం కేసును ఛేదించి, పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్ (32)ను అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి రూ. 5 లక్షల నగదు, సుమారు 10 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, దుర్శెడ్ గ్రామానికి చెందిన యుగేందర్ గతంలో అనేక దొంగతన కేసుల్లో నిందితుడిగా ఉండి, పీడీ చట్టం కింద జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుండి విడుదలైన తర్వాత కూడా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో, ఈ నెల 26వ తేదీ తెల్లవారుజామున మంకమ్మతోటలోని శ్రీ చైతన్య కాలేజీ కార్యాలయంలోకి తాళాలు పగులగొట్టి ప్రవేశించాడు. అక్కడ బీరువాలో ఉంచిన రూ. 5 లక్షల నగదు, బంగారు గొలుసును దొంగిలించి తన ఇంటి వెనుక దాచిపెట్టాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి ఆధ్వర్యంలోని పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని చూపిన ప్రదేశం నుండి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా, యుగేందర్ గతంలో చింతకుంట ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ దొంగతనానికి పాల్పడినట్టు అంగీకరించాడు. నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. సమయానికి స్పందించి నిందితుడిని పట్టుకుని సొత్తును రికవరీ చేసిన పోలీసు బృందాన్ని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ప్రధానమంత్రి లక్ష్యం

మహిళా సంఘాలకు 'ఉద్యమ్ నమోదు'పై అవగాహన సదస్సు

మహిళల పారిశ్రామిక అభివృద్ధికి ఎంఎస్ఎంఈ పథకాల వినియోగం అవసరం

డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు



**కరీంనగర్, (సింగిడి)::** కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతి ఆడిటోరియంలో మహిళా సంఘాల సభ్యులకు ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు సంకల్పిస్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికా రత కోసం ఎంఎస్ఎంఈ పథకాల ద్వారా రాయితీలు అందిస్తున్నదని చెప్పారు. ఈ పథకం కింద రూ.10 లక్షల వరకు రుణాలు, వాటిపై 35 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని వివరించారు. బ్యాంకు రుణాల కోసం 'ఉద్యమ్ నమోదు' తప్పనిసరి అని, మహిళలు ఈ ప్రక్రియను పూర్తి చేసి అవకాశాలను వినియో గించుకోవాలని సూచించారు. ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నది ప్రధానమంత్రి ఆశయమని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే అనేక మంది మహిళలు వ్యాపార రంగంలో రాణిస్తున్నారని తెలిపారు. మహిళ ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్లు బండారి వేణు, సాధవేని సుజాత-శ్రీనివాస్, మెప్మా పిడి సరూప రాణి, బిఎంసీ శ్రీవాణి, టీఎంసీ మానస, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, మున్సిపల్ అధికారులు, పెద్ద ఎత్తున మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి: బిఆర్ఎస్




**హుస్నాబాద్, (సింగిడి)::** వడదెబ్బతో మృతి చెందిన రైతు నమిలికొండ ఓదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హుస్నాబాద్ ఆర్డీవో రామమూర్తికి వినతిపత్రం సమర్పించారు. హుస్నా బాద్‌లోని ఆరెపల్లికి చెందిన రైతు ఓదయ్య తాను పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని కొనుగోలు కేంద్రానికి వెళ్లారు. అక్కడ వారం రోజుల పాటు వేచి ఉన్న క్రమంలో, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆయన వడదె బ్బకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ ఫలితం లేక ఓదయ్య మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ఓదయ్య మరణంతో ఆ కుటుంబం వీధిన పడిందని, ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసర మైన కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతి నిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జు నరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. అన్వర్ పాషా, సీనియర్ నాయకులు వంగా వెంకట్రాంరెడ్డి, అలు మల్ల ప్రభాకర్ రెడ్డి, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కో ఆప్షన్ కాంగ్రెస్ కైవసం

నాలుగు స్థానాలు దక్కించుకున్న అధికార పార్టీ..

పార్టీని నమ్ముకున్న వారికి పట్టం కట్టిన ప్రణవ్.

అన్నివర్గాలకు సమానన్యాయం చేసిన ఇంచార్జ్



**జమ్మికుంట, (సింగిడి)::** హుజురాబాద్ చరిత్రలో మున్సిపల్ పై తొలిసారి కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగించి నాలుగు కోఆప్షన్ సభ్యు లకు నాలుగు స్థానాలు దక్కించుకొని తన సత్తాను చాటుకుంది. కో ఆప్షన్ సభ్యులుగా గొట్టె జమదగ్ని, మహమ్మద్ అబ్దుల్ అలీం, ఆలేటి సుశీల, ఫరీద బేగం కు అవకాశాలు అందించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్. కో ఆప్షన్ సభ్యుల ఎంపిక విధానంలో అన్నీ తానై ముందుండి నడిపించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా రణం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సరైన సమయంలో అవకాశాలు దక్కుతాయని తెలిపారు. పార్టీలో ఉండి పార్టీ కోసం కష్టపడ్డ వారిని నాయకత్వం గుర్తిస్తుందని భవిష్యత్తులో మిగతా వారికి కూడా ఏదో ఒక రకంగా వారికి పదవులు లభించే ఏర్పాటు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తి విశ్వాసం ఏర్పడిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి అందించి పార్టీని ఆశీర్వదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ మా నియామకా నికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురా బాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణనలో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్



**కరీంనగర్, (సింగిడి):** జనాభాగణనలో భాగంగా నిర్వహిస్తున్న స్వీయ గణన కార్యక్రమంలో ప్రజలం దరూ బాధ్యతగా పాల్గొనాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ కోర్టు ప్రాంగణంలో ఆయన స్వ యంగా ఆన్‌లైన్ ద్వారా తన వివరాలు నమోదు చేసి స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేశారు. ఆయన మాట్లాడుతూ, జనాభా గణన దేశానికి అత్యంత ముఖ్య మైన జాతీయ కార్యక్రమమని తెలిపారు. ఇది ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం అందించడమే కాకుండా, ప్రభుత్వ ప్రణాళికల సమర్థ అమలుకు దోహదపడుతుందని చెప్పారు. కరీంనగర్ జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై స్వీయ గణన చేసుకోవా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వా హణాధికారి శ్రీనివాస్, జిల్లా జనాభా గణన ఇన్‌చార్జి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ పూర్తి చేయండి

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్..




**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ్ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ మొ లు గు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..మెప్మా ఆర్పీలు సంఘాలకు అత్యవసర సమావేశం నిర్వహించి, ఫీడ్ బ్యాక్ పూర్తి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 129 మున్సిపాలిటీలో 27 మున్సిపాలి టీలను సి.డి.ఎం. ఏ టార్గెట్ మున్సిపాలి టీలుగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి ఆర్పీ ఇప్పటి వరకు చేసిన వర్క్ కాకుండా ఈ ఫీడ్ బ్యాక్ రేపటి వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఉన్న సంఘాలే కాకుండా అందరి ఫీడ్ బ్యాక్ రేపటి వరకు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి టి.ఎం.సి మల్లీశ్వరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సి.ఎల్.ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు, ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## మహా అన్నదానానికి 50 వేల విరాళం

మనసున్న మారాజు ఉదయ్ నందన్ రెడ్డి

వైభవోపేతంగా శ్రీ సీతా రామాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన



**జమ్మికుంట, (సింగిడి):** వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ సీతారామాం జనేయ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి 50 వేల రూపాయల విరాళాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మల్లారెడ్డి పల్లి గ్రామస్తుల కోరిక మేరకు 50 వేల రూపాయల విరాళాన్ని తన అనుచరుల ద్వారా ఆలయ కమిటీకి అందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, మల్లారెడ్డి పల్లి గ్రామానికి ఉదయ్ నందన్ రెడ్డి ఎనలేని సేవ లను అందించారని అడిగిన వెంటనే మాకు సహక రించిన మంచి మనసున్న మారాజు ఉదయ్ నందన్ రెడ్డి అని కొనియాడారు. గ్రామంలో నిర్వహించే ప్రతి పండుగకు ప్రతి ఉత్సవానికి ఆయన తన వంతు సహకారాన్ని అందిస్తూ మాకు అండగా నిలుస్తున్నా రని అన్నారు. ఆయన చేస్తున్న సేవలకు మేము అన్ని వేళలా అండగా నిలబడతామని ఆయన అభివృద్ధికి మా మద్దతు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

## రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఎలగందుల, ఆసిఫ్‌నగర్ వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం.. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, (సింగిడి):** రైతుల సంక్షేమా నికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం ఎలగందుల, ఆసిఫ్ నగర్ ప్రాంతాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారం భించిన ఆయన రైతులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రైతులు పండించిన ధాన్యానికి 'తాలు' పేరుతో ఇబ్బం దులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుం టోందని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎటు వంటి అంతరాయాలు లేకుండా తార్పా లిన్లు, కొలత పరికరాలు, రవాణా సదుపా యాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో డిపిఎం సుధారాణి, ఎపిఎం బువన్ చంద్ర ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజయ్య, పంజాల స్వామి గౌడ్, ఉప సర్పంచ్ గసికంటి కుమార్, అరె మల్లేశం, గుండ మల్లేశం, కాడె ప్రశాంత్, ఆసిఫ్ నగర్ సర్పంచ్ ఆంజనేయులు, ఓరుగంటి చంద్రయ్య, దుర్గం అంజయ్య, దావ ప్రభాకర్, దుర్గం పరశురాం, సిసిలు కరుణాకర్, ప్రియదర్శిని, రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కి వినతి పత్రం



**బుగ్గారం, (సింగిడి):** జాతీయ స్థాయిలో జరుగుతున్న గోసమ్మాన్ ఆహ్వాన అభియాన్ లో భాగంగా సోమవారం బుగ్గారం మండలం కేంద్రంలోని సనాతన ధర్మ ప్రచారకులు హిందూ బంధువులు కలిసి తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. సాదు జంతువులతో పాటు గోవును జాతీయ జంతువు గా ప్రకటించాలని గోరక్షణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సుంకం ప్రశాంత్, వార్డ్ మెంబెర్ శేకర్ వీరితో పాటు ప్రవీణ్, రెడ్డి, నీరజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత..

**మెట్ పల్లి (సింగిడి)::** అభివృద్ధి పనుల నేపథ్యంలో జగిత్యాల జిల్లా, మెట్ పల్లి టౌన్-2 విభాగం పరిధిలోని టీచర్స్ కాలనీతో, పాటు పరిసర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సర ఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కాబట్టి వినియోగదారులు సహకరించాలని టీజీఎన్‌పీడీసీఎల్ టౌన్-2 ఏడీఈ పి. రవి కోరారు.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న డ్యూక్ బైక్... ఒక్కగానొక్క కొడుకు దుర్మరణం



**హుస్నాబాద్, (సింగిడి):** హుస్నాబాద్ మండలం పోతారం గ్రామ శివారులో ఆదివారం సాయం త్రం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం శాలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు డ్యూక్ మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా, పోతారం సమీపంలో ముందు వెళ్తున్న వడ్ల లోడ్ ట్రాక్టర్‌ను వెనుక నుండి బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాద ధాటికి బైక్‌పై ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన యువకుడు తల్లిదండ్రులకుఒక్కగానొక్క కొడుకు. చదువు ముగించుకుని ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న ఆ యువకుడు ఇలా అకాల మరణం చెందడంతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది. యువకులు ప్రయాణిస్తున్న బైక్ అతి వేగంగా ఉండటం, తలకు హెల్మెట్ లేకపోవడమే ఈ ప్రాణ నష్టానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్కరాజు తక్షణమే స్పందించి, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందు కున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన యువకుడిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిం చారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల తలకు బల మైన గాయం తగలడంతోనే యువకుడు ప్రాణాలు కోల్పో యాడని ప్రాథమికంగా గుర్తించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల సేవలు అజరామరం



**మెట్ పల్లి (సింగిడి):** తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్వర్గీయ మాజీ శాసనసభ్యులు, సీనియర్ న్యాయవాదులు కొమిరెడ్డి రాములు, కొమిరెడ్డి జ్యోతి దేవి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం నిర్వహించారు. హైకోర్టు ఆవరణలో సుమారు నాలుగు వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి మాట్లా డుతూ.. న్యాయవృత్తికి, ప్రజాసేవకు ఐదు దశాబ్దాలకు పైగా అంకితభావంతో పనిచేసిన కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల సేవలుఅజరామరమని కొనియాడారు. లౌకికవాదం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాల్లోనూ, కీలక కేసుల్లోనూ వారి వాదనలు లౌకిక విలువలను ప్రతిబింబించాయని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు డి.ఎల్. పాండు మాట్లాడుతూ.. నిబద్ధత గల న్యాయవాదుల్లో కొమిరెడ్డి రాములు, జ్యోతక్కలు అగ్రగణ్యులని, సామాన్య ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయులని అన్నారు. యువ న్యాయవాదులకు వారు ఆదర్శప్రాయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి తనయులు, హైకోర్టు న్యాయవాదులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్‌తో పాటు బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, నిరంజన్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు ప్రభుత్వ లక్ష్యం
### కలెక్టర్ చంద్రశేఖర్



నల్లగొండ (సింగిడి): మహిళలను కోటీశ్వరులు చేయడంలో భాగంగా జిల్లాలో మహిళా సాధికారతను మరింత బలోపేతం చేస్తూ, మహిళలను ఆర్థికంగా బలమైన స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ పెట్రోల్ బంక్ పరిసర ప్రాంతంలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, మైనారిటీ కాలేజీ, యంగ్ ఇండియా స్కూల్ వంటి విద్యాసంస్థలు ఉండటం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అందువల్ల అదే ప్రాంగణంలో మార్కెట్, మినీ సూపర్ మార్కెట్, కాఫీ షాప్, స్టేషనరీ దుకాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ స్థాయి నాణ్యమైన సరుకులను తెచ్చి వినియోగదారులకు మంచి సేవలు అందించేలా వ్యాపారాలను అభివృద్ధి చేయాలని, ఈ సంస్థలను పూర్తిగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోనే నిర్వహించాలని సూచించారు. మహిళా సంఘాల కుటుంబాల్లో ఉన్న ఎంబీఏ, బీబీఏ చదివిన యువతను ఈ వ్యాపారాలలో ఉపాధి కల్పించాలని కూడా పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య మేనేజర్ అనిత, డిపిఎం వీరయ్య, ఏపీఎం శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి సరిత, కోశాధికారి సునీత హాజరయ్యారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ప్రతినిధి (సింగిడి)::ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు .సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల స్థాయి వ్యవసాయ అధికారులతో ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . రైతులు పెద్ద సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున అక్కడికి వచ్చిన వారితో మాట్లాడి వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు ఇంటింటికి తిరిగి నమోదు చేయించాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా రైతులకు అవగాహన కల్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆధార్ కు మొబైల్ నంబర్ లింక్ లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కాగా ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ డేటాబేస్ (అగ్రి స్టాక్)లో రైతు వివరాలను నమోదు చేసే ప్రక్రియ . ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం ఉ రైతు సంక్షేమ శాఖతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. నమోదు కోసం ఆధార్ నంబర్ భూమి వివరాలుఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్వాలం పాస్ పుస్తకం ఉంటే సరిపోతుంది. రైతు వేదికలో ఏఈఓ ద్వారా ఉచితంగా నమోదు చేస్తారు.మీ సేవ కేంద్రంలో రూ.15 మాత్రమే తీసుకొని నమోదు చేస్తారు. దీనివల్ల కేంద్ర ఉ రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి సులభం అవుతుంది కాకుండా,పంటల బీమా సదుపాయాలుసులభంగా, సబ్సిడీలు త్వరగా పొందే అవకాశం ఉంటుంది. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్స్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్ కుమార్, ,ఏ డి ఏ లు ఏవోలు,ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ తో మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల భేటీ



నారాయణపేట ప్రతినిధి, (సింగిడి): నారాయణపేట జిల్లా నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి తో సోమవారం ఆయన ఛాంబర్ లో భేటీ అయ్యారు. జిల్లా డీఎంపీసీ సభ్యులు అదనపు కలెక్టర్ కు పూల మొక్క ఇచ్చి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో కమిటీసభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. తర్వాత జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ రషీద్ డీఎంపీసీ సభ్యులు భీంసేన్ రావు, శ్రీధర్ రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, రఫీ పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నారాయణపేట ప్రతినిధి, (సింగిడి): 26 వ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి ఆదేశాను సారం జిల్లా కేంద్రంలోని సింగారం ఎక్స్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకులను కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుందని తెలియజేస్తూ పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకులను జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి గుర్తించి తగిన పదవులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అందరికి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేపూరి రాములు ఏడవ వార్డు కౌన్సిలర్ భరత్, పట్టణ కార్యదర్శి చెన్నారెడ్డి, కన్నా జగదీష్, ప్రతాప్‌రెడ్డి, రాములు, రఘు, శేఖర్ రెడ్డి బోయ లక్ష్మణ్, రఘు, హనుమంతు, దేవరాజ్, వాయిద్ ఆరిఫ్, రామ్ రెడ్డి, గట్టు రఘు వెంకటప్ప యాదగిరి శరత్ కుమార్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా చెల్పూరి రాము



జమ్మికుంట, (సింగిడి):తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 23 నుండి 25 వరకు కొత్తగూడెం లో రాష్ట్ర మూడో మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభల్లో రాబోయే మూడు సంవత్సరాలకు నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ రైతుల పక్షాన పోరాడిన జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన చెల్పూరి రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోమవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాబోయే రోజుల్లో రైతాంగ సమస్యలపై నిరంతర కార్యక్రమాలు పోరాటాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్, మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వర్ణ వెంకటరెడ్డి, మిల్కూరి వాసుదేవ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాపై నమ్మకంతో రాబోయే రోజుల్లో యువ రైతు నాయకుడిగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల నిరంతరం అధ్యయనం చేసి పరిష్కార దిశగా ఆందోళన పోరాటాలు చేస్తానని అన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయం

### కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు
### పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు..
### సూపర్వైజ్ స్టాఫ్‌కు అలాట్‌మెంట్ ఆర్డర్ల పంపిణీ



కొత్తగూడెం, (సింగిడి):సింగరేణి ఉద్యోగుల నివాస సౌకర్యాల మెరుగుదల కోసం యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోం దని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు పేర్కొన్నారు. గత గురువారం నిర్వహించిన చ్వై క్వార్టర్స్ కౌన్సెలింగ్‌లో భాగంగా క్వార్టర్లు పొందిన సూపర్వైజ్ స్టాఫ్‌కు సోమవారం ఆయన అలాట్‌మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ కల్పించిన ఈ నివాస వసతిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, విధుల పట్ల మరింత అంకితభావంతో పనిచేసి సంస్థ బొగ్గు ఉత్పత్తి వృద్ధికి తోడ్పడాలని జీఎం కోరారు. ఉద్యోగుల కష్టసుఖాలను గుర్తిస్తూ వారికి మెరుగైన వసతులు కల్పించడంలో సింగరేణి ఎప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియలో ఎక్కడా వివక్షకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. అర్హత, సీనియారిటీ మరియు కేటగిరీలను క్షుణ్ణంగా పరిశీలించి, హౌస్ అలాట్‌మెంట్ కమిటీ మరియు యనియన్ ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఏజీఎం (పర్సనల్) మోహన్‌రావు పాల్గొన్నారు. అలాగే కార్మిక సంఘాల తరపున ఏఐటీయసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్‌టీయసీరీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్డర్లు అందుకున్న ఉద్యోగులు ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



గద్వాలబ్యూరో, (సింగిడి): యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా క్రీడా, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మే 18 నుంచి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలను సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వారంరోజుల పాటు విద్యార్థులు, యువతను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా స్థాయిలో మే 1వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించే జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. అలాగే ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమ్మిట్ కు సంబంధించిన కరపత్రాలను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, ఇతర అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







బుగ్గారం, (సింగిడి): బుగ్గారం మండలంలోని శేఖల్ల,చిన్నాపూర్,బుగ్గారం గ్రామాల్లో సోమవారం నాడు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బుగ్గారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాలిపల్లి మహేష్, శేఖల్ల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి అప్సర్,చిన్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ నరసింహ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవ జెండా ఎగిరిన చారిత్రాత్మక రోజు ఏప్రిల్ 27 అని తెలిపారు. అసాధ్యమని అనుకున్నా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శ్రేణులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల అక్రమ రవాణా నివారణకు
# అందరూ కృషి చేయాలి
### కృష్ణ శ్రీఏసిడిపిఓ మధిర



ఖమ్మం, (సింగిడి): ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ మధిర ప్రాజెక్టు, ఖమ్మం ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ కి మానవ అక్రమ రవాణాపై రెండు రోజుల శిక్షణను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మధిర నందు నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేయటం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ శ్రీఏ సిడిపిఓ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద నేరంగా ఉంది. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలను కలిగి ఉన్న అంగన్వాడీ టీచర్స్ అందరికీ అవగాహన కల్పించాలని, ముఖ్యంగా యుక్త వయసు బాలికలు ప్రేమ, పెళ్లి, సోషల్ మీడియా మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. జీవితంపై ఎలాంటి అవగా హన లేక పారిపోవడం, చివరికి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్మబడుతున్నార నీ, అక్కడ ఎన్నో బాధలు అనుభవించి వ్యాధుల బారిన పడి చివరికి చనిపోతున్నారని, కాబట్టి వారికి ఈ సమస్యల పైన అవగాహన కల్పించాలి అని అన్నారు. ఏవైనా ఆపద, సమస్యలు ఉన్నట్లు గ్రహిస్తే వెంటనే సంబంధిత అధికారులను గాని, టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 1098, 1930లను సంప్రదించాలని సూచించి, సమాజంలో అంగ న్వాడీ టీచర్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తదనంతరం ప్రజ్వలన కోఆర్డినేటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లల, మహిళల రక్షణ అండ్‌సంరక్షణ కొరకు ప్రజ్వల సంస్థ స్థాపించ బడిందని, పద్మశ్రీ డాక్టర్. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 32500 మంది అమ్మాయిలను, చిన్నపిల్లలను కాపాడి పునరా వాసం కల్పించడం జరిగిందని, ఇందులో పిల్లల మహిళల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద్వారా రిపోర్టు చేయడం, ఈ శిక్షణలో అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, లైంగిక వ్యాపారంలో మోసపోతున్న అమ్మాయిల పరిస్థి తిలో ఎలా ఉంటాయో లాంటి వాటిని లఘు చిత్రాల ద్వారా, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, గ్రూపు చర్చల ద్వారా నిర్వహించటం జరుగు తుంది, జరిగింది అని మనం అప్రమత్తంగా ఉంది సమాజాన్ని చైతన్యం చేస్తే అక్రమ రవాణాను నిరోధించవచ్చునని అన్నారు. అదేవిధంగా పాఠశాల, గ్రామస్థాయిలో సమాజ జాగృతి సంఘా లను, విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేసి రిపోర్ట్ చేయడం ద్వారా అక్రమ రవాణాను నివారించవచ్చునని అన్నారు. అక్రమ రవాణాకు లేదా సైబర్ ట్రాఫిక్ కు గురి అయినప్పుడు భయపడకుండా దగ్గరలోని పోలీస్ స్టేషన్లో కానీ, లేదా 100, 181, 1930 టోల్ ఫ్రీ నెంబర్స్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అన్నపూర్ణ, జ్యోతి కుమారి, సుజాత ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ భూపాల్, మదిర మండలంలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంకు
# దరఖాస్తు చేసుకోండి
### ఎంపీడీవో శ్రీనివాసులు

అమరచింత, (సింగిడి): నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్.ఎఫ్.బి.సి) స్కీంకు అర్హులైన వారుదరఖాస్తు చేసుకోవాలని అమరచింత ఎంపీడీవో శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలోతెలిపారు. ప్రజా ప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచిస్తూ ఒకనిరుపేద కుటుంబంలో సంపాదనా పరుడైన వ్యక్తి (మగ /ఆడ ) వయసు 18సంవత్సరాలనుండి 59 సంవత్సరాలలోపు వారు మరణించినట్లయితే ఆ కుటుంబానికిప్రభుత్వం నుండి ఆర్థిక భోరోసా ఇచ్చేటందుకు ఎన్ ఎఫ్ బి సి ( నేషనల్‌ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ) క్రింద రూ. 20000/- లు సాయంగా అందజేస్తుంది.తేది 1-4-2023 తర్వాత మరణించిన వారి కుటుంబ సభ్యులు దగ్గరలోని మీసేవాకేంద్రం లో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

స్కీంకు అర్హతలు

1. ఆదాయం రూ. 150000 గ్రామీణ ప్రాంతాల వారు, రూ. 200000 పట్టణ ప్రాంతాల వారు2. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారుమీ సేవా కేంద్రానికి తీసుకెళ్లావలసిన పత్రాలు1. మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్
2. ఆధార్ కార్డు - (మరణించిన వ్యక్తిది మరియు అర్జీదారుది)
3. అర్జీదారు బ్యాంకు పాస్ బుక్ మొదటిపేజీ
4. పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు
5. ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్
6. ఆదాయం సర్టిఫికెట్
7. తెల్లరేషన్ కార్డ్
8. వయసు నిర్ధారణ సర్టిఫికెట్

ఆన్లైన్ దరఖాస్తు మీసేవ కేంద్రంలో చేసిన తర్వాత దరఖాస్తు సెట్టును ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీఓ కోరారు.


## రాజకీయ ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు
### మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ధ్వజం



నారాయణపేట ప్రతినిధి, (సింగిడి): నారాయణపేట జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలపై మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేస్తున్న విమర్శలు అర్థరహితమని,కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఆయన రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదన్నారు. జిల్లాలో కేవలం ఒకటి రెండు కేంద్రాలే ప్రారంభమయ్యాయని మాజీ ఎమ్మెల్యే అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని శివారెడ్డి విమర్శించారు. రాజేందర్ రెడ్డి ఏసీ రూముల్లో కూర్చొని ఆరోపణలు చేయడం కాదు,ఒకసారి క్షేత్రస్థాయిలోకి వచ్చి చూడండి. జిల్లావ్యాప్తంగా ఐకేపీ మెప్మా, ఎఫ్ పీఓ ( ఫార్మర్ ఫుడ్ ఆర్గనైజషన్ ) ద్వారా 160 కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరిగిందని,నారాయణపేట నియోజకవర్గంలో 75 వరి కొనుగోలు కేంద్రలలో వడ్లు కొనుగోలు ప్రారంభం అయిందన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి, అందుబాటులో లేకున్నా ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా,జిల్లా కలెక్టర్,సివిల్ సప్లై అధికారులు మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని,ఎక్కడా కూడా రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నీడ, తాగునీరు వంటి అన్ని వసతులు కల్పించామని తెలిపారు. కేవలం 1,2 కేంద్రాల్లో సాంకేతిక సమస్య వల్ల చిన్న జాప్యం జరిగితే,దాన్నే పట్టుకుని జిల్లా అంతా కేంద్రాలు లేవని అబద్ధాలు చెప్పడం మాజీ ఎమ్మెల్యే స్థాయికి తగదు అని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులు గన్నీ బ్యాగుల కోసం,లారీల కోసం రోడ్లపై పడిగాపులు కాసిన రోజులను మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మర్చిపోయారా..? అని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా మాజీ ఎమ్మెల్యే తన తీరు మార్చుకుని, అభివృద్ధికి సహకరించాలని, అనవసరపు ఆందోళనలు సృష్టించి రైతులను భయభ్రాంతులకు గురిచేయవద్దని హెచ్చరించారు.

**రైతులకు విజ్ఞప్తి:**
దళారుల మాటలు నమ్మి, ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకే ధాన్యం అమ్మి నష్టపోవద్దని రైతులకు మార్కెట్ చైర్మన్ శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని కోరారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ. శరణప్ప, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం,జిల్లా నాయకులు పళ్ళ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరిస్తాం
### వనపర్తి డిఎస్పీ జి.గిరిబాబు



వనపర్తి ప్రతినిధి, (సింగిడి):ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతలు కాపాడుతామని డిఎస్పీజి.గిరిబాబు అన్నారు. సోమవారం ఆయన వనపర్తి నూతన డీఎస్పీగా అధికారికంగాపదవి బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల జిల్లా పోలీసుశిక్షణ కళాశాలలో డీఎస్పీగా విధులు నిర్వహించిన గిరిబాబు బదిలీపై వనపర్తిడీఎస్పీగా నియమితులయ్యారు. ఇప్పటివరకు వనపర్తి డీఎస్పీగా సేవలందించిన వెంకటేశ్వరరావు హైదరాబాద్‌డిజిపి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పీగిరిబాబు మాట్లాడుతూ వనపర్తి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడడంతన ముఖ్య బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు. నేరాల నియంత్రణలో ఎటువంటిరాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ పోలీసింగ్‌విధానాన్ని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేపోలీసింగ్ అందిస్తామని తెలిపారు. పోలీసుశాఖ ప్రజల రక్షణ కోసం నిబద్ధతతోపనిచేసే సేవా సంస్థ అని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం నాప్రాధాన్యత అని అన్నారు. నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటూనే ప్రజలవిశ్వాసాన్ని గెలుచుకునే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతలపరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, పోలీసు అధికారులందరు ప్రజలతో కలిసి పనిచేయాలని అన్నారు.

## విద్యార్థుల సంక్షేమానికి
## తారా కళాశాల అధ్యాపకుల ముందడుగు

సంగారెడ్డి బ్యూరో , (సింగిడి): సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాలలో వేసవి తాపం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఉపశమనం కల్పించేందుకు అధ్యాపకులు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందించి రాగి అంబలి, మజ్జిగ, నిమ్మరసం వంటి పానీయాల ఏర్పాటు చేయడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు.

తారా ప్రభుత్వ కళాశాలలో నాలుగు వేలకుపైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ప్రస్తుతం మొదటి, ద్వితీయ మరియు తృతీయ సంవత్సర వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేసవి తాపం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఉపశమనం కలిగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కళాశాలలో ఇప్పటికే చల్లటి మంచినీటి సదుపాయం కల్పించడంతో పాటు, అధ్యాపకులు అందరూ స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం చేసి పరీక్షల కాలమైన 45 రోజుల పాటు విద్యార్థులకు రాగి అంబలి, మజ్జిగ, నిమ్మరసం వంటి శీతల పానీయాలను అందించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్ వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ రత్న ప్రభాకర్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ రత్న ప్రభాకర్, స్టూడెంట్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



చింతపల్లి, (సింగిడి): మండలంలోని తక్కళ్లపల్లి గ్రామ సర్పంచ్ మేడపు అంజయ్య, రేణుక దంపతుల చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలను గొడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని జయ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన చిన్నారులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ మాస భాస్కర్, మాజీ సర్పంచ్ అనిత నర్సిరెడ్డి, అంగిరేకుల గోవర్ధన్,కొప్పుల జంగయ్య, సర్పంచ్ మెండే వేంకటయ్య,మండల కోశాధికారి గుణమోని కొండల్‌యాదవ్, నాయకులు కృష్ణ గౌడ్, రాజేష్, శ్రీశైలం, రామస్వామి, మల్లేష్, ఎస్కే రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పయ్య చిత్రపటానికి భూక్య మంజు నాయక్ నివాళులు





హుజూర్ నగర్ ( మఠంపల్లి) (సింగిడి): తిరుమల శెట్టి అప్పయ్య దశదిన కార్యక్రమానికి మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ హాజరై వారి చిత్రపటా నికి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్ర మంలో మంజు నాయక్ మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దదిక్కును కోల్పోయిందని తిరుమల శెట్టి అప్పయ్య కాంగ్రెస్ పార్టీకి 40 సంవత్సరాలు సుదీ ర్ఘంగా సేవలు అందించారని మండలంలో ఎందరో నాయకులను తయారు చేశారని వారు మన మధ్యలో భౌతికంగా లేకపోయినా వారి ఆశయ సాధనలో పని చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మఠంపల్లి మండల పిఎసిఎస్ చైర్మన్ జవాజి రామచంద్ర యాదవ్ , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ నవీన్ నాయక్ , రఘునాథపాలెం సర్పంచ్ మాగం నరసిం హరావు , రఘునాథపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బ రవీందర్ రెడ్డి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి జోజి, మాలోతు బుజ్జి భీముడు నాయక్ ఎక్స్ సర్పంచ్, ఎక్స్ ఎంపీటీసీ మేడి సామెల్ , 9వ వార్డు నెంబర్ నాయుడు నాగేశ్వరావు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,బంధువులు, అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై వారికి నివాళులర్పించడం జరిగింది.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను



గద్వాల ప్రతినిధి, (సింగిడి):జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలుపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు మాస్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ గత రెండున్నర దశాబ్దాలుగా తెలంగాణ ప్రయోజనాల కోసం, రాష్ట్రఅభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేసిందని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి వచ్చే సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.. అనంతరం తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ సృష్టికర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబెర్స్, ఉద్యమకారులు , పార్టీ కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

Editorial

## ప్రజల్లో ప్రశ్నించే తత్వం చచ్చిపోయిందా?

దృశ్యం సినిమాలో హీరో ఓ వ్యక్తిని చంపి మాయం చేస్తాడు. పోలీస్ అధికారి కొడుకైన అతడి ఆచూకీ కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా పట్టుకోలేక పోతారు. శవాన్నా మాయం చేసినా గుర్తించలేక పోతారు. ఆధారాలు లేకుండా చంపేసి, పోలీస్ స్టేషన్‌లోనే పాతిపెట్టినా కనిపెట్టలేక పోతారు. ఇప్పుడు అచ్చంగా ఇలాంటి కథే ఒకటి విజయవాడలో చోటుచేసుకుంది. సాయకృష్ణ కస్టోడియల్ డెత్ జరిగి దాదాపు నెలదాటినా ఆచూకీ కనిపెట్టడం లేదు. ఎందుకంటే మాయమైన వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. అందులోనూ ఓ సామాన్యుడు. ఘనత వహించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది. జగన్ హయాంలోనూ ఓ డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపారు. పిల్లలు మాయం అయ్యారు. పట్టించుకోలేదు. ఇకపోతే సాయికృష్ణ ఏమయ్యాడో అన్న సందర్భంలోనే తునిలో జ్ఞానేశ్వరి అనే ఓ చిన్నారి కూడా మాయం అయ్యింది. ఇప్పటికీ ఆమె ఆచూకీ కనుక్కోలేక పోయారు. నిజంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రజలు స్పందించడం లేదు. మనుషులు చస్తున్నా, మాయం అవుతున్నా సమాజాం ఎందుకో నిస్తేజంగా మారిపోయింది. హక్కుల గురించి మాట్లాడే నేతల నోళ్లు మూతపడ్డాయి. ఆందోళన చేసేవారు కనిపించడం లేదు. ఎర్రజెండాల వాళ్లకు ఏమయ్యిందో కనిపించడం లేదు. పౌరహక్కల కోసం అంటూ మాట్లాడే వారు మాయం అయ్యారు. అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు ప్రశ్నించే శక్తని కోల్పోయారు. ఈ మధ్యే పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వారు కూడా ఎక్కడా కిమ్మనడం లేదు. కొందరు ఆ మధ్య హైదరాబాద్ లో తామంతా కాక్రోచ్ అంటూ బయలుదేరారు. విజయవాడలో కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ సిట్ చెప్పినా సాయికృష్ణణ వ్యవహారం గురంచి ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. రాజకీయ లబ్ది కోసం వైకాపా నేతలు మాట్లాడినా అది ప ఎద్దగా ప్రభావం చూపడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాయకృష్ణ అనే వ్యక్తి ఇప్పటికీ కనిపించడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని కొట్టి చంపేశారు. చంపితే శవాన్ని ఇవ్వాలి. కానీ శవాన్ని ఇవ్వలేదు. మాయం చేశారు. కాల్చేశారా పాతరేశారా లేక కృష్ణానదిలో ఉన్న మొసళ్లకు ఆహారంగా వేశారా అన్ని తెలియదు. సిట్ మాత్రం కస్టోడియల్ డెత్ అంటూ కోర్టుకు నివేదించింది. అయితే మరి శవం ఏమయ్యిందనేదే ప్రశ్న. వియజవాడలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో, తన కుమారుడు సాయి కృష్ణ చనిపోయాడని ధృవీకరిస్తూ సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న అతని తల్లి విజయలక్ష్మి సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టుకెళ్లినట్లు గుర్తించిన ఆమె సాయి కృష్ణ ఎక్కడున్నాడనే ప్రశ్నలకు తెరదించుతూ అతను చనిపోయడని తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో దృవీకరించినట్టు తెలస్తోంది. సిఐ నాగరాజు తన కుమారుడిని తన కళ్ళెదుటే కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెల మొదటి వారంలో సాయికృష్ణను పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్‌తో కృష్ణలంక, మాచవరం పోలీసు స్టేషన్లో తీసుకొని వచ్చారని.. కృష్ణలంక స్టేషన్‌కు తెచ్చాకా సిఐ నాగరాజు తన కోడుకుని చంపేస్తాం దండ రెడీ చేసుకో అన్నారని ఆమె చెప్పుకొచ్చింది. అయితే సిఐ నాగరాజు సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచలేదని.. సాయి కృష్ణను అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టారని ఆమె ఆరోపించింది. సిఐ నాగరాజు కొట్టిన దెబ్బలకు సాయి కృష్ణ చనిపోయాడని.. లాకప్ లో సాయి కృష్ణను కొట్టినప్పుడు అరుపులు కేకలు తాను విన్నానని ఆమె చెప్పుకొచ్చింది. తన కొడుకుని తనతో పంపమని అడిగితే.. తనపై సీఐ నాగరాజు గట్టిగా అరిచాడని ఆమె ఆరోపించింది. దీంతో ఏం చేయాలో తోచక తన చెల్లెలు ద్వారా హై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని.. సాయి కృష్ణ చనిపోయాడనే విషయం ఇబ్బందవుతుందని తన కుమారుడు శవాన్ని నామరూపాలు లేకుండా తగలబెట్టారని కూడా విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. సాయి కృష్ణను చంపి ఆధారాలు లేకుండా చేసిన సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేసింది. విజయలక్ష్మీ ఫిర్యాదు ఆధారంగా సిఐ నాగరాజుపై అక్రమంగా నిర్బంధించడం, ఆధారాలు ధ్వంసం చేయడం,హత్య చేసిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు సాయికృష్ణ కస్టోడియల్ డెత్ చెందాడంటూ కోర్టుకు నివేదించారు. ఈ కేసు ప్రత్యేక విచారణ బృందం అధికారులు, నిందితుడైన సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్టును విజయవాడ రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, ఆపై ఆధారాలు దొరకకుండా శవాన్ని తగలబెట్టి మాయం చేయడం వంటి విషయాలను సిట్ నిర్ధారించింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లే సాయికృష్ణ చనిపోయాడని, ఆ తరువాత మృతదేహాన్ని సిఐ నాగరాజు వేరే చోటుకు తరలించి దహనం చేశారని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. డిజిటల్ సాక్ష్యాలను సైతం మాయం చేయడంతో పాటు విచారణలోనూ సహకరించలేదని సిట్ కోర్టుకు తెలిపింది. నిజంగా ఇంత జరిగినా సిఎం చంద్రాబు పెద్దగా స్పందించలేదు. సిట్ వేసి మిన్నకున్నారు. ఓ మహిళ హోంమంత్రిగా ఉన్నా ఓ తల్లికి న్యాయం జరగలేదు. సాయికృష్ణ రౌడీషీటర్ అయితే, కేసులు పెట్టి బొక్కలో తోయాలి. కానీ ఉగ్రవాదిని చంపినట్లు చంపేశారు. తగులబెట్టేశారు. ఆధారాలు మాయం చేశారు. ఇంత జరుగుతున్నా, పోరాటాల గడ్డ బెజవాడ కిమ్మనడం లేదు. ఎర్రజెండా పార్టీల నోళ్లు మూతలు పడ్డాయి. దీనిని ఓ కేసుగా పెద్దగా ఎవ్వరూ పరిగణించడం లేదని తేలింది. దీంతో ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నరో కూటమి పెద్దలు చెప్పాలి. ఓ వ్యక్తి కస్టోడియల్ డెత్ ఇప్పుడు సామాన్య వార్తగా మారడం విషాదం.

## "రాజకీయ దురంధరుడు పాములపర్తి"



సమకాలీన రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని తదనుగుణంగా సానుకూల వాతావరణం ఏర్పరచుకుని పరిపాలన సాగించిన వాడే సమర్థుడైన నాయకుడు కాగలడు అనేది అర్థశాస్త్ర రచయిత అయిన కౌటిల్యుడిగా పేరున్న చాణక్యుని అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకొని, తదనుగుణంగా నడుచుకొని బలం, బలగం లేకున్నా, దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేయ గలిగారు పి. వి. నరసింహారావు.

దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా, నరసింహారావు కార్యదీక్షత, దార్శనికత ద్వారా ఖ్యాతి గడించారు. "పి. వి"గా లబ్ద ప్రతిష్టులైన ఆయన బహు భాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర కోవిదులు, "అపర చాణక్యుడిగా" పేరొందారు.

ఆంధ్ర ప్రదేశ్ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్మాబాయి, సీతారామారావు దంపతులకు పి. వి జన్మించారు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలు పెట్టారు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండి పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ "వందేమాతరం" గేయాన్ని పాడారు. తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆయనను బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుని ఇంట్లోనే ఉంటూ, 1940 నుండి 1944 వరకు ఎల్. ఎల్. బి చదివారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావుల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమం లోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నారు.

1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి, రాష్ట్ర మంత్రిగా, ముఖ్య మంత్రిగా కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో, క్రమానుగతంగా ఉన్నత పదవులను, కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞులు ఆయన. కాంగ్రెస్ హయాంలో, పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని, తన చాకచక్యంతో చాణక్యనీతితో, పూర్తి కాలం నడిపించిన మేధావి. 1957 లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగు సార్లు గెలిచారు. 1962 లో మొదటిసారి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొంది, 62 నుండి 64 వరకు న్యాయ సమాచార మంత్రిగా, 64 నుండి 67 వరకు దేవాదాయ, న్యాయ; 67 లో వైద్య ఆరోగ్య 68 నుండి 71 వరకు న్యాయ, సమాచార శాఖలను నిర్వహించారు. 77లో లోకసభకు ఎన్నికైనారు. జనవరి 1980 – జూలై 1984 కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రి; జూలై 1984 – డిసెంబర్ 1984 కేంద్ర హోం శాఖమంత్రి; నవంబరు 1984 – ఫిబ్రవరి 1985 భారత ప్రణాళికా శాఖ మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జనవరి 1985 – సెప్టెంబరు 1985 కేంద్ర రక్షణ శాఖమంత్రి, సెప్టెంబరు 1985 – జూన్, 1988 కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి; జూలై 1986 – ఫిబ్రవరి 1988 కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి; జూన్ 1988 – డిసెంబర్ 1989 విదేశ వ్యవహారాల శాఖ మంత్రి; 1991 మే 29 – 1996 కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగా; జూన్ 1991 -- 1996 మే 10 వరకు ప్రధానమంత్రిగా పని చేశారు. 71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు.

సీఎం పీఠం అధిష్టించగానే అసమ్మతి. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ – హైదరాబాదుల మధ్య తిరిగేందుకే ఆయనకు సమయం సరిపోయింది. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చింది ఆయనే. ఆ తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హనుమకొండ నుండి లోకసభకు ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలలో, టిడిపి పోటీ లేకుండా ఐదు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది, గిన్నిస్ రికార్డు సృష్టించి, పదవ లోకసభలో అడుగిడి, పలు శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజీవ్ హత్య కారణంగా 1991 లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే, దేశ 10వ ప్రధాన మంత్రి పదవి చేపట్టారు.

భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న వ్యవస్థను, తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని, "భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా" పేరొందిన మేధావి. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్కరణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక శాస్త్రవేత్త గా ఉన్న మన్మోహన్ సింగ్ ను, ప్రత్యేకించి పిలిచి, దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది. దేశాన్ని బంగారం తాకట్టు పెట్టాల్సిన స్థితి నుండి, సూపర్ పవర్ గా తేర్చి దిద్దడానికి పునాది వేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా మార్కెట్ సరళీకరణ ఆర్థిక విధానాన్ని రూపొందించారు. సంస్కరణల 1992 లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ తీవ్రవాదాన్ని అణచి వేసింది ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖులను అపహరించినప్పుడు, వారి డిమాండ్లను లెక్క పెట్టక బందీలను విడిపించిన ఘనత ఆయనదే. ఇజ్రాయెల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్థాన్ ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయట పెట్టి, ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండడం, పివి ప్రభుత్వం సాధించిన విజయమే. 1998లో వాజపేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలు పెట్టింది పీవీ ప్రభుత్వమే. ఆయన కాలంలోనే బాంబు తయారయింది. ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించారు. రాష్ట్ర విద్యా మంత్రిగా రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థ, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా నవోదయ విద్యాలయాలకు రూపకర్త అయినారు. 1973లో సీఎంగా భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి, పట్టణ పరిమితి చట్టాన్ని అమలు చేసిందీ పి. వి. నే.

ప్రధానిగా ఆయన హయాంలో 1992 డిసెంబర్ 6 న అయోధ్యలో బాబరీ మసీదును కూలగొట్టిన సంఘటనలో పీవి వైఖరి వివాదాస్పదమైంది.

ప్రధానిగా ఐదేళ్ళ పదవీకాలంలో అనేక అవినీతి ఆరోపణలను పివి ఎదుర్కొన్నారు. చివరి కేసులన్నీ వీగిపోయాయి.

బహుభాషా పండితులు, 17 భాషలలో అలవోకగా మాట్లాడ గలిగిన మేధావి. 1940 లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాశారు. 1948 నుండి 51 వరకు కాకతీయ పత్రిక "సంపాదకునిగా" పని చేశారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విరచిత వేయి పడగలను, "సహస్ర ఫణ్" పేరుతో, హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు. 1968–74 మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. ఆయన రచనల్లో ప్రఖ్యాతి చెందినది "ఇన్‌సైడర్" అనే ఆత్మకథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాద మయింది. 1983 లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో, క్యూబా అధ్యక్షులు ఫిడేల్ ను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయతీ పరులు. చివరిదశలో కోర్టుల చుట్టూ తిరగడానికి సొంత ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి.

నిజాం వ్యతిరేక పోరాట యుద్ధ తంత్ర నిపుణునిగా చివరకు స్వతంత్ర్య సముపార్జన దినం నాడు, 1947 ఆగస్టు 15 న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్న పోరాట యోధుడు. 2004 డిసెంబర్ 23 న తుది శ్వాస వదిలా రాయన.

పి. వి. స్మృత్యర్థం హైదరాబాదులో భారత దేశంలోనే అతిపెద్ద ఫ్లై ఓవర్ కు పి. వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే అని పేరు పెట్టారు. శంషాబాద్ విమానాశ్రయం ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకొని దీనిని నిర్మించి, 19. 10. 2009 న ప్రారంభించారు. పివికి భారత రత్న అవార్డు ఇవ్వాలని మాజీ సీఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తునే ఉన్నారు. శత జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించాలని కేసిఆర్ నిర్ణయించి, సీనియర్ నేత కేశవరావు అధ్యక్షతన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, అనురించడం ద్వారా కేసిఆర్, తెలుగు జాతి మహోన్నత వ్యక్తికి తగిన గౌరవం ఇవ్వడం ముదావహం.

– రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

## బంధాలు - నమ్మకాలు

మనిషిని బలవంతుడిని చేసేది..
నోట్ల కట్టలు అనే వాళ్లే అధికం తెలుసా..
డబ్బుకు లోకం దాసోహం నిజమేనేమో !

మనిషి అసలైన బలం ఏమిటో తెలుసా !
మన అత్యంత ఆత్మీయ పరివారమే కదా
అమ్మ చల్లని ఒడి, నాన్న అద్వితీయ భరోసా...
తోబుట్టువుల చేయూతే కొండంత బలం !

అమ్మ నాన్నల బంధం పరమ పవిత్రం
తోబుట్టువుల ప్రేమ అనిర్వచనీయం
ఏ ధనం కొనలేని పటిష్ట బంధాలే !

బంధాల్లో చిన్న, పెద్ద అని ఏమీ ఉండవు..
అమ్మ బంధం ముందు అన్నీ దిగదుడుపే
అమ్మ చేయి థర్మామీటర్ కన్న ఖచ్చితం !

అమ్మకు ఏది ఇష్టమో తెలుసా..
బిడ్డలకు ఇష్టమైందే అమ్మకు కూడా ఇష్టం
అమ్మకంటూ ఏ ఇష్టం ఉండదేమో కదా !

బిడ్డ నవ్వితే అమ్మ నవ్వుతుంది
బిడ్డ ఏడిస్తే అమ్మ కళ్లు చెరువులవుతాయి
బిడ్డ తింటే అమ్మ కడుపు నిండుతుంది !

కలియుగం వాస్తవం ఏమిటో తెలుసా..
ముందు జేజేలు పలికే జనులే...
వెనకాల చేరి విషం చిమ్ముతున్నారు !

మనసును పిండేసే సంగతి ఏమిటో తెలుసా..
మనం కలిసిన కొందరిని అసలే మరువలేం
వారేమో మనల్ని ఎన్నడూ గుర్తు ఉంచుకోలేదు !

సంబంధాలు అందరితో పెట్టుకోవచ్చు..
నమ్మకం మాత్రం ఎవరితో పెట్టుకోవద్దు..
నరులెపుడూ నట్టేట ముంచే ప్రబుద్ధులే !

మధుపాళీ
9949700037

## రంగస్థలానికి వన్నె తెచ్చిన వెంకట రత్నంనాయుడు



ఆచంట వెంకటరత్నం నాయుడు (1935 జూన్ 28 – 2015 నవంబర్ 25) ఒక ప్రముఖ రంగస్థల నటుడు. తండ్రి ప్రోత్సాహంతో చిన్నప్పటి నుంచే నీతిశాస్త్రంలో శ్లోకాలు, పద్యాలు కంఠస్థం చేసి, స్పష్టమైన వాచికంతో, చక్కటి గాత్రంతో పాడుతుంటే స్కూల్లో ఉపాధ్యాయులు ప్రశసించేవారు.

తండ్రి రంగస్థల కళాకారుడు. అదే వారసత్వంగా ఈయనకు అబ్బింది. గుంటూరు హిందూ స్కూల్లో ఎస్. ఎస్. ఎల్. సి. పాసైన ఆచంట కొంతకాలం ఆయుర్వేద మందులకి రిప్రెజెంటేటివ్‌గా పనిచేసి, వృత్తికీ, ప్రవృత్తికీ సమన్వయం కుదరక వృత్తిని వదులుకొని నాటకాలలో ప్రవేశించాడు. న భూతో న భవిష్యతిగా ప్రదర్శించిన మయసభ ఏకపాత్రాభినయం నాయుడి నట జీవితంలో ఒక మైలురాయి. సాత్విక పాత్రలకంటే తామస పాత్రలు ఆయనకి ఎంతో ఇష్టం. ఈలపాట రఘురామయ్య, షణ్ముఖి ఆంజనేయ రాజు, ఎ. వి. సుబ్బారావు, మాధవపెద్ది సత్యం, పీసపాటి నరసింహమూర్తి మొదలైన ఉద్దండులైన 40 మంది నటులంతా ఒక బృందంగా ఏర్పడి తులసీ జలంధర నాటకం ప్రదర్శించారు. డి. వి. సుబ్బారావు (హరిశ్చంద్ర పాత్రధారి) నెలకు 4 నాటకాలు ప్రదర్శించి, కళాకారులకు నెలకి కచ్చితంగా జీతాలిచ్చే వాడట.

కేవలం పద్యనాటకమే కాక అనేక సాంఘిక నాటకాల్లో కూడా ఆచంట తమ ప్రతిభా పాటవాలను తెలుగు దేశ ప్రజలకు తెలియ జేశాడు. గుంటూరు నాట్యసమితి ప్రదర్శించిన రామరాజు, నాయకురాలు, అపరాధి వంటి నాటకాలతో రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులను సంపాదించు కున్నాడు. తనకంటూ ఓ ముద్ర నేర్పరుచుకున్న నాయుడి ప్రతిభ చూసిన పలు నాటక సంస్థలు ఆయనకి పౌరాణిక చారిత్రక నాటకాల్లో కూడా ప్రధాన పాత్రలను ఇచ్చి ప్రోత్సహించాయి.

ఆంధ్ర లలిత కళాపరిషత్ ప్రదర్శించిన బొబ్బిలి నాటకంలో హైదర్‌జంగ్, తులాభారం నాటకంలో వసంతకుడు, సక్కుబాయి నాటకంలో కాశీపతి, రామాంజనేయ యుద్ధం లో యయాతి, హరిశ్చంద్రలో విశ్వామిత్ర మొదలైన పాత్రలతో విజయ దుందుభి మోగించాడు. శ్రీకృష్ణ రాయబారం, బొబ్బిలి యుద్ధం, రామరాజు, నాయకురాలుఅపరాధి, రామాంజనేయ యుద్ధంసక్కుబాయి, హరిశ్చంద్ర,తులసీ జలంధర తదితర నాటకాలలో నటించాడు.

కరండకుడు, దుర్యోధనుడు, జలంధర, జరాసంధ, ద్రోణుడు, అశ్వత్థామ, గయుడు, హైదర్‌జంగ్, వసంతకుడు, కాశీపతి, యయాతి, విశ్వామిత్ర, తాండ్ర పాపారాయుడు మొదలైనవి విభిన్న పాత్రలు పోషించాడు. దేనికైనా క్రమశిక్షణ, పట్టుదల, శ్రద్ధ ముఖ్యం అంటారు ఆచంట. నాయుడు సతీసావిత్రిలో ఒరిజినల్ దున్నపోతుమీద వచ్చేవాడట. విజయవాడకి సుమారు 30 కిలో మీటర్ల దూరంలో నున్న ప్రాంతంలో ఒక చిల్డ్రన్ నట శిక్షణాలయం స్థాపించి భావితరాలకు పద్యనాటక కళాకారులను తీర్చిదిద్దాడు.

ఆచంట ప్రతిభకు మెచ్చిన అనేక సంస్థలే కాక రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేక సన్మానాలు, సత్కారాలతో ఆయనని అభినందించింది. నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేత సన్మానితుడైన ఆచంట వెంకటరత్నం నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే హంస అవార్డు (2000); తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డు (2002); సి. హెచ్. సాంబయ్య స్మారక పురస్కారం (2009); ఎన్. టి. ఆర్. రంగస్థల పురస్కారం (2001) తదితర అవార్డులు అందుకున్నాడు.

తెలుగు పౌరాణిక నాటక రంగానికి విశేషమైన సేవలను అందించిన ఆచంట వెంకటరత్నం నాయుడు ఆయన 1935, జూన్ 28 వ తేదీన కృష్ణాజిల్లా, కొండపల్లిలో జన్మించాడు. వెంకటరత్నం నాయుడు, వెంకట నరసమ్మలకు జన్మించి, తన 81వ యేట 2015, నవంబర్ 25, బుధవారం మధ్యాహ్నం తాడేపల్లిగూడెంలో కుమార్తె గృహంలో మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

## ఆర్థిక భద్రతకు గొడుగు భీమా పాలసీ

(28 జూన్ "జాతీయ భీమా అవగాహన దినం" సందర్భంగా)

ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియదు. వ్యాధులు వెంటాడవచ్చు, ప్రమాదాలు జరగవచ్చు, ప్రాణాలు సహితం పోవచ్చు. నేడు ఆకస్మికంగా జరిగిన అనర్థానికి మనతో పాటు మన కుటుంబ సభ్యులు బజారున పడే అవకాశాలు ఉండవచ్చు. అనారోగ్యాలు, మరణాలు, ప్రమాద నష్టాలు, విపత్తులు జరిగినపుడు మనకు, మన కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత ఇవ్వడానికి జీవిత భీమా కంపెనీలు వెసులుబాటు కల్పించడం జరుగుతున్నది. మన ఇంటిని, ప్రధాన వస్తువులను కూడా భీమా చేయించుకునే సదుపాయాలు ఉన్నాయి. రేపటి సురక్ష కోసం నేడు మనం తీసుకునే మంచి నిర్ణయమే జీవిత భీమా. మన ఆదాయం, ఆరోగ్యం, ఆస్తి, ఆర్థికం లాంటి వాటికి స్పష్టం జరిగినపుడు భీమా మాత్రమే మనకు తక్షణ రక్షణ గొడుగుగా నిలుస్తుంది. అనర్థాలు చెప్పి రావు కాబట్టి అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలు, అకాల మరణాలు, అనారోగ్యాలు, ప్రకృతి విపత్తులు, ఆస్తి నష్టాలు జరిగినపుడు మనకు భద్రతను ఇవ్వడానికి జీవిత భీమా పాలసీలు ఉపయోగపడతాయి.

జాతీయ భీమా అవగాహన దినం–2026:

మనకు, మనం అమితంగా ప్రేమించే కుటుంబ సభ్యులకు కొండంత ఆర్థిక అండగా నిలిచే భీమా పాలసీల ప్రాధాన్యాన్ని వివరించడానికి ప్రపంచ దేశాలు ప్రతి ఏట 28 జూన్‌న "జాతీయ భీమా అవగాహన దినం (నేషనల్ ఇన్సురెన్స్ అవేర్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. అనుకోని విధ్వంసం జరిగినపుడు ఆదుకునే ఆపన్నహస్తమే భీమా పాలసీ. ప్రతి ఒక్కరు తమకు అనువైన భీమా పాలసీలను తీసుకొని తమ భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలి. జీవితాలు, వాహనాలు, గృహాలు, ఆరోగ్యాలు, వరదలు, ఆస్తులు, ప్రధాన వస్తువులను భీమా చేయించుకునే వెసులుబాటు కల్పించబడింది.

భారత్‌లో జీవిత/జనరల్ భీమా కంపెనీలు:

భారతదేశవ్యాప్తంగా 24 జీవిత భీమా కంపెనీలు ఉండగా, అందులో "లైఫ్ ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి)" మాత్రమే ఏకైక ప్రభుత్వరంగ సంస్థగా పేరుగాంచగా, మిగిలిన 23 కంపెనీలకు పైగా ప్రైవేట్ యాజమాన్యాలతో నడుస్తున్నాయి. తాజా వివరాల ప్రకారం జీవిత భీమాతో పాటు జనరల్ భీమా కంపెనీలు కలుపుకొని మొత్తం 57 వరకు ఉన్నాయి. వీటిలో 24 జీవిత భీమా కంపెనీలు, 33 జనరల్ భీమా కంపెనీలు ఉన్నాయి. భారత్‌లో ఎల్ఐసి కంపెనీ అగ్రగామిగా అత్యధిక పాలసీలను కలిగి ఉండగా, తర్వాత స్థానాల్లో బజాజ్, ఎస్‌బిఐ లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఐసిఐసిఐ లోంబార్డ్ లైఫ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్, జనరల్ ఇన్సురెన్స్ లాంటి కంపెనీలు మార్కెట్‌లో ముందు వరుసలో ఉన్నాయి. భీమా రంగంలో ఎల్ఐసి మార్కెట్ షేర్ తొలి ఏడాది ప్రిమియమ్ ఆదాయం ఆధారంగా 57 శాతం దక్కించుకొని ఇతర కంపెనీలకు అందనంత దూరంలో నిలుస్తూ తన సత్తాను చాటుకుంటున్నది.

నష్టం జరిగిన తర్వాత దుఃఖించడం కన్న సకాలంలో మనకు నచ్చిన భీమా పాలసీలను తీసుకోవడం ఉత్తమ పౌరుల లక్షణమని తెలుసుకోవాలి. ఆకస్మిక విపత్తులు, ప్రమాదాలు, ప్రాణాపాయాలకు తక్షణ రక్షణ గొడుగులుగా భీమా పాలసీలు ఆర్థిక భద్రతను కల్పిస్తాయి. నేడే మనం జీవిత భీమా చేసుకుందాం.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# బాలల భద్రత, రక్షణ సంక్షేమంలో జిల్లా అగ్రగామిగా నిలవాలి,

## నాగర్ కర్నూల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్‌కర్నూల్ (సింగిడి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల భద్రత (డ్రగ్స్ రహిత తెలంగాణ సంక్షేమ వారోత్సవాలు ఏప్రిల్ 27 తేదీ నుండి మే రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు మొదటి రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా "పిల్లల భద్రత (డ్రగ్స్ అదుపుకు)" అనే అవగాహన కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని ఎవిఐసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ హాజరై అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం బాలల భద్రత రక్షణ కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడంలో మనందరి సహకారం అవసరమని తెలిపారు. బాలల భద్రత సంరక్షణ మరియు మత్తు పదార్థాల నివారణ పై జిల్లాను అగ్రగామిగా నిలపాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై



నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా డ్రగ్స్ అనే సామాజిక వ్యాధి చిన్నారుల భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలే కాకుండా కుటుంబ వ్యవస్థలు కూడా దెబ్బతింటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజంలోని ప్రతి వర్గం అప్రమత్తంగా ఉండి పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లాలో డ్రగ్స్ విక్రయం, రవాణా మరియు వినియోగంపై ఎలాంటి రాజీ ఉండదని, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికా రులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ ముఠాలపై కఠిన చర్యలు చేపట్టాలని, అలాగే విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ, చిన్నారుల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు కుటుంబ స్థాయి లోనే సంరక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమాజంలో అవగాహన పెంచేందుకు పాఠశాలలు, కాలేజీలు, గ్రామస్థాయిలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి, జిల్లా ఎక్సైజ్ అధికారిణి గాయత్రి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లక్ష్మణ్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీశైలం, ఎన్జీవోలు, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఇతర సంబంధిత విభాగాలఅధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించాలని అమరచింతలో సంతకాల సేకరణ



**అమరచింత,(సింగిడి):** గోవులను రక్షించాలని గో సంపదను కాపాడాలని సోమవారం అమరచింతలో గో ఆరాధన ఉద్యమ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. గో ఆరాధన ఉద్యమ ఆహ్వానం లో భాగంగా అమరచింత గ్రామంలో సంతకాలు సేకరించి శాలివార్ రవికుమార్ కు అందజేశారు. రవికుమార్ ద్వారా భారత రాష్ట్రపతి, భారత ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర గవర్నర్ లకు సంతకాల పత్రాలు అందజేయాలని సంతకాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మరేది కృష్ణారెడ్డి, తిరుమల జగన్నాథం, వేద విష్ణు కౌన్సిలర్, కృష్ణయ్య శ్రీనివాసులు, బుక్క మైను, మరాఠి అశోక్ కుమార్ , తిరుమల రఘురామ్, నరాల నారాయణ, ఎల్లా పృథ్వీనాగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వినతి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో అర్హులైన వారికే కేటాయించాలని జిల్లా కేంద్రంలోని నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్‌కు మల్హర్ మండల బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మాలహార్ రావు మండలంలో మొత్తం గ్రామాలల్లో అట్టడుగు వర్గాల్లో ఇప్పటికి అసంపూర్తిగా ఇళ్ళు లేనటువంటి కుటుంబాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ అధికారులచే ప్రత్యేకంగా గ్రామ సందర్శిన చేయించి వారితో పూర్తి సమాచారాన్ని సేకరించి అర్హులైన వారికే వందశాతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ వినతిపత్రంలో



కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవుల సంపత్,ఇనుముల సతీష్,ఢిల్లీ రాజు,మంథని సమ్మయ్య (మాజీ సర్పంచ్). పులిగంటి రాములు,వేముల శ్రీశైలం,మామిడాల రాము తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు తొలిముద్ద.

### జిల్లాలో 788 అంగన్వాడి కేంద్రాలు.

### చిన్నారులు 1840 మంది.

### గర్భిణులు 3676 మంది

### బాలింతలు 3,385 మంది.

### ప్రీ స్కూల్ పిల్లలు 6,545 మంది.

**హన్మకొండ (సింగిడి):** అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి చేయడమేలక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి తొలిముద్ద పథకాన్నిప్రవేశపెట్టింది. అందులో భాగంగానే ఏళ్ల తరబడి ఉపాధ్యాయులు, ఆయాల కొరతఉన్న అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారంఅందించలేకపోయారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తొలిముద్దపేరుతో అల్పాహారం అందించేందుకు కార్యచరణ మొదలుపెట్టింది. రెడీ టు కుక్ఉప్మా, కిచిడి సరఫరా బాధ్యతను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ కుఅప్పగించింది. ఈ పౌష్టికాహారాన్ని మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలవయసున్న పిల్లలకు అందించనున్నారు. అదేవిధంగా ప్రీస్కూల్ కు వచ్చే ఏడుసంవత్సరాల పైన ఉన్న పిల్లలకు జూన్ నెలలో జరిగే బడిబాట కార్యక్రమంలోభాగంగా ఏకరూప దుస్తులను కూడా అందించేందుకు జిల్లా శిశు సంక్షేమ శాఖకార్యాలయంలో దుస్తులను సిద్ధంగా ఉంచారు. ప్రీస్కూల్ కు వచ్చే పిల్లలుసుమారు 6,545 మంది ఉన్నారు. ప్రస్తుతం పిల్లల బరువును, ఎత్తును బట్టినెలకు ఒకసారి బాలామృతాన్ని అందిస్తున్నారు. పిల్లలకి అందిస్తున్నపౌష్టికాహారంలో గుడ్డు, పప్పు, సాంబారు, భోజనాన్ని అందిస్తున్నారు. పిల్లలతో పాటు బాలింతలకు గర్భిణులకు ఒక పూట మధ్యాహ్న భోజనాన్ని కూడాఅందిస్తున్నారు. అంగన్వాడి జిల్లావ్యాప్తంగా 788 అంగన్వాడి కేంద్రాలు ఉండగా అందులో చిన్నారులు 18, 840 మంది ఉన్నారు. వీరితో పాటు గర్భిణులు3,676 మంది కాగా బాలింతలు 3,385 మంది ఉన్నారు.

ఒంటిపూట బడులు.

వేసవి నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాలకు ఏప్రిల్ 1 నుండి 30 తేదీ వరకు ఒంటిపూట బడులను నిర్వహిస్తున్నారు. మే 1 నుంచి 31 వరకు సెలవులు ప్రకటించిమళ్ళీ జూన్ 1 నుంచి కేంద్రాలు యథావిధిగా పని చేయనున్నాయి. ప్రస్తుతపరిస్థితుల్లో అంగన్వాడి కేంద్రాలు అరకొరవసతుల కారణంగా చిన్నారులుఇబ్బందులు పడుతున్నారనీ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి నేపథ్యంలో అంగన్వాడీలకు సెలవులు ప్రకటించినప్పటికీ ఉపాధ్యాయులకు, ఆయాలు మాత్రం విధులకు హాజరు కావాల్సిందేనని ప్రభుత్వంస్పష్టం చేసింది. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కేంద్రాన్నికొనసాగించిన అనంతరం మధ్యాహ్నం ఉపాధ్యాయులు జనన మరణాల సర్వేలోపాల్గొనాలని ఆదేశాలు జారీ చేసింది. పిల్లలకు సెలవులు ప్రకటించినప్పటికీఉపాధ్యాయులు సరుకులను పిల్లల ఇంటికి తీసుకువెళ్లి అందించాలని ఆదేశాలుజారీ చేసింది. పిల్లల్లో పోషణ లోపాన్ని గుర్తించడం, వార్షిక సర్వే, గృహసందర్శన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించడం కోసం "అమ్మ మాటఅంగన్వాడి బాట" కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. ఏప్రిల్ 27నుంచి మే 2 వరకు జరిగే బాలిక బాలల భద్రత వారోత్సవాలతో పాటు మే 25 నుండి30 వరకు జరిగే ప్రజా పాలన కార్యక్రమంలో టీచర్లు పాల్గొనాల్సి ఉంటుందనీ
ప్రభుత్వం స్పష్టం చేసింది.

# సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రజ్ఞులు

అమరచింత, **(సింగిడి):** సేంద్రీయ వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని శాస్త్రవేత్తలుడాక్టర్ చైతన్య దివ్యరాణి అన్నారు. సోమవారం రాష్ట్ర రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీతెలంగాణ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ చైతన్య డాక్టర్ దివ్య రాణి జూరాల గ్రామంలో ఆత్మకూరు మండలం వనపర్తి జిల్లాలోరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అయిన చిన్న నర్సింహులు మార్కెట్ యార్డ్ చైర్మన్ రహ్మతుల్లా మండల ప్రెసిడెంట్ పరమేష్ అగ్రికల్చర్ మండలఅగ్రికల్చర్ ఆఫీసర్ రమేష్ నాయక్ అదే విధంగా గ్రామ ఉపసర్పంచ్ గోవిందు ఏఈవోలు ఝాన్సీ సంతోష్ పాల్గొన్నారు. ఆర్ఎంఎస్ రైతు ముంగిట్లోశాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ యూనివర్సిటీ ఆరు విషయాలపైన రైతులకు సాగకు ముందు అవగాహన కల్పించాలనిఅనుకున్నారు అందులో ముఖ్యంగా యూరియా వాడకం అనేది తగ్గించాలి సూచించిననాణ్యమైన వరి రకాల వాడకం తరువాత సేంద్రియ వ్యవసాయంపై అవగాహన తర్వాత నీటివనరుల ఆదా అండ్ అధికంగా రసాయనాలను అనేది వాడకుండా రైతులు ఉండాలి రసాయనాలఉపయోగాన్ని రైతులు తగ్గించడము అదేవిధంగా పంట మార్పిడి పై అవగాహన ఈ ఆరుఅంశాల పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోహార్టికల్చర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఉద్యానవన విస్తరణ అధికారి సతీష్ హాజరయ్యారు.





సంబంధించిన సబ్సిడీ గురించిఅదే విధంగా పంట వైవిధ్యకరణలో భాగంగా కూరగాయల సాగుకు సంబంధించిన వివిధపథకాల గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ రహమతుల్లా గారు కూడా పాల్గొనడం జరిగింది అదేవిధంగా ఈకార్యక్రమంలో మొత్తంగా 35 మంది రైతులు మహిళా రైతులు తోపాటు 25 మందిరైతులు అనేది పాల్గొనడం జరిగింది అదే విధంగా ఈ కార్యక్రమంలో రైతులుఅడిగిన సందేహా లకు శాస్త్రవేత్తలు సమాధానాలు తెలియజేయడం జరిగిందిఅదేవిధంగా మండల వ్యవసాయ అధికారి కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్నిరైతులకు వివరించారు రైతుల నుంచి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కమలాపూర్ (సింగిడి):** బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రం తో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ కూడళ్లలో పార్టీ జెండాలనుఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**కమలాపూర్ (సింగిడి):** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని కమలాపూర్మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సోమవారంహుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు ముఖ్యమంత్రి సహాయ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం నియోజకవర్గ పరిధిలో 181 మంది లబ్దిదారులకు రూ 58,44,500 విలువ చేసే చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవిందర్, నాయకులు పోడేటిభిక్షపతి, గూడెపు మొగిలయ్యా, పుల్ల శోభన్ బాబు, బాలపురి కనుక రత్నం, బొల్లం రాజి రెడ్డి, తిప్పారపు యుగంధర్ ,పలువురు లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.



## నిరంతరం ప్రజాసేవ, కార్యకర్తలకు అండగా.

## స్వంత గ్రామం నల్లబండగూడెంలో ఘనంగా పుట్టినరోజు వేడుక

**కోదాడ, (సింగిడి):** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదిన వేడుకలు, ఆయన సొంత గ్రామం నల్లబండ గూడెం నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు, వికలాంగులకు, నూతన వస్త్రాలు అందజేశారు. నంతరం కవిత రెడ్డి మాట్లాడుతూ రామచంద్ర రావు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకునే గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తిని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలు స్వగ్రామంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షుడుగాదరి పుల్లారావు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ అలసకాని శరవేశ్వరరావు భవాని రాష్ట్ర సీనియర్ నాయకులను నూనె సులోచన బొల్లి శెట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సహకారంతో మట్టి రోడ్లకు మహర్దశ

### సర్పంచ్ మాలోతు భద్రమ్మ బాబు

**హుజూర్ నగర్ (సింగిడి):** నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజు నాయక్ సహకారంతో మంచ్యా తండ గ్రామ పరిధిలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ శాఖ అధీనంలో ఉన్న మట్టి రోడ్ల పనులను సర్పంచ్ శ్రీమతి మాలోతు భద్రమ్మ బాబు నాయక్ ఘనంగా ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ రహదారిలో నడవాలంటేనే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ రహదారి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి ఉత్తమ్ రోడ్డు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. రోడ్డు మరమ్మతులకు స్థానిక నాయకత్వం పరిష్కరించడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రైతులకు రాకపోకలు సులభమై, సాగు పనులు వేగవంతం కానున్నాయి. గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గకుండా, ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం మా బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలోమలోత్ భద్రమ్మ బాబు నాయక్ సర్పంచ్ రూపావత్ బుల్లి రాము ఉప సర్పంచ్ ధరావత్ కోటియా మాజీ సర్పంచ్, లిఫ్ట్ చైర్మన్ మలోత్ చంద్రు మాజీ ఉప సర్పంచ్ , లిఫ్ట్ వైస్ ఛైర్మన్ రూపావత్ కిషన్ మాజీ సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ గౌరవ సభ్యులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలి

### బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం



**మునుగోడు, (సింగిడి):** మునుగోడు పట్టణ కేంద్రంలో సోమవారం బి ఆర్ ఎస్ 26 ఆవిర్భవ దినోత్సవ వేడుకలు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మందుల సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మందుల సత్యం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మక పాత్ర పోషించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి దిశగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని పొందిందని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు. గ్రామీణ అభివృద్ధి. మౌలిక వసతుల విస్తరణ విద్య వైద్య రంగంలో సంస్కరణాలు తీసుకొచ్చి, రాష్ట్రాన్ని దేశంలో అగ్రగానిగా నిలిపారని తెలిపారు. పేదల సంక్షేమం, మహిళ సాధికారత యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలలో పార్టీ నిరంతరం కృషి చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మ, అస్తిత్వ పతాక ఆత్మగౌరవానికి ప్రతీక భారత రాష్ట్ర సమితి... తెలంగాణ రాష్ట్ర సమితిగా ఆవిర్భావించి.. భారత రాష్ట్ర సమితి గా రూపాంతరం చెందిన ఈ పార్టీ అనుక్షణం, అహర్నిశం.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, అలోచనలకు తగిన విధంగా.. కెసిఆర్ నాయకత్వం అలుపెరుగని కృషి పట్టుదల దీక్షతో.. ఎట్లుండె తెలంగాణ ఇప్పుడెట్లైంది తెలంగాణ అనే విధంగా కేసీఆర్ పాలనలో దేశంలోని అత్యంత మెరుగైన శక్తివంతమైన రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. నీటిపారుదల, వ్యవసాయ విద్యుత్ విద్య, వైద్యం పారిశ్రామిక, ఐటి నుండి మొదలుకొని అన్ని రంగాలలో గణనీయమైన మార్పు తీసుకొచ్చి తలసరి ఆదాయంలో దేశంలోనే మొదటి స్థానం ఆక్రమించిందని తెలిపారు. ఆంధ్ర నాయకుల చేతులో ఎడారిగా మారిన తెలంగాణ, కెసిఆర్ నాయకత్వంలో, బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో హరిత విప్లవానికి నాంది పలికిందని అన్నారు. లా అండ్ ఆర్డర్ మొదలుకొని. తెలంగాణ ఒక శాంతియుత, ఐక్య మానవ విలువలు కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించిందని కెసిఆర్ నాయకత్వంలో, బి ఆర్ ఎస్ పార్టీ ఓ అభివృద్ధి నమూనా దేశానికి అందించిందని అన్నారు. చెప్పాలంటే ఇంకా చాలా విషయాలు ఉన్నాయని ఆయన అన్నారు. కెసిఆర్ ఒక సాహసి, ఒక స్వాప్నికుడు, ఓ రాజకీయ దురందురుడు, పరిపాలదక్షుడు. ఎత్తు గడ్డలు వేయ డంలో ఆయనకు ఆయనే సాటి. ఎవరి బెదిరింపులకు లొంగని దృఢ చిత్తం. కీలిరిచి వాత్త పెట్టగల దిట్ట.. ఎన్ని ఆటుపోట్లను అయినా ఎదుర్కొనే మేరునగ ధీరుడు. రాబోయే కాలంలో.. తన చాతుర్యం, సత్తా చూపే సమయం దగ్గరలోనే ఉందని, ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, నాయకులు.పోలగోని సైదులు గౌడ్, పగిల్ల సతీష్, నన్నూరి భూపతి రెడ్డి, గజ్జల బాలరాజు గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, వేడవెల్లి సురేష్, దోటీ కరుణాకర్, ఎల్లంకి యాదగిరి, అద్దంకి జగన్, గురుపాదం, నందిపాటి వెంకన్న, నల్గొండ అంజి, జిట్టగోని సైదులు, గుర్రాల నరేష్ కట్కూరు శీను బండారు శ్రీను జిట్టగోని మల్లేష్, బొమ్మ గోని లింగ స్వామి, సైదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నల్లగొండ ప్రతినిధి (సింగిడి):** భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవని సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాజీ జెడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి నల్లగొండ, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చిరుమర్తి లింగయ్య , ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుతో... అమరుల ప్రాణత్యాగాలతో.. ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆందోళనలతో,తన ప్రాణాలను ఫణంగా పెట్టి, రానే రాదనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని, సాధించి,.. 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేసి, సంబండ వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నేత కల్వకుంట చంద్రశేఖర రావు గారు అని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, రాష్ట్రాన్ని దివాలాతీయించిందని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతతో,ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెప్తారని వారన్నారు...స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్ వో మాలె శరణ్యా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, ఉద్యమ నేతలు సింగం రామ్మోహన్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మైనం శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, దొడ్డి రమేష్, పెరిక యాదయ్యా, బాణావత్ దీప్లా, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, గోపగోని స్వాతి రాజశేఖర్ లు, మాజీ కౌన్సిలర్ లు, మహమ్మద్ సమీ, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, దండంపెల్లి సత్తయ్యా, .. సింగం లక్ష్మి,కొండ్ర స్వరూప, గాలి రాధిక, మాతంగి అమర్,కంకణాల వెంకటరెడ్డి,జహంగీర్ బొమ్మరబోయిన నాగార్జున,రెగట్టే మహేందర్,తోపాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దాతృత్వాన్ని చాటుకున్న బొడ్డు గోవిందరావు

### హుజూర్‌నగర్ గ్రంథాలయానికి స్టడీ చైర్ల బహుకరణ



**హుజూర్ నగర్ (సింగిడి):** హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో చదువుకునే విద్యార్థుల సౌకర్యార్థం బొద్దు గోవిందరావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రంథాలయానికి అవసరమైన స్టడీ చైర్లను ఆయన డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్, హుజూర్‌నగర్,తన్నీరు మల్లికార్జున రావు మున్సిపల్ వైస్ చైర్మన్. సుంకరి శివరాం యాదవ్ టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పలువురు మాట్లాడుతూపోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు విద్యార్థులకు ఈ కుర్చీలు ఎంతో ఉపయోగపడతాయని ప్రభుత్వ సంస్థలకు ఇలాంటి దాతల సహకారం తోడైతే మరిన్ని మెరుగైన వసతులు కల్పించవచ్చని కొనియాడారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి స్పందించిన బొడ్డు గోవిందరావుకు గ్రంథాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో 1 వార్డు కౌన్సిలర్ మోదాల కామేశ్వరి సైదులు,2 వార్డ్ కౌన్సిలర్ కోడి ఉపేందర్ జ్యోతి ,25 వ వార్డ్ కౌన్సిలర్ సంపత్ రెడ్డి , అజీజ్ పాషా,సుబ్బరాజు , సుదర్శన్,అనిఫ్ ,ఉత్తమ్ సార్ సోషల్ మీడియా, కొత్తూరు క్రాంతి కుమార్ , యూసుఫ్, గ్రంథాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరచింతలో బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ వేడుకలు

**అమరచింత, (సింగిడి)::** భారత రాష్ట్ర సమితి టిఆర్ఎస్ 25వ ఆవిర్భావ వేడుకలను అమరచింతమున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ పార్టీజెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన కృషినివారు కొనియాడారు. కాంగ్రెస్ అబద్ధాల హామీలతో అధికారం చేపట్టిందని అధికారంచేపట్టాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకువ్యవసాయ కార్మికులకు బీడీ కార్మికులకు ఏ లోటు లేకుండా చూసి బంగారుతెలంగాణ దిశగా రాష్ట్రాన్ని నడిపించిన ఘనత కేసిఆర్ కు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్న బాలరాజు ఎస్సే రాజు నాగభూషణం గౌడ్ మరెడ్డి నరేష్ రెడ్డి తోకలి రమేష్ నాయుడు తెలుగు రమేష్‌షంషేర్ తో పాటు కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు

### షీట్ బెల్టు పెట్టుకొని ప్రమాదం నుంచి

# బయటపడిన కారు డ్రైవర్‌కు సన్మానం



**మునగాల (సింగిడి):** మునగాల మండలం మొద్దుల చెరువు స్టేజి సమీపంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఏలూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు మార్గమధ్యలోని మునగాల మండలం మొద్దుల చెరువు స్టేజి సమీపంలోకి రాగానే ముందుగా కుడివైపు భాగంలో వెళుతున్న లారీ ఒక్కసారిగా ఎడమవైపు రావడంతో కారును కంట్రోల్ చేసే క్రమంలో కారు నడుపుతున్న వ్యక్తి ఒక్కసారిగా ఎడమవైపుకు వెళ్లి పక్కనే ఉన్న డివైడర్ కు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. అట్టి కారు ముందు సీట్లో కూర్చున్న ఓనర్ కం డ్రైవర్ తోపాటు ఓ మహిళ సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో ప్రమాద సమయంలో బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రమాదం నుంచి బయటప డ్డారు కారు వెనుక భాగంలో కూర్చున్న ఇద్దరు పిల్లలు మరో వృద్ధురాలు కూడా ఎటువంటి గాయాలు కాకుండానే ప్రమాదం నుంచి బయటపడ్డారు. కారు డివైడర్ ను ఢీకొట్టగానే పెద్ద పొగలు రావడంతో అక్కడే ఉన్న సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు తో పాటు స్థానికులు వెంటనే అక్కడ చేరుకొని కారులో ఇరుక్కుని ఉన్న వారిని బయటికి తీశారు. అనంతరం షీట్ బెల్టు ధరించి తన కుటుంబాన్ని కాపాడుకున్న ఓనర్ను సోషల్ వర్కర్ సైదులుతోపాటు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్స్ రామారావు, లక్ష్మణ్, చంద్రశేఖర్ లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అవగాహన కార్యక్ర మాలు వాహనదారులు అంతగా పట్టించుకోవడం లేదని చెప్పారు. ఈ ప్రమాదంలోసీటు బెల్టు ధరించుకోవడం వల్ల ఐదుగురు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని దీనిని స్ఫూర్తిగా తీసుకొని వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ తో పాటు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కావేరి పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ అధ్యక్షుడికి ఇంచార్జ్

# తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

**రాజేంద్రనగర్, (సింగిడి):** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు జన్మదిన ని పురస్కరించుకొని సోమవారం రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తోకల శ్రీనివాస్ రెడ్డి తో పాటు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు శంషాబాద్లో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు అందించారు.



# సామాజిక అర్ టి ఐ కార్యకర్తలను ప్రభుత్వ పరంగా గుర్తించాలి

ఆర్టిఐ ప్రధాన కమిషనర్ జి .చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న సామాజిక ఆర్టిఐ కార్యకర్త షేక్ మన్సూర్ అలీ



**హుజూర్‌నగర్ (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మోహసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ జిల్లా ఎస్పీ నరసింహ ,సూర్యాపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల హెచ్‌ఓడీలతోటి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ల తోటీ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ఏర్పాటుచేసిన ఆర్టిఐ అవేర్నెస్ ప్రోగ్రాంలో షేక్ మన్సూర్ అలీ పాల్గొని ప్రసంగించారు. సమాచార హక్కు చట్టం 2005 జిల్లాలో పూర్తిస్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా కోరే సమాచారాన్ని సకాలంలో అందించాలని కోరారు. అర్ టి ఐ చట్టాన్ని అన్ని వర్గాల అన్ని రంగాల మారుమూల గ్రామీణ పల్లెలు గూడాలు తండాలు ప్రజలు ఉపయోగించు కునేలా న్యాయం పొందేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా పనిచేస్తూ అవినీతి అక్రమాలను అన్యాయాలను ప్రశ్నిస్తూ ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారీ తనాన్ని పెంచే విధంగా కృషి చేస్తున్న సామాజిక ఆర్టిఐ కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించాలని అధికారికంగా గుర్తించి ప్రతి సంవత్సరం ఆగస్టు 15 జనవరి 26 తారీకులలో జిల్లా వ్యాప్తంగా సీనియర్ ఆర్టిఐ యాక్టివిస్టులను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ తో సన్మానించి ప్రశంసా పత్రాలు అందించి ఆర్టిఐ 2005 చట్టం గొప్పదనాన్ని అందరికీ తెలిసే విధంగా అందరూ ఉపయోగించుకునే విధంగా చేయాలని కోరి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లాలోని సామాజిక ఆర్టిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన కొండపల్లి పెదసారయ్య అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యంను సీసీఎస్ పోలీసులుపట్టుకున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సోమవారంసాయంత్రం సీసీఎస్ బృందం ప్రత్యేక చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టగా పీడీఎస్ బియ్యంనిల్వ పట్టుబడింది.నిందితుడి వద్ద నుండి సుమారు 12 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఒక మొబైల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని స్వాధీనం చేసినవస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఘనపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరించింది.

# జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా పాలనాధికారి



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా పాలనాధికారి సీ హెచ్ ప్రియాంక సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ https://se.census.gov.in ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 26 నుండి మే 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 05 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (రాజు×ణ) జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు మే 11 నుంచి జూన్ 09వ తేదీ మధ్యకాలంలో క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ధృవీకరణ సమయంలో వారు ఇంట్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం ఉండదని, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. అయితే, స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యూమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# చింతపల్లి పెద్ద చెరువు మట్టి తరలింపుపై కలెక్టర్‌కు వినతి



**నల్లగొండ జిల్లా, (సింగిడి):** మండల కేంద్రంలోని పెద్ద చెరువు నుంచి నల్లమట్టిని ఇటుక బట్టీలకు తరలించేందుకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు.గ్రామ మాజీ సర్పంచ్ నటువ గిరిధర్ మాట్లాడుతూ, చింతపల్లి గ్రామ పరిధిలోని పెద్ద చెరువు సర్వే నెంబర్ 508 నుంచి నల్లమట్టిని తరలించేందుకు కొంతమంది వ్యాపారస్తులు అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వెంటనే అధికారులు స్పందించి ఆ అనుమతులను నిలిపివేయాలని కోరారు.చెరువులోని మట్టి తరలింపుతో గ్రామంలోని రహదారులు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని, అదేవిధంగా మట్టి తవ్వకాల వల్ల ఏర్పడే లోతైన గుంతల కారణంగా పరిసర ప్రాంత రైతులకు ప్రమాదం ఏర్పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఒక టీఎంసీ నీటి సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి గతంలో ప్రభుత్వం సర్వే నిర్వహించి, కొంతమంది రైతులకు పరిహారం కూడా చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికార పార్టీ నాయకుల అండదండలతో కొంతమంది కాంట్రాక్టర్లు అడ్డదారుల్లో అనుమతులు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.కాబట్టి వెంటనే ఈ అనుమతులను రద్దు చేసి, చెరువును రక్షించాలని జిల్లా అధికారులను కోరారు.ఈ వినతి పత్రం సమర్పణలో ఎల్లంకి అశోక్, కె. కొండల్, మాసం పెద్దయ్య, నల్లవెల్లి సంజీవ, నల్ల శంకర్, ఆవుల సుధాకర్, ఆకుల వెంకటయ్య, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం సమస్యలను సృష్టిస్తోంది

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు




**వైరా, (సింగిడి):** సామ్రాజ్యవాదం సమస్యలను సృష్టిస్తోందని పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయిందని అందుకే అమెరికా లాంటి అగ్రరాజ్యాలు దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తున్నాయని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో సోమవారం జరిగిన సిపిఎం జిల్లా నాయకులు దివంగత నేత సంక్రాంతి మధుసూదన్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా పురుషోత్తమరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తొలుత గ్రామంలో సిపిఎం కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు. సంక్రాంతి మధుసూదన్ రావు స్మారక స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు విజ్జు కృష్ణన్, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు జెవివి రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రం తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల దేశం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోతుందని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు బానిసలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 736 మంది గతంలో జరిగిన ఢిల్లీ రైతు పోరాటంలో మృత్యువాత పడ్డారని ఆరోపించారు. సభలో సంక్రాంతి మధుసూదన్ రావు పై రచించిన ' మన స్థాయిలో మరో సుందరయ్య ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రజా ఉద్యమాలపై ఫోటో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వందలాదిమంది సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మ ప్రతీక బిఆర్ఎస్

అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్



**అమీన్పూర్, (సింగిడి** అమీన్ పూర్, మండలంలోని తెలంగాణ ప్రజల ఆత్మ ప్రతీక బీఆర్ఎస్ పార్టీ అని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని.. అమీన్పూర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కడితో మొదలైన బి ఆర్ ఎస్ ప్రస్థానం, ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణను.. దశాబ్ది కాలంలో దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత బిఆర్ఎస్ కి దక్కిందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సభ్యత్వం బి ఆర్ ఎస్ కు ఉందన్నారు. అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సకల జనుల ఆత్మగౌరవ

# ప్రతీక గులాబీ జెండా

-ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల బానిసత్వం నుండి తెలంగాణను విముక్తిచేసి 4కోట్ల ప్రజల గుండెల్లో నిలిచిన మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. 14 సంవత్సరాలు ఉద్యమం, తొమ్మిదిన్నర సంవత్సరాల సుపరిపాలనలోతెలంగాణ అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందని, కోటి ఎకరాలకు సాగు నీళ్లుఅందించి వ్యవసాయాన్ని సస్యశామలం చేసి రైతును రాజును చేసిన ఘనత కెసిఆర్‌దని స్పష్టం చేశారు. మాయ మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలు, 11డిక్లరేషన్లు అమలు చేయకుండా ప్రజలనునానా గోస పెడుతుందని ఆరోపించారు. కెసిఆర్ సుపరిపాలన మళ్లీ రావాలని ప్రజలుకోరుకుంటున్నారని, ఏది ఏమైన రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమని, కాబట్టిపార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోమీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, విజయ్ కుమార్, గంధం పరంజ్యోతి,కె. మాణిక్యం, కౌన్సిలర్ మురళీ సాగర్, రఘువర్ధన్ రెడ్డి, జాత్య నాయక్, గంధంబాలపీరు, గులాం ఖాదర్ ఖాన్, ధర్మా నాయక్, జోహెబ్ హుస్సేన్, సయ్యద్‌జెమిల్, కుమార్ యాదవ్, వెంకట్ సాగర్, ఇమ్రాన్, చిట్యాల రాము, మహేశ్వర్‌రెడ్డి, జానంపేట శ్రీనివాసులు, మునికుమార్, మేస్త్రి శ్రీను, హరీఫ్, అసద్, ఖాదర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి తరలివచ్చిన ప్రజలు

ప్రజా సమస్యల పరిష్కారంపై

అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్






**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):**ప్రజల సమస్యల పరిష్కారానికే "ప్రజావాణి" కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు ఆర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఒక్కొక్కరి సమస్యను నేరుగా తెలుసుకున్నారు. తక్షణం పరిష్కరించగలిగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మిగిలిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.విద్యార్థుల భద్రత, రక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొంటూ, మండల స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాఠశాలలు ప్రారంభమైన తర్వాత జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను ప్రతి వారం కనీసం రెండు సార్లు సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, వసతి సౌకర్యాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా రెవిన్యూ భూ సమస్యలు, హౌసింగ్, పంచాయతీ రాజ్, డి.డబ్ల్యూ.ఓ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డిఆర్డిఏ, ఎక్సైజ్, ఉపాధి కల్పన, ఇరిగేషన్, విద్య, ఫిషరీస్, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , అర్జీదారులు పాల్గొన్నారు.

# జనాభా సర్వేపై శిక్షణ తరగతులు ప్రారంభం...

ఏరుగట్ల మండల తాసిల్దార్ వెల్లడి...



**ఆర్మూర్, (సింగిడి):** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏరుగట్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 2027 లో భాగంగా, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జనాభా లెక్కల సర్వే పై సోమవారం రోజున శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయని ఏరుగట్ల మండల తాసిల్దార్ మల్లయ్య తెలిపారు. ఎయిర్ గట్ల మండలంలో జనాభా లెక్కలు, సర్వే చేసే 29 మంది టీచర్ల కు, ఆరుగురు ఎన్యు మారేటరు, సూపర్వైజర్లకు జనాభా లెక్కల సర్వే చేసేందుకై మూడు రోజులపాటు శిక్షణ నిస్తారని ఆయన తెలిపారు. జనాభా లెక్కల సర్వే మండల అధికారిగా తాసిల్దార్ మల్లయ్య, అదనపు ఇన్చార్జ్ అధికారి మండల విద్యాధికారి ఆనంద్ రావు లను ప్రభుత్వం, జిల్లా అధికారులు నియమించడం జరిగిందని తెలిపారు. జనాభా సర్వే కొనసాగించే వారికి సోమవారం రోజున మొదటి రోజు శిక్షకులు ఐలాపూర్ రాజు, క్యాతం నరేందర్ శిక్షణ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో మండల రెవెన్యూ పరిశీలకులు సదానందం, ఏరుగట్ల గ్రామ పాలన అధికారి వెంకటేష్, తదితరులు,పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**కొల్లాపూర్ (సింగిడి):** పది సంవత్సరాలపాటు అధికారంలో ఉండి దేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత గౌరవ కేసీఆర్ దేనని అన్నారు. కొల్లాపూర్ మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం ని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొల్లాపూర్లో గులాబీ జెండా ఎగరేశారు. మండల కేంద్రమైన కొల్లాపూర్లో ఆ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గోరీ శంకర్ , యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మొత్తం గారి మేఘమాల సంతోష్ కుమార్ , ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. 26వ సంవత్సరాలు పార్టీని బలోపేతం చేసిన కెసిఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి వై కృష్ణ బాగా రెడ్డి ఉప సర్పంచ్ గోపి వార్డు సభ్యులు శ్రీధర్ శేఖర్ కృష్ణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# -అక్రిడిటేషన్ కార్డు ఇచ్చి నాకు న్యాయం చేయండి

-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జర్నలిస్టు రామకృష్ణారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):**అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేసి నాకు న్యాయం చేయాలని జర్నలిస్టు గంగాపురం రామకృష్ణారెడ్డి కోరారు. వనపర్తిజిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ను జర్నలిస్టు గంగాపురం రామకృష్ణారెడ్డి కలిసివినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు గంగాపురం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తొలి విడత అక్రిడిటేషన్ జాబితాలో తన పేరున్నప్పటికీ తప్పుడు సమాచారంతో తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను అర్హుడిని కాదని భావిస్తే అధికారికంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని, రీకాన్సిడరేషన్‌కు పునఃపరిశీలించి మొదటి విడతలోనే అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయాలని ఆయనవిజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై స్పందించిన అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌మాట్లాడుతూ ఈ విషయంలో వివరణ చేసి న్యాయం చేస్తామని చెప్పారు. అంతకుముందు రామకృష్ణారెడ్డి డీపీఆర్ఓ సీతారాం ను కలిసి వినతి పత్రాన్నిఅందించారు. అక్రిడిటేషన్ కమిటీ తొలి జాబితాలో తన పేరు ఉండగా దీనిని అన్యాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూజర్నలిస్టుగా పనిచేస్తున్నపుడు లేదా నిత్యం వార్తలు రాయకపోతే స్వచ్ఛందంగా అక్రిడిటేషన్ కార్డును వదులుకుంటానని చెప్పారు. గత 12 సంవత్సరాలుగా వివిధపత్రికల్లో పనిచేస్తూ విద్య, వైద్య రంగాలు, సమాజంలోని సమకాలీన సమస్యలపైప్రజలకు ఉపయోగపడే కథనాలు రాస్తున్నానని, ప్రభుత్వానికి--ప్రజలకు మధ్యవారధిగా నిలుస్తున్నానని తెలిపారు. "విద్య కొడుకు తూట్లు", "మనఊరు--మనబడి: అలోచన గొప్పది, ఆచరణ నెమ్మది" వంటి వార్తలను తానే రాసినట్లు డీపీఆర్ఓకు వివరించారు. కావాలనే తప్పుడు సమాచారంతో తన పేరును తొలగించారని తప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. సరైన నిర్ణయం రాకపోతే తగిన స్థాయిలో పోరాటం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# పెబ్బేరులో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో వార్షికోత్సవం

బిఆర్ఎస్ విజయయాత్రకు 25 ఏళ్లు - వి.దిలీప్ కుమార్ రెడ్డి




**పెబ్బేరు, (సింగిడి):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పెబ్బేరు పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు వి.దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని పార్టీ స్థాపన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, ప్రజాసేవలో చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. అదే తరుణంలో నాయకులు మాట్లాడుతూ పార్టీ మరింత బలోపేతం దిశగా కృషి చేయాలని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు హరిశంకర్ నాయుడు, మంగరాయి మన్యం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విశ్వరూపం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, ఎద్దుల సాయినాథ్, పబ్బా శేఖర్ గౌడ్, సహదేవుడు, వేణు, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, భారతి, వసంత్, కె.బాలస్వామి, బాలకృష్ణ, అఖిల్ చారి, శేఖరా చారి, రమేష్ వెంకట్ రెడ్డి, సురేష్, గంగన్న, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ (యూజీ)-2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో , (సింగిడి):** జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 3వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకోసం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డు పైన తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న ఐడీ ప్రూఫ్‌ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాచ్‌లు, బెల్ట్‌లు, చైన్స్, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, రింగ్ తదితర ఆభరణాలు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు.ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా మరియు పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు.పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు.ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, సంబంధిత శాఖల అధికారులు, సెంటర్ సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, డీఎంహెచ్‌ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్టీవో, ఆర్టీసీ, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రాంచందర్ రావు జన్మదినవేడుకలు




**మల్కాజిగిరి, (సింగిడి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు ఎన్ రామచందర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం ఓబీసీ మోర్చా మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ జైశ్రీరామ్ కిరణ్ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫీల్ గూడాలోని వృద్ధాశ్రమంలో అల్పా హారం పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశేవా కార్యక్రమం ద్వారా సమాజ సేవ పట్ల, మా నిబద్ధతను మరోసారి వ్యక్త పరుచుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు. కార్యక్రమంలో జి. బాలచందర్ గౌడ్, మౌలాలి డివిజన్ అధ్యక్షులు శివ గౌడ్, అనిపెడ్డి సాయిబాబా, మహేష్, శ్రీనివాస్, భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ప్రమాదంలో ఒకరు మృతి... ముగ్గురికి గాయాలు



**కోదాడ, (సింగిడి):** చిలుకూరు మండలం జేర్రిపోతుల గూడెం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఖమ్మం సమీపంలోని పండితాపురం గ్రామానికి వెళ్తుండగా అనంతగిరి మండలం శాంతినగర్ శివారులో ఆటో ప్రమాదానికి గురైంది. డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది.ఈ ఘటనలో గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన తెల్లపాటి సైదులు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అల్వాల శీను, షేక్ మదార్, పర్వతం సైదులకు గాయాలు కాగా, వారికి చికిత్స అందిస్తున్నారు.మృతుడి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు అనంతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 28-6-2026

## నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసిన అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు





**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయా అధికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల మొక్కలు, నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి , ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## భీంగల్ మండల తాసిల్దారుగా కిరణ్ కుమార్...

### తాసిల్దారు సన్మానించిన పలువురు నాయకులు...



**ఆర్మూర్, (సింగిడి):** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల నూతన తాసిల్దారుగా కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించడంతో, నూతన తాసిల్దార్ ను మర్యాదపూ ర్వకంగా భీమ్గల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లెల లక్ష్మణ్, ఏడవ వార్డు కౌన్సిలర్ అంజుమ్ అలీ భాయ్, ఎస్.పి.రత్నం, డైడి సురేష్, తోట హరీష్ లు నూతన తాసిల్దార్‌కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## సీపీఆర్వో మధుసూధన్ మృతికి టీజేఎఫ్ ఘన నివాళి

### నిఖార్సైన పాత్రికేయుని కోల్పోవడం బాధాకరం

### టీయడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్-143 అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, ఎండి షఫీ



**కొత్తగూడెం, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (సీపీఆర్వో) మారబోయిన మధుసూధన్ గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల టీయడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్-143 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, ఎండి షఫీ మధుసూధన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "జర్నలిజం ఒక మంచి మిత్రుడిని కోల్పోయింది" అని పేర్కొంటూ ఘన నివాళులర్పించారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఆయన మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

మారబోయిన మధుసూధన్ ఖమ్మం జిల్లాలో ఆంధ్రజ్యోతి బ్యూరోగా సుదీర్ఘకాలం పనిచేసి, తనదైన ముద్ర వేశారని వారు స్మరించుకున్నారు. తోటి జర్నలిస్టులతో ఎంతో కలివిడిగా ఉంటూ, నిత్యం వారి సమస్యలపై స్పందించే సహృదయుడని కొనియాడారు. విధి నిర్వహణలో అత్యంత నిబద్ధతతో ఉంటూనే, స్నేహపూర్వక సంబంధాలకు ఆయన మారుపేరుగా నిలిచారని ఆవేదన వ్యక్తం చేశారు. నిఖార్సైన పాత్రికేయుడిగా ఆయన మరణం పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మధుసూధన్ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, యనియన్ జిల్లా బాధ్యులు కాగితపు వెంకటేశ్వరావు, కృష్ణగోవింద్, ప్రభాకర్‌రెడ్డి, జెల్ది శామ్, కృష్ణంరాజు తదితర సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

## వంగరలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం



**భీమదేవరపల్లి (సింగిడి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనుక రాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో స్థాపించబడిన పార్టీ ఉద్యమ దశలో అనేక పోరాటాలు చేసి, 14 సంవత్సరాల సుదీర్ఘ సమరంతో రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని నాయకులు పేర్కొన్నారు. ఉద్యమ కాలంలో విద్యార్థులు, మేధావులు, ప్రజలందరి సహకారంతో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తుచేశారు. ఆ సమయంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని తెలిపారు.రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం పదేళ్ల పాటు పరిపాలన నిర్వహించిన కె. చంద్రశేఖర్ రావు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని మండల నాయకులు కండె సుధాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్ల కౌసల్య, మండల పార్టీ కార్యదర్శి కండె సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ నల్లగొండ రాజు, మాజీ వార్డు సభ్యులు గిన్నారపు కుమారస్వామి, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కండె చక్రపాణి, మాజీ సర్పంచ్ కండె రమేష్, వార్డు సభ్యులు కండె శారద చక్రపాణి, వేముల సాధన రమేష్, మిడిదొడ్డి తిరుపతి పాల్గొన్నారు.అలాగే పార్టీ సీనియర్ నాయకులు కాల్వ సంపత్, నల్లగొండ కనకయ్య, ఐలవేణి సమ్మయ్య, కొండ తిరుపతి, కస్తూరి రవి, రోడ్డ శ్రావణ్, నల్గొండ రాములు, కాల్వ మైసయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొండికుంటలో శనివారం సంతకు శ్రీకారం...

### మన గ్రామ సంత - మన అభివృద్ధి బాట

### సర్పంచ్ మర్రి సంధ్య ప్రచారం జోరు



**అశ్వాపురం, (సింగిడి):** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీలో ప్రతి శనివారం నిర్వహించనున్న సంత ఏర్పాట్లపై సర్పంచ్ మర్రి సంధ్య ప్రచారం మరింత వేగవంతం చేశారు. మే నెల రెండవ తేది నుంచి ప్రారంభం కానున్న ఈ సంతను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో, ఈరోజు అశ్వాపురంలో జరుగుతున్న వారాంతపు సంతలో స్వయంగా పాల్గొని ప్రచారం చేపట్టారు.పంచాయతీ కార్యదర్శి సంధ్య, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సర్పంచ్ మర్రి సంధ్య దుకాణదారులు, వ్యాపారులను నేరుగా కలుసుకుని పాంప్లెట్లు పంపిణీ చేశారు. మొండికుంటలో ప్రతి శనివారం జరిగే సంతకు తప్పకుండా హాజరై వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆహ్వానించారు. సంతలో పాల్గొనే వ్యాపారులకు తగిన స్థల ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సంత ద్వారా గ్రామ ప్రజలకు తక్కువ ధరల్లో నాణ్యమైన వస్తువులు అందుబాటులోకి రావడంతో పాటు, స్థానిక వ్యాపారులకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి సంత కీలకంగా మారాలని, అందరూ కలిసి సహకరించాలని కోరారు.

## తెలంగాణ అస్తిత్వానికి ప్రతిరూపం బీఆర్ ఎస్

### కార్మికక్షేత్రంలో కదిలిన గులాబీ దండు

### రామవరంలో మిన్నంటిన బీఆరఎస్ ఆవిర్భావ సంబరాలు

### జెండా ఆవిష్కరించిన కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ





**కొత్తగూడెం, (సింగిడి):** తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి బీఆరఎస్ పార్టీ నిలువెత్తు ప్రతిరూపమని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కొత్తగూడెం నియోజకవర్గవ్యాప్తంగా గులాబీ దండు కదిలింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో రామవరం సెంటర్, కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ మరియు రామవరం టీబీజీకేఎస్ కార్యాలయాల్లో పండుగ వాతావరణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలు, కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 26 ఏళ్ల క్రితం కేసీఆర్ ప్రారంభించిన ఉద్యమ ప్రస్థానం నేడు తెలంగాణ ఇంటి పార్టీగా ఎదిగిందన్నారు. ముఖ్యంగా కార్మిక క్షేత్రమైన కొత్తగూడెంలో సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం బీఆరఎస్ ప్రభుత్వం చేసిన కృషి మరువలేనిదని గుర్తుచేశారు. "ప్రజలే బలం.. కార్మికులే ప్రాణం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న బీఆరఎస్, రాబోయే రోజుల్లోనూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బాణసంచా కాల్చుతూ, జై కేసీఆర్, జై జై బీఆరఎస్ నినాదాలతో రామవరం పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కార్పొరేటర్ సాగర్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, బండారి రుక్మాంగాధర్ రావు, అంబుల వేణుగోపాల్, హుస్సేన్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్ పాల్గొన్నారు. వీరితో పాటు టీబీజీకేఎస్ నాయకులు మహేందర్, నమిల్ల వెంకటేశ్వర్లు, సూరజ్, సూర్యనారాయణ, రాజేష్, జైపాల్, సూరిబాబు, ఖాజా, ముద్దంగుల మహేష్, పూర్ణచంద్రరావు, మనోజ్, షమ్మీ, నగేష్, షరీఫ్, సుందర్ పాషి, బషీర్ బాబుజాన్, అక్బర్, రాజేందర్, చంద్రయ్య, అశోక్, బుద్ది మధు, దుబ్బ మధు, కన్ని శివకుమార్, జగడం కిరణ్, కిరణ్, యశ్వంత్, సిద్దు, షోయబ్ అమన్, రాజు, లచ్చి రామ్ తదితరులు పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

# గులాబీ జెండా రెపరెపలు

### 26వ వసంతంలోకి అడుగుపెట్టిన 'ఉద్యమ పార్టీ'

### కొత్తగూడెంలో మిన్నంటిన బీఆరఎస్ ఆవిర్భావ వేడుకలు

### ప్రజలే బలం.. ప్రజాక్షేత్రమే మా భవిష్యత్తు

### ఆవిర్భావ దినోత్సవంలో దిండిగాల రాజేందర్, కాపు సీతాలక్ష్మి ధీమా





**కొత్తగూడెం, (సింగిడి):** తెలంగాణ అస్థిత్వం కోసం పుట్టిన బిఆరఎస్ పార్టీ, దశాబ్దాల పోరాటంతో రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అభివృద్ధిలోనూ మేటిగా నిలిచిందని మాజీ జిల్లా లైబ్రరీ చైర్మన్ దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కొనియాడారు. సోమవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆరఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు రాజేందర్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలనే దృఢ సంకల్పంతో కేసీఆర్ ఈ ఉద్యమ రథాన్ని నడిపారని గుర్తు చేశారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి ప్రభుత్వాలు కుట్రలు, ప్రలోభాలతో ఉద్యమాన్ని అణచివేయాలని చూసినా, ప్రజల మద్దతుతో కేసీఆర్ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో బీఆరఎస్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపిందని, ప్రతి సామాన్యుడి గుండెల్లో పార్టీకి ప్రత్యేక స్థానం ఉందని వెల్లడించారు. "ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం.. ప్రజలే భవిష్యత్తు" అని నినదిస్తూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ప్రజల పక్షాన నిలబడతామని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మంతపురి రాజుగౌడ్, కొట్టి వెంకటేశ్వర రావు, సంకుబాపన అనుదీప్, లక్కినేని సురేందర్, మాజీ ఎంపిపి బాదావత్ శాంతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, కార్పొరేటర్లు సింధు, తపస్వి, మల్హోత్రా సాగర్, మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల రాజేష్, సత్యనారాయణ నాయక్, వరప్రసాద్, మైనార్టీ సెల్ నాయకులు మునీర్, ఎండి హుస్సేన్ మరియు యువజన నాయకులు దాసరి సురేష్ యాదవ్, జగడం కిరణ్, అఖిల్, మహర్షి, బానోతు రాము, సంఘపు రాము, టేకులపల్లి కిరణ్ పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొడంగల్, (సింగిడి):** : బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం నాందార్ పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ జండా ఎగురవేసి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకు న్నారు. అనంతరం పార్టీ అధ్యక్షుడు మాసాని వెంకటయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో రాజకీయ పార్టీలు, రాజకీయ జెండా లు పుట్టుకొచ్చి, తెలంగాణ వాదాన్ని మధ్యలో ఆపేశారని, ఇదంతా గమనించిన కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించి, గులాబీ జెండా ఎగురవేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దాకా ఎక్కడా కూడా విశ్రమించలేదని, పార్టీ ఏర్పాటు నాటి నుండి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు వరకు పట్టిన పట్టు విడవలేదని,ఊరూరా గులాబీ జెండాను, తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను చాటిచెప్పి,యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని ఏకం చేసి, తెలంగాణ ను సాధించిన ఘనత గులాబీ జెండా అని, అంతటి ఖ్యాతి కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. వచ్చిన తెలంగాణకు ముఖ్య మంత్రి గా పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారని అన్నారు. పురుడుపోసుకున్న పసికూన మొదలుకొని, పాడెనెక్కిన మృతుని వరకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కెసిఆర్ దే అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకట్ రెడ్డి, వెంకటయ్య, పార్టీ నాయకులు కృష్ణయ్య, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్,అబ్దుల్లా, లక్ష్మీ నారాయణ,ఆశప్ప, మల్లేశం,రమేష్ గౌడ్,సురేష్, మహేందర్, రవికుమార్, వెంకటయ్య, చింటు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

## చట్టబద్ధ దత్తతతో ఎలాంటి ఇబ్బందులు ఉండవు




**గద్వాల ప్రతినిధి (సింగిడి):** సమాజంలో కొంతమంది శిశువులను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలతో శిక్షలు అనుభవించాల్సి వస్తుందని, చట్టబద్ధ దత్తతతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పిల్లల భద్రత, సంరక్షణ మరియు దత్తత సేవలపై అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన "అడాప్షన్ హెల్ప్ డెస్క్"ను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు ప్రారంభించారు. అధికారులు మాట్లాడుతూ అనాథ, నిరాధార మరియు సంరక్షణ అవసరమున్న పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడంలో సమాజం భాగస్వామ్యం కావాలన్నారు. అడాప్షన్ హెల్ప్ డెస్క్ ద్వారా దత్తతకు సంబంధించిన పూర్తి సమాచారం, అవసరమైన పత్రాలు, అర్హత ప్రమాణాలు మరియు దరఖాస్తు విధానం గురించి ప్రజలకు మార్గదర్శకత్వం ఇవ్వబడుతుందన్నారు. దత్తత కోరుకునే దంపతులు లేదా వ్యక్తులు తప్పనిసరిగా ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ లిష్షు.ఎఅం-ంఆశీఅజు్యిశ్రీఝ.స్త్రశీజ.అఅ లో లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సరైన ప్రక్రియను అనుసరించడం ద్వారా పారదర్శకంగా మరియు వేగవంతంగా దత్తత సేవలు పొందవచ్చని తెలిపారు. దత్తత ప్రక్రియ పూర్తయిన తరువాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలను దత్తతకు అప్పగించడం మరియు చట్టబద్ధమైన దత్తత సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం గద్వాలలోని బాల రక్ష భవన్ లో సంప్రదించాలని సూచించారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా పిల్లల భద్రత, సంక్షేమం మరియు దత్తత సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయబడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా వెబ్సైట్ లో ఎలా దరఖాస్తు చేసుకోవాలో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు . అనంతరం అడాప్షన్ నిబంధనలపై ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ముషాహిదా బేగం, డీఈవో విజయలక్ష్మి, ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి, మిషన్ భగీరథ ఈఈ (ఇంట్రా) శ్రీధర్‌రెడ్డి, సీడీపీవో దీప్తి, డీసీపీవో నరసింహ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆర్మూర్, (సింగిడి):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో, గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీ గ్రామ, మండల అధ్యక్షుల, ప్రజా ప్రతినిధుల, నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రోజున టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంబరాల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని గ్రామ గ్రామాన, మండల కేంద్రాల్లో గల తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి, జెండాలను ఆవిష్కరించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ, దేశంలోనే తెలంగాణ ఆత్మగౌరవ ప్రతికగా 2001లో జలదృశ్యంలో పురుడు పోసుకున్నదని, టిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, తట్టుకొని చరిత్ర సృష్టించిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల పాటు నిరంతర పోరాటాలు చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర స్వరూపాన్ని, ప్రజల స్వప్నాన్ని సాకారం చేసి నూతన చరిత్రను కేసీఆర్ సృష్టించారని వారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేయాలనే సంకల్పంతో టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, అధికారంలోకి తీసుకువచ్చి అద్భుతమైన పాలన చేసి ఎన్నో అద్భుతాలు చేసి తెలంగాణ ప్రజల శాశ్వత సమస్యలను పరిష్కరించిన ఘనత కెసిఆర్ దే వారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి దేశంలోనే అగ్రగామిగా నిలిచారని వారు పేర్కొన్నారు. రైతుల పంట పొలాలకు, ప్రతి ఇంటికి 24 గంటల కరెంటును నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల బతుకులు వెలుగులు నింపారన్నారు. మిషన్ కాకతీయ పథకాన్ని అంకురార్పణ చేసి 46వేల చెరువులను పునరుద్ధరించి, మిషన్ భగీరథ తో ఇంటింటికి నల్లలు ఏర్పాటు చేసి తాగునీరు అందించారన్నారు. నిరుపేద ఆడపిల్లల తల్లిదండ్రులకు భారం పడకూడదని సదుద్దేశంతో కళ్యాణ లక్ష్మి, ఖాది ముబారక్ అమలు చేసి అందించారన్నారు. రైతులకు నిరంతర విద్యుత్, సాగునీరు, రైతు భరోసా, రైతు బంధు అన్నదాతలకు అందించి వారి బతుకులు లో మార్పులు తీసుకువచ్చి, ప్రపంచమే ఆశ్చర్యపోయేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి వ్యవసాయ రంగ రైతుల మార్చి తెలంగాణ రైతన్న లకు నీటి బాధ లేకుండా చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాన్ని అందించి రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ఏకైక నేత కేసిఆర్ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మహిళా సర్పంచ్ భర్తల జోక్యం తగ్గించాలి

### ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్ల అరవింద్ గౌడ్



**భీమదేవరపల్లి (సింగిడి):** గ్రామ పంచాయతీల్లో మహిళా సర్పంచుల భర్తలు అధికంగా జోక్యం చేసుకోవడం వల్ల మహిళా ప్రజాప్రతినిధుల గౌరవం తగ్గుతోందని ముస్తఫాపూర్ ఉప సర్పంచ్, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్ల అరవింద్ గౌడ్ అన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో 11 చోట్ల మహిళలు సర్పంచులుగా ఉన్నారని తెలిపారు. అయితే, ఎక్కువ గ్రామాల్లో మహిళా సర్పంచుల భర్తలు పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.గ్రామ పంచాయతీల్లో సిబ్బంది కూడా ఉప సర్పంచ్, వార్డు సభ్యులపై అధికారం చలాయించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గ్రామ సభల్లో ప్రశ్నించినప్పుడు మహిళా సర్పంచులతో పాటు వారి భర్తలు ఉప సర్పంచులు, గ్రామస్తులపై ఫిర్యాదులు చేయించడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు.మండల సర్పంచ్ ఫోరం సమావేశాల్లో మహిళా సర్పంచులు, ఉప సర్పంచుల మధ్య విభేదాలు పెరిగేలా మాట్లాడడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. సర్పంచ్ ఫోరం చొరవ తీసుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళా సర్పంచులు, ఉప సర్పంచుల మధ్య సఖ్యత నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా పుట్టిన పార్టీ బిఆర్ఎస్

### నేరేడ్ మెట్ డివిజన్ సీనియర్ ( యువ) నాయకులు జెకె సాయి గౌడ్





**మల్కాజిగిరి, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని నేరేడ్ మెట్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు జె కె సాయి గౌడ్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నేరేడ్ మెట్ (188) డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జె కె సాయి గౌడ్ ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ చౌరస్తా లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య. జీకే హనుమంతరావు, దారా శ్రీనివాసరెడ్డి, చిందం శ్రీనివాస్, జీకే శంకర్రావు, రఘుపతి రెడ్డి, ఉమా, సుముఖ, రవీందర్, రాజేష్ గౌడ్, నవీన్, రామ్ రాజ్, కిషోర్, అవినాష్, రాజు, మల్లేష్, వీరస్వామి, కృష్ణ, నరేష్, సోను సింగ్, రాజు, అబ్బ సాయిలు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## బాలల భద్రత - డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు ప్రారంభం

### చైల్డ్ కేర్ సంస్థల పిల్లలకు ధృవీకరణ పత్రాల జారీ




**సంగారెడ్డి బ్యూరో , (సింగిడి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "బాలల భద్రత -- డ్రగ్స్ రహిత తెలంగాణ" వారోత్సవాలు నేటి నుండి మే 2 వరకు కొనసాగనున్నాయని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు. సోమవారం జిల్లాలోని 08 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్‌లలో ఉన్న పిల్లలకు ధృవీకరణ పత్రాల జారీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా వారికి అవసరమైన అన్ని ప్రభుత్వ పత్రాలను సమకూర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా 16 నుండి 23 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించామని వెల్లడించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తైన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను డీఆర్‌డీఏ శాఖ ద్వారా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రభుత్వం అన్ని విధాలుగా ఈ పిల్లలకు అండగా నిలుస్తుందని, వారి సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని చైల్డ్ కేర్ సంస్థలలో ఉన్న పిల్లలకు ప్రభుత్వ పర్యవేక్షణలో అవసరమైన అన్ని సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి వారం సీసీఐలను తనిఖీ చేస్తూ పిల్లల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు దాటిన 10 మంది పిల్లలకు ఆఫ్టర్ కేర్ సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు వెంకటేశం, విష్ణుమూర్తి, డిసిపిఓ రత్నం, డిఎల్ఎస్ఎ అనిత, డిఎంహెచ్ఓ వసంతరావు, డీఆర్‌డీఏ ఎంపిటి సూర్యారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్లు యాదగిరి, లింగం, సీసీఐ ప్రతినిధులు మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో ఘనంగా బిఆర్ఎస్ ఆయుర్వేద వేడుకలు



**కీసర, (సింగిడి):** కీసరలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం కీసరలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. పార్టీ స్థాపన లక్ష్యాలను స్మరించుకుంటూ ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ పార్టీ స్థాపించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక స్థానిక ప్రజలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 28-6-2026

# ప్రమాద రహిత జిల్లాగా రూపొందించాలి
## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రతపై ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి రోడ్డు భద్రత అంశాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, గత సమావేశంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (చీనాూ×) కు సూచించిన పనుల పురోగతిని వివరంగా ఆరా తీశారు. ముఖ్యంగా నేషనల్ హైవే--65 పై సరైన నిర్వహణ లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. యూ-టర్న్‌ల వద్ద అవసరమైన భద్రతా చర్యలు, సరిపడా లైటింగ్, ఎలిమినేషన్, రేడియం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంక్షన్‌ల వద్ద తీసుకున్న చర్యలపై వివరాలు తెలుసుకొని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చేవెళ్ల ఘటన అనంతరం జిల్లాలో నేషనల్ హైవే పై ఎన్ని వాహనాలను సీజ్ చేశారనే వివరాల నివేదిక సమర్పించాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. అలాగే నేషనల్ హైవేలు, ప్రధాన రహదారులపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెండు రోజులలో పారిశుద్ధ్య నిర్వహణను సక్రమంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా నేషనల్ హైవేలపై స్పీడ్ కంట్రోల్, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై నిరంతర తనిఖీ చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్ అ బి అధికారులు, పోలీస్, మున్సిపల్, హెల్త్ శాఖల అధికారులు, నేషనల్ హైవే ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టిస్తే... క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.
## జవహర్ నగర్ ఏసీపి చక్రపాణి.



**జవహర్ నగర్, (సింగిడి):** పెట్రోల్ ను కృత్రిమ కొరతగా సృష్టించి వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న బంకు యజమానులపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి హెచ్చరిం చారు. వాహనదారులకు పెట్రోల్ దొరకడం లేదని ఇబ్బందులు పడుతున్నారనే సమాచారం మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు బంకులను బుధవారం జవహర్ నగర్ ఏసీపి చక్రపాణి పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ పెట్రోల్ లేదనే వదంతులను ప్రజలు నమ్మవద్దని సరఫరా ఎక్కడ తగ్గలేదని అన్నారు. బంకుల్లో పెట్రోల్ ఉన్నా లేదంటూ నో స్టాక్ బోర్డులు పెడుతున్న వాటిపై ఇప్పటికే ప్రత్యేక నజర్ పెట్టామని సివిల్ సప్లై అధికారులతో తనిఖీ చేస్తున్నామని బంకులను సీజ్ చేస్తామని హెచ్చరిం చారు. అనంతరం పెట్రోల్ బంకులను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఐ శ్రీనివాస్, ఎస్ఐలు రామనాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో
## పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





**గుండాల, (సింగిడి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం గుండాల మండలంలోని రైతు వేదిక లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. 60 మంది లబ్ధిదారులకు స్మార్ట్ ఫోన్లు అందజే యడం ద్వారా డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. అలాగే 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల చెక్కులు అందజేయడం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను రక్షించుకోవాలని సూచించారు. పిల్లల భద్రత మరియు రక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికి హానికరం
## మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్



**మహాదేవపూర్ (సింగిడి):** మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికి హానికరమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ లో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజం పై పడే ప్రభావాలను ఆయన వివరించారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడితే చదువు ఉద్యోగం కుటుంబం పరువు కోల్పోయి నేరాల వైపు మళ్లే ప్రమాదం ఉందని కుటుంబ యజమానులు పిల్లలను అనుక్షణం పర్యవేక్షిస్తూ పిల్లల భవిష్యత్తు పాటుపడాలని ఆయన తెలిపారు. చెడు స్నేహాలు, ఒత్తిడి కారణంగా యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. గ్రామంలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్న, సేవిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలపై దృష్టి పెడితే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్లు కిరణ్, కిషన్ తో పాటు పలువురు పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దళిత మహిళ భూమిలో నిర్మాణాలపై ఆందోళన
## తహసీల్దార్‌కు దరఖాస్తుతో న్యాయం కోరిన మహిళ



**భీమదేవరపల్లి (సింగిడి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి రాణి తన భూమిలో జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం భీమదేవరపల్లి తహసీల్దార్‌కు ఆమె దరఖాస్తు సమర్పించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, గట్లనర్సింగాపూర్ శివారులోని సర్వే నంబర్ 90/1లో తనకు రెండున్నర ఎకరాల భూమి ఉందని, ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. గతంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) సమీపంలోని వంగర శివారులోని భూములను ప్రభుత్వం సేకరించిందని, ఆ సమయంలో హద్దురాళ్లు కూడా పాతినట్లు చెప్పారు. అయితే తన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నట్లు గానీ, పరిహారం అందించినట్లు గానీ ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. కానీ ఇటీవల తన భూమిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించిన ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించారని పేర్కొన్నారు. తన భూమి ప్రభుత్వం తీసుకోలేదని, అయినప్పటికీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టడం అన్యాయమని, పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపినా స్పందన లేదని వాపోయారు. వెంటనే నిర్మాణ పనులు నిలిపివేసి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు. ఈ విషయమై టీజీఐఐసీ ఇంజనీరింగ్ వివరణ కోరగా, రెవెన్యూ అధికారులు అప్పగించిన భూమిలోనే నిబంధనల ప్రకారం ట్యాంకు నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అంశంపై తహసీల్దార్ తనను సంప్రదించారని, మండల సర్వేయర్ మూడు రోజులుగా సెలవులో ఉన్నారని చెప్పారు. సర్వేయర్ తిరిగి వచ్చిన వెంటనే మరోసారి సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితిని నిర్ధారిస్తామని తెలిపారు. అప్పటివరకు ట్యాంకు నిర్మాణ పనులు నిలిపివేసినట్లు వెల్లడించారు.

# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి
## ఆంక్షలతో నిర్లక్ష్యం చేస్తే కలెక్టరేట్ ముట్టడిస్తాం
### రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**జమ్మి కుంట, (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీ సీజన్లో ఐకెపి, ప్యాక్స్, డీసీఎంఎస్, హాకా సంస్థల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి కొనుగోళ్లు వేగవంతం చేయకపోవడం మూలంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున తెలంగాణ రైతు సంఘం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో మడిపల్లి గ్రామం లోని ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్ ను సందర్శించి, కొనుగోళ్ల తీరు పరిశీలించారు. నిర్వాహకులు సెంటర్లో కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. టార్పాలిన్లు రైతులకు ఇవ్వకుండా, నీడ కోసం టెంట్లు వేయకుండా, మంచినీటి సౌకర్యం కల్పించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో అనేక కొర్రీలు పెడుతూ కొనుగోలు చేయడం లేదని, పక్షం రోజులుగా సెంటర్ లోనే ధాన్యం కావలా ఉంటున్నారు. తేమ పేరుతో కాటాలు వేయక పోవడం మూలంగా మబ్బులు వచ్చినప్పుడు ధాన్యాన్ని కుప్పలు పోస్తూ, ఆరబోస్తూ ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారదర్శకత, అక్రమాలను అరికట్టేందుకు తెచ్చిన కొత్త విధానాల జిపిఎస్ ట్రాకింగ్, రియల్ టైం డాటా ఎంట్రీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. కొత్త నిబంధనలతో కొనుగోళ్లు మరింత ఆలస్యం చేస్తున్నారన్నారు. కొనుగోలు సెంటర్లలో కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు ఉన్నాయన్నారు. అకాల వర్షాలు వస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లారీలు, ట్రాక్టర్లు, బొలెరో వాహనాలకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు కోసం మూడు వేల నుండి 5000 ఖర్చు అవుతుందని దీంతో వాటి యజమానులు జిపిఎస్ చేసుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ట్రక్ షీట్, జిపిఎస్, ఆన్లైన్ విధానాలను తక్షణమే రద్దుచేసి పాత పద్ధతిలోనే ధాన్యం కొనుగోళ్లు చేయాలన్నారు. నూతన విధానం తెచ్చి రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రధాని మోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ద్రోహులుగా మిగిలిపోతారని ధ్వజమెత్తారు. కౌలు రైతుల దయనీయ స్థితి పాలకులు అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు 100 సెంటర్ల లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రజా ప్రతినిధులు, పాలక పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారని సుమారు 14 కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేశారని, గత పద్దతిలో పోల్చుకుంటే చాలా తక్కువగా కొనుగోలు చేశారన్నారు. ఈ రబీ సీజన్లో సుమారు 3.70 లక్షల మెట్రిక్ టన్ల దిగుబడి వస్తుందని సివిల్ సప్లై అధికారులు అంచనా వేయగా ఇప్పటివరకు కేవలం పదివేల టన్నుల లోపే కొనుగోలు చేయడం చూస్తుంటే ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుంద న్నారు. సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించి, పాత పద్దతిలోనే ఎలాంటి ఆంక్షలు లేకుండా, యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టరేట్ ట్స్, మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శీలం అశోక్, కాయిత లింగారెడ్డి, రైతు నాయకులు రాజిరెడ్డి, కస్తూరి రవి, బండి ఓదెలు, వరకల రాజేశ్వరరావు, సింగవేని కుమారస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరాపై
## అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
### రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి (సింగిడి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ, వేసవిలో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గారు. ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరా పై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పురోగతి పై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో భీమదేవరపల్లి మండలానికి సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ, వేసవిలో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే కార్యాచరణ ప్రణాళిక, వర్షాకాలంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టే కొనుగోల ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగనీయవద్దని, ధాన్యాన్ని దూర ప్రాంతాల మిల్లులకు కాకుండా మండలంలోని సమీప మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జనగామ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య, స్థానిక వైద్యులు మండలంలోని గ్రామాలలో వైద్య ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ వద్ద ముల్కనూరు నిలిచి ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో మరింత వేగం కనిపించాలని, లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు తొందరగా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్ ను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు పెయింటింగ్ వేయించాలన్నారు. మండలంలో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగు పెరిగేవిధంగా ఉద్యాన శాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు. మండలంలోని రైతులకు ఆయిల్ పామ్ సాగు చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సర్పంచులకు ఆయా గ్రామాలలో రైతులు ఆయిల్ పామ్ పంట సాగును ప్రోత్సహించాలని ఇప్పటికే తెలియజేశానని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన రోడ్లు, నిర్దేశిత పనులను పూర్తిచేయాలని, సంబంధిత పనులకు సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సాగునీటి కాలువలు పూడుకుపోయి ఉన్నాయని, పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో చెరువు నీటి ఆధారంగా, పంటలకు ఆయకట్టు నీరు అందించే విధంగా సాగునీటిపారుదల శాఖ అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు విద్యా, ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో సమగ్ర ప్రణాళిక ను తయారుచేసి అందజేయాల న్నారు. వంగరలోని పీవీ విజ్ఞాన కేంద్రం పనుల పురోగతి గురించి ఆరా తీసి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ పనిము ట్లను తీసుకునేందుకు రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవాలని వ్యవసాయ ఏడీఏ ఆదిరెడ్డి, అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా ఉద్యాన అధికారి అనసూయ, డీఈవో గిరిరాజ్ గౌడ్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, ఎంపీడీవో వీరేశం, తహసీల్దార్ రాజేష్, ఇతర అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# భూభారతి రి సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం..
## -శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి.





**చేవెళ్ల (సింగిడి):** భూభారతి రీ సర్వే తో భూ వివాదాలకు శాశ్వతమైన పరిష్కారం సులభమవుతుందని శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. భారతి భూ-సర్వే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో రెవెన్యూ శాఖ వారి ఆధ్వర్యంలో (రీ సర్వే) అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు కాలే యాదయ్య కలిసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి కలిసి పాల్గొన్నారు.. గ్రామాల్లో భూ వివాదాలను పరిష్కరించి ప్రతి భూ మికీ ఆధునిక టెక్నాలజీ, డిజిటల్ పద్ధతిలో, అత్యాధునిక సర్వే పరికరాలతో ప్రతి ఇంచు భూమిని కొలిచి, స్పష్టమైన శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భూములకు ఖచ్చితమైన సరిహద్దులు నిర్ధారిస్తారని, రీసర్వే కు ప్రజలందరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ రాంరెడ్డి, డివిజనల్ సర్వేర్ రత్నాకర్, ఎమ్మార్వో అన్వర్, సర్వేర్ నగర్ మార్కెట్ చైర్మన్ మహేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు మంగమ్మ పోచయ్య, ప్రభాకర్ రెడ్డి, స్వరూప మహేందర్ గౌడ్, లావణ్య చెన్నయ్య, సబిత గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి నాయకులు జనార్దన్ రెడ్డి, మల్లేష్, సుభాష్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, శ్రీనివాస్, రఫిక్, రామ్ రెడ్డి, శేఖర్, అల్లి శ్రీనివాసరెడ్డి, రాఘవేందర్, గోవర్ధన్, కిషోర్, సంబంధిత అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ముల్కనూర్ బస్టాండ్ ను ఆధునీకరించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్





**భీమదేవరపల్లి (సింగిడి):** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు బస్ స్టేషన్ ను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. ముల్కనూరు బస్ స్టేషన్ లో ఇప్పుడున్న 4 ప్లాట్ ఫామ్ లను 6 కి పెంచాలని అధికారులకు సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. బస్ స్టేషన్ బయట రోడ్డు వైపు కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ పెట్టాలని సూచనలు చేయాలని.. బస్ స్టేషన్ కు పెయింట్ వేయడంతో పాటు బయట గార్డెన్ ఏర్పాటు చేసి లోపల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో ఈడీ ఈ వెంకన్న, ఆర్ఎం, డిఎం లు ఇతర అధికారులు పాల్గొన్నారు

# జప్తి వీరప్ప గూడెం విద్యార్థికి మండల ర్యాంకు



**చిల్పూరుగూడ (సింగిడి):** మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తివీరప్ప గూడెం విద్యార్థి ధనవత్ జ్యోష్న 555 మార్కులతో చిల్పూరుగూడ మండల స్థాయిలో ద్వితీయ స్థానం ధనవత్ బిందు 554 మార్కులతో మండల స్థాయి తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి భిక్షపతి సీనియర్ ఉపాధ్యాయులు గురజ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిరంతరం శ్రమ విద్యార్థుల కృషి ఫలితంగా మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని. భవిష్యత్తులో మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అలాగే మా విద్యార్థులు మంచి స్థానాలు సాధించడానికి ఉపాధ్యాయ వర్గం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి మాధవి శ్రీనివాస్ రెడ్డి జలరామ్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

# అమరచింతలో ఎస్ బి ఐ బ్రాంచ్ కోసం
## డీజీఎం సునీల్ కుమార్ గోయెల్‌కు వినతి

**అమరచింత, (సింగిడి):** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్బీఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని బుధవారంబీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్ల లక్ష్మీ కాంత్ రెడ్డి అమరచింత బీజేపీపట్టణ అధ్యక్షులు మంగా లావణ్య హైదరాబాద్ డీజీఎం సునీల్ కుమార్ గోయల్ కుకలిసి వినతి పత్రం అందజేశారు. ముహబూబ్‌నగర్ ఎంపీ డీ.కె. అరుణ ఇచ్చిన పత్రంతో సహా అమరచింత పట్టణంలో ప్రజల డిమాండ్, అవసరాల నిమిత్తం ఎస్బీఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని కోరారు. మొదట సీజ్ మీ సునీల్ ని కలిసి అమరచింత మండల పరిధిలోఉన్న బ్యాంకుల ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఒకటే ఉండడంతో ఇతర బ్యాంక్ బ్రాంచ్ అవశ్యకత గురించి వివరించడం జరిగింది. తర్వాత, డీజీఎం సునీల్‌కుమార్ గోయల్ తో మాట్లాడి అవకాశం కల్పించారు. అమరచింతలో బ్యాంకింగ్ సేవలకు సంబంధించిన స్థానిక అవసరాలు సామాన్య ప్రజల అసౌకర్యాలను గురించి ఆయనతో కోరారు. డీజీఎం అమరచింత ప్రజల నుంచి ఇలాంటి కోరికలు వినడం మాకు సంతోషంగా ఉందని, అయితే, బ్రాంచ్ ఏర్పాటుకు దాదాపు 2500 వదరపుఅడుగుల గ్రౌండ్ ఫ్లోర్ ప్రాంగణం అవసరం. చాలా త్వరలో మీ పట్టణానికి సరిపడేయడానికి ఇక్కడుకు పంపుతానని హామీ ఇచ్చారు. నివేదిక ఆధారంగా మీకుతప్పకుండా సానుకూలంగా తిరిగి సమాధానం ఇస్తామని గోయల్ హామీ ఇచ్చినట్లుగా వారు తెలిపారు.

# మల్లారం జడ్పీహెచ్ఎస్‌లో
## 100% టెన్త్ ఫలితాలు

- 536 మార్కులతో కట్ల వర్షిణి స్కూల్ ఫస్ట్
- కోట ఇందు 521 మార్కులతో స్కూల్ సెకండ్‌గా నిలిచింది.



**మల్లార్,(సింగిడి):** మల్లారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది మొత్తం 15 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు నమోదు చేశారు. అందులో 08 మంది బాలికలు, 07 మంది బాలురు ఉన్నారు. కట్ల వర్షిణి 600 మార్కులకు గాను 536 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలవగా, కోట ఇందు 521 మార్కులతో స్కూల్ సెకండ్‌గా నిలిచింది. జె రక్షిత 520 మార్కులతో థర్డ్ ప్లేస్ సాధించింది. అలాగే బి లక్ష్మీ ప్రసన్న 516 మార్కులు, బి సింధుజ 512 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇతర విద్యార్థుల్లో జె రంజిత్ 483 మార్కులు, ఆర్ సంజన 473, బి యశ్వంత్ 465, జె సాయిచరణ్ 463, డి ప్రభాస్ 459, బి రాజు 455, కె వెంకటేశ్వర్లు 453, జె సాత్విక 441, కె సాయి 439, కె రామ్ 426 మార్కులు సాధించారు. ప్రైవేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

# మట్టి పరీక్షలతోనే అధిక దిగుబడులు



**కోదాడ(సింగిడి):** కోదాడ మండలం చిమిర్యాలలో కేవీకే గడ్డిపల్లి, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్త ఎ. కిరణ్ మాట్లాడుతూ.. రైతులు మట్టి పరీక్ష ఆధారంగానే ఎరువులు వేయాలని సూచించారు. యూరియా వాడకం తగ్గించి, పంట మార్పిడి పద్ధతులను పాటిస్తే భూసారం దెబ్బతినకుండా ఉంటుం దన్నారు. వ్యవసాయ అధికారి వి. రజని, సర్పంచ్ గురువయ్య, ఏఈఓ మహేశ్, రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను
## కాపాడండి:
### కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు కొండాపురం జగన్ విన్నపం



**సంగారెడ్డి ప్రతినిధి,(సింగిడి):** జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను తెలంగాణ అంబేద్కర్ సేనా సమితి రాష్ట్ర అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ కొండాపురం జగన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు తెలుగులో ముద్రించిన భారత రాజ్యాంగ ప్రతిని అందజేసి, జిల్లాలోని పలు సామాజిక సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా బహుజనుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం కొండాపురం జగన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు జీవనాధారం కోసం ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను పరిశ్రమల స్థాపన పేరుతో బలవంతంగా లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ ధరలకే పారిశ్రామికవేత్తలకు ఈ భూములను కట్టబెడుతూ మధ్యలో దళారీలు కోట్లు గడిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ జీవో నెం.59తో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ దళిత, గిరిజన, బహుజనులకు తీరని అన్యాయం చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బహిరంగ వర్గాల భూముల లాక్కోకుండా జిల్లా యంత్రాంగం వారికి అండగా ఉండాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జగన్ విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ పేదల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్‌తో పాటు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రామ్ జోషి, జిల్లా దళిత సంఘాల నాయకులు దుర్గాప్రసాద్, జిల్లా సురేష్, నందకిషోర్, బసవరాజు, రాజ్ తదితరులు పాల్గొన్నారు.




## వెంకటేశ్-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' రిలీజ్ డేట్ ఫిక్స్

వెంకటేశ్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న సరికొత్త చిత్రం 'ఆదర్శ కుటుంబం – హౌస్ నెం.47' శ్రీనిధిశెట్టి (కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ విడుదల తేదీ ఖరారైంది. అక్టోబరు 2న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసు కొస్తున్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. కుటుంబ అంశాలతో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో వెంకటేశ్ మధ్య తరగతి కుటుంబ పెద్దగా కనిపించనున్నారు. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా చూడాలని ఎదురు చూసిన ప్రేక్షకులకు 'ఆదర్శ కుటుంబం'తో ఆ కల నెరవేరనుంది.



## మైత్రీ మూవీ మేకర్స్‌లో నవీన్ పోలిశెట్టి



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన తదుపరి క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేం దుకు సర్వం సిద్ధం చేసుకున్నాడు. 'అనగనగా ఒక రాజు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, వంద కోట్ల క్లబ్‌లో చేరి తన మార్కెట్ స్టామినాను నిరూపించు కున్న నవీన్.. తన కొత్త సినిమాను లైన్‌లో పెట్టాడు.

అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతుంది. నవీన్ పోలిశెట్టి మార్కెట్ పరిధిని దృష్టిలో ఉంచుకుని ఈ కలయికపై మైత్రీ సంస్థ చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక వినూత్న ప్రమోషన్ ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. సినీ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ కమర్షియల్ డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్, లోకేష్ కనగరాజ్, రిషబ్ శెట్టిలతో కలిసి దిగిన ఒక అదిరిపోయే ఫన్నీ రీల్‌ను ఆయన షేర్ చేశాడు. ఈ దర్శకుల సినిమాల బాక్సాఫీస్ వసూళ్లను ఉద్దేశిస్తూ.. దీనిని తన కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన 'రూ. 5000 కోట్ల ఫ్రేమ్' అని నవీన్ చమత్కరించాడు. ఈ వైరల్ వీడియో ద్వారా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తన తదుపరి చిత్రం రాబోతోందని నవీన్ క్లారిటీ ఇచ్చాడు. దీనికి స్పందనగా మైత్రీ మూవీ మేకర్స్ కూడా నవీన్‌ను తమ ప్రొడక్షన్ ఫ్యామిలీలోకి ఆహ్వానిస్తూ.. ఒక ఫుల్-ఆన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ అవుతోం దని వెల్లడించింది.

అయితే ఈ సరికొత్త ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించను న్నారు. 'సైరన్' సినిమాతో గుర్తింపు తెచ్చు కున్న తమిళ దర్శకుడు ఆంటోనీ భాగ్యరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం స్క్రిప్టింగ్, ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసిన చిత్ర బృందం, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తోంది. నవీన్ పోలిశెట్టి అద్భుతమైన కామిక్ టైమింగ్, ఆంటోనీ భాగ్యరాజ్ టేకింగ్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువల కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## రాకాలో పవర్‌ఫుల్ రోల్‌లో రష్మిక



***ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన అల్లు అర్జున్, రష్మిక మందన్న హిట్ కాంబో ఈ సినిమాతో మరోసారి రిపీట్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో బలమైన వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి వీరిద్దరి కాంబినేషన్ మరింత విభిన్నంగా ఉండబోతోందని సమాచారం.***

ఇప్పటివరకు బన్నీతో కేవలం రొమాన్స్ చేసిన రష్మిక, ఈ సినిమాలో సరికొత్తగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందని ప్రచారం సాగుతోంది. కథను పూర్తిగా మలుపు తిప్పే ఒక కీలకమైన పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఆమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముంబైలో జరుగుతున్న భారీ యాక్షన్ షెడ్యూల్‌లో రష్మిక కూడా జాయిన్ అయినట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. 'పుష్ప' సిరీస్ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వడంతో అల్లు అర్జున్‌కి రష్మిక ఒక 'లక్కీ చార్మ్' అని, అందుకే ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన నాయికగా నటిస్తుండగా, రష్మికతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో మెరవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రేజీ తారాగణంతో అంచనాలను పెంచేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై చిత్ర యూనిట్ నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



## భాగ్యరాజ్ భౌతికకాయానికి సీఎం విజయ్ నివాళి



ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ దర్శకుడు, నటుడు, స్క్రీన్‌ప్లే రచయిత కే భాగ్యరాజ్ శనివారం చెన్నైలో గుండెపోటుతో కన్నుమూసారు. భాగ్యరాజ్ మృతి పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్, సూపర్ స్టార్ రజనీకాంత్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ భార్య పూర్ణిమ, కుమారుడు శంతనుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. తమిళ చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భాగ్యరాజ్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. భాగ్యరాజ్ మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు కన్నీటి వీడ్కోలు పలుకుతున్నారు.

## అల్లు అర్జున్ ప్రోత్సాహంతోనే... గుర్తుకొస్తున్నాయి

"ఈ రోజుల్లో సినిమాల స్థాయి కంటే కూడా కథలే కీలకం. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'సింగ్ గీతం', 'బ్లాస్ట్', 'మా ఇంటి బంగారం' చిత్రాలు అద్భుతమైన విజయాల్ని అందుకున్నాయి. అదే వరసలోనే 'గుర్తుకొస్తున్నాయి' సిరీస్ నిలుస్తుందని నా నమ్మకం" అన్నారు ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను. ఆయన, కథానాయకుడు సత్యదేవ్, దర్శకుడు కరుణాకరన్, నిర్మాతలు వై. రవిశంకర్, బన్నీ వాస్, ఎస్.కె.ఎన్, ధీరజ్ మొగిలినేని, వంశీ నందిపాటి ముఖ్య అతిథులుగా 'గుర్తుకొస్తున్నాయి' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. విరాజ్ అశ్విన్ కథానాయకుడిగా... వినోద్ గాలి దర్శకత్వంలో తెరకెక్కిన సిరీస్ ఇది. శరత్ చంద్రనాయుడు నిర్మాత. జులై 3 నుంచి ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుందీ సిరీస్.



## ఇరుముడి కట్టు పాట 29న విడుదల




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ డ్రామా 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్, టి-సిరీస్ సంయు క్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను చిత్ర బృందం ప్రకటిం చింది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'ఇరు ముడి కట్టు' పాటను జూన్ 29వ తేదీన ఉదయం 11:07 గంటలకు విడుదల చేయబోతు న్నట్లు ప్రకటించింది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఈ ఆగస్ట్ 21న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, విష్ణుశర్మ కీలక పాత్రల్లో కనిపిం చనున్నారు. ఈ సినిమాలో రవితేజ సరికొత్త డివోషనల్ లుక్‌లో కనిపించను న్నారు. ఒక తండ్రి, కూతురి మధ్య ఉండే ఎమోషనల్ బాం డింగ్, అయ్యప్ప స్వామి మాల ధారణ ద్వారా ఒక వ్యక్తి జీవి తంలో వచ్చే ఆధ్యాత్మిక మార్పుల చుట్టూ ఈ కథ తిరగనుంది. రవితేజ కెరీర్‌లోనే ఇదొక విభిన్నమైన చిత్రంగా నిలవబోతోంది.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737